ఎడిటర్ : పాగళ్ళ పూర్ణచంద్ర రావు

PRGI NO : APTEL/26/A5476

రాజధాని వాయిస్

తెలుగు మాసపత్రిక

సంపుటి : 1 సంచిక : 4 సెప్టెంబరు 2026 పేజీలు : 64 వెల : 10/-రూ.



ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

పల్నాడు జిల్లాలో పర్యటించిన
మంత్రి నారా లోకేష్



రాజధాని వాయిస్

తెలుగు మాసపత్రిక

సంపుటి : 1 సంచిక : 4 పేజీలు : 64

సెప్టెంబరు -2026 గుంటూరు వెల : రూ.10/-

Volume : 1 Issue : 4 Pages: 64

September 2026 Guntur Price: Rs.10/-

పబ్లిషర్ & ఎడిటర్

పాగళ్ల పూర్ణచంద్ర రావు

Editor & Publisher

PAGALLA PURNACHANDRA RAO

PRINTED, PUBLISHED AND OWNED BY

PAGALLA PURNACHANDRA RAO

D.NO.26-27-121, A.T.AGRAHARAM,

MAIN ROAD, O LINE,GUNTUR ,

GUNTUR DISTRICT,

ANDHRAPRADESH, GUNTUR,

ANDHRAPRADESH - 522004.

CELL : 9030212128

PRINTED AT

ADITHYA PUBLICATIONS

1A-91, GANGIREDDYPALEM,

BELLAMKONDA, PALNADU,

GUNTUR, ANDHRAPRADESH -522411

CELL : 9030212128

EDITOR :PAGALLA PURNACHANDRA RAO

PRGI No. APTEL/26/A5476

Email.**rajadhanivoicemonthly@gmail.com**


WEBSITE:**www.rajadhanivoice.com**

'రాజధాని వాయిస్' తెలుగు మాసపత్రికలో ప్రచురించబడిన రచనలలో వ్యక్తమయ్యే భావాలు, అభిప్రాయాలు ఆయా రచయితలవేనని పాఠకులు గమనించ మనవి.. వీటికి 'రాజధాని వాయిస్' సంపాద వర్గానికి గాని బాధ్యత వహించదు.

Legal - Affairs : All legal afairs about Rajadhani Voice should be filed in Guntur Court Only

విషయసూచిక


సంపాదకీయం


విద్య


ఆరోగ్యం


క్రీడలు



వ్యవసాయం



విజ్ఞానం



విశేషాలు


రాజకీయం

ఫోటో ఫోకస్



సంపాదకీయం

పెరుగుతున్న శబ్ద కాలుష్యం -- కనిపించని ప్రమాదం

కాలుష్యం అంటే సాధారణంగా వాయు కాలుష్యం, నీటి కాలుష్యం, భూమి కాలుష్యం గురించి ఎక్కువగా మాట్లాడుతుంటాం. అయితే నేటి ఆధునిక జీవన విధానంలో వేగంగా పెరుగుతున్న మరో తీవ్రమైన సమస్య శబ్ద కాలుష్యం. ఇది కంటికి కనిపించదు. చేతితో తాకలేం. కానీ దీని ప్రభావం మన ఆరోగ్యం, మానసిక స్థితి, జీవన నాణ్యతపై తీవ్రంగా పడుతోంది. పట్టణాలు విస్తరిస్తుండటం, వాహనాల సంఖ్య పెరగడం, నిర్మాణ పనులు, పరిశ్రమలు, అధిక ధ్వనితో నిర్వహించే కార్యక్రమాలు శబ్ద కాలుష్యానికి ప్రధాన కారణాలుగా మారుతున్నాయి. అభివృద్ధి పేరుతో పెరుగుతున్న ఈ శబ్దాలు నిశ్శబ్ద జీవనాన్ని క్రమంగా దూరం చేస్తున్నాయి. నగరాల్లో ఉదయం ప్రారంభమైన శబ్దం రాత్రి వరకు కొనసాగుతూనే ఉంటుంది. రహదారులపై వాహనాల హారన్లు, నిర్మాణ ప్రదేశాల్లో యంత్రాల గర్జనలు, బహిరంగ కార్యక్రమాల్లో భారీ ధ్వని పరికరాల వినియోగం, పండుగల సమయంలో అధిక శబ్దంతో వినిపించే సంగీతం ప్రజల ప్రశాంతతను దెబ్బతీస్తున్నాయి. గతంలో గ్రామాలు, పట్టణాల్లో సహజ వాతావరణం ఉండేది. ఇప్పుడు అనేక ప్రాంతాల్లో పగలు, రాత్రి అనే తేడా లేకుండా శబ్దాలు వినిపిస్తున్నాయి. ఇది క్రమంగా సాధారణ జీవితంలో భాగమైపోయినా, దీని దుష్ప్రభావాలు మాత్రం మౌనంగా పెరుగుతున్నాయి. శబ్ద కాలుష్యం మానవ ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావాన్ని చూపుతుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. అధిక శబ్దం వినిపించే ప్రాంతాల్లో నివసించే వారికి వినికిడి సమస్యలు, తలనొప్పి, నిద్రలేమి, రక్తపోటు, గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదం పెరుగుతుంది. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నవారిపై దీని ప్రభావం మరింత ఎక్కువగా ఉంటుంది. నిరంతరం శబ్దానికి గురవడం వల్ల శరీరం ఒత్తిడికి లోనై ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశాలు పెరుగుతున్నాయి.

మానసిక ఆరోగ్యంపై కూడా శబ్ద కాలుష్యం తీవ్ర ప్రభావాన్ని చూపుతోంది. ప్రశాంత వాతావరణం లేకపోవడం వల్ల చిరాకు, ఆందోళన, ఏకాగ్రత లోపం వంటి సమస్యలు పెరుగుతున్నాయి. విద్యార్థులు చదువుపై దృష్టి కేంద్రీకరించలేకపోవడం, ఉద్యోగులు పనిలో ఏకాగ్రత కోల్పోవడం, వృద్ధులు విశ్రాంతి తీసుకోలేకపోవడం వంటి పరిస్థితులు ఏర్పడుతున్నాయి. నిరంతర శబ్దం మనసును అలసటకు గురిచేసి జీవన నాణ్యతను తగ్గిస్తోంది. కనిపించని ఈ కాలుష్యం మానసిక ప్రశాంతతను దెబ్బతీస్తున్న ప్రమాదకర అంశంగా మారుతోంది. విద్యాసంస్థలు, ఆసుపత్రులు, న్యాయస్థానాలు వంటి నిశ్శబ్దం అవసరమైన ప్రాంతాల్లో కూడా శబ్ద కాలుష్యం పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. విద్యార్థుల అభ్యాసానికి, రోగుల ఆరోగ్యానికి, న్యాయ వ్యవస్థ పనితీరుకు ప్రశాంత వాతావరణం అత్యవసరం. అయినప్పటికీ అనేక ప్రాంతాల్లో నిబంధనలను పట్టించుకోకుండా అధిక శబ్దంతో కార్యక్రమాలు నిర్వహించడం, వాహనాల హారన్లను విచక్షణారహితంగా వినియోగించడం కొనసాగుతోంది. దీనివల్ల సమాజంలోని అనేక వర్గాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. శబ్ద కాలుష్యం ప్రభావం కేవలం మనుషులకే పరిమితం కాదు. పక్షులు, జంతువులు కూడా దీని వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. సహజ వాతావరణంలో జీవించే జీవులు తమ ఆహారం, సంభాషణ, సంచార వ్యవస్థల కోసం సహజ ధ్వనులపై ఆధారపడతాయి. అధిక శబ్దం వాటి జీవన విధానాన్ని దెబ్బతీస్తోంది. పక్షుల వలస మార్గాలు మారడం, కొన్ని జాతులు నివాస ప్రాంతాలను విడిచిపెట్టడం వంటి పరిణామాలు కూడా శబ్ద కాలుష్యంతో ముడిపడి ఉన్నాయని పర్యావరణ నిపుణులు పేర్కొంటున్నారు. శబ్ద కాలుష్య నియంత్రణకు చట్టాలు ఉన్నప్పటికీ వాటి అమలు విషయంలో ఇంకా అనేక లోపాలు కనిపిస్తున్నాయి. నిర్దిష్ట ధ్వని పరిమితులను పాటించకపోవడం, అనుమతుల్లేకుండా అధిక శబ్దంతో కార్యక్రమాలు నిర్వహించడం, నిబంధనల ఉల్లంఘనపై సరైన చర్యలు తీసుకోకపోవడం సమస్యను మరింత పెంచుతున్నాయి. స్థానిక సంస్థలు, కాలుష్య నియంత్రణ సంస్థలు, పోలీసు శాఖలు సమన్వయంతో పనిచేసి నిబంధనలను కచ్చితంగా అమలు చేయాల్సిన అవసరం ఉంది. ప్రజల్లో కూడా అవగాహన పెరగడం అత్యంత ముఖ్యం. అవసరం లేకుండా హారన్లు వినియోగించకపోవడం, అధిక శబ్దంతో సంగీతాన్ని ప్రసారం చేయకపోవడం, ఇతరుల ప్రశాంతతను గౌరవించడం వంటి చిన్నచిన్న చర్యలు పెద్ద మార్పుకు దోహదపడతాయి. సమాజం మొత్తం బాధ్యతతో వ్యవహరిస్తే శబ్ద కాలుష్యాన్ని గణనీయంగా తగ్గించే అవకాశం ఉంది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా శబ్ద నియంత్రణను కూడా ప్రజలు తమ బాధ్యతగా గుర్తించాలి.

నగర ప్రణాళికలో కూడా శబ్ద నియంత్రణకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉంది. పచ్చదనం పెంపు, నిశ్శబ్ద మండలాల ఏర్పాటు, రవాణా వ్యవస్థల మెరుగుదల, శబ్ద నిరోధక సాంకేతిక పరిజ్ఞాన వినియోగం వంటి చర్యలు దీర్ఘకాలిక పరిష్కారాలకు దోహదపడతాయి. అభివృద్ధి, సౌకర్యాల పేరుతో ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెట్టకుండా సమతుల్య విధానాలు అమలు చేయడం అవసరం. శబ్ద కాలుష్యం కంటికి కనిపించని ప్రమాదం అయినప్పటికీ దాని ప్రభావం మాత్రం తీవ్రంగా ఉంటుంది. ఆరోగ్యకరమైన, ప్రశాంతమైన సమాజ నిర్మాణానికి శబ్ద నియంత్రణ అనివార్యం. ప్రభుత్వం, స్థానిక సంస్థలు, ప్రజలు కలిసి పనిచేసినప్పుడే ఈ సమస్యను సమర్థవంతంగా ఎదుర్కోవచ్చు. నిశ్శబ్దం కూడా ఒక విలువైన వనరే అనే విషయాన్ని గుర్తించి దాన్ని కాపాడుకోవడం నేటి సమాజం ముందున్న ముఖ్యమైన బాధ్యత.

జాతీయ స్థాయిలో ఏపీ సమాచార పౌర సంబంధాల శాఖకు అరుదైన గౌరవం..

'స్కోచ్ సిల్వర్ పురస్కారం' దక్కించుకున్న ఐడీపీఆర్ శాఖ
ఏపీ డిజిటల్ కార్పొరేషన్ లిమిటెడ్‌కు గోల్డ్ స్కోచ్ అవార్డు
మీడియా అక్రిడిటేషన్ ప్రక్రియలో అత్యంత పారదర్శకతతో రికార్డు
డైరెక్టర్ విశ్వనాథన్ దిశానిర్దేశంలో అరుదైన మైలురాయి

న్యూఢిల్లీ : పాలనా పారదర్శకత, జవాబుదారీతనం, డిజిటల్ సేవలను అందించడంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న సంస్కరణలకు జాతీయ స్థాయిలో మరో అరుదైన గుర్తింపు లభించింది. రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ మీడియా అక్రిడిటేషన్ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, నిబంధనల మేరకు నిర్వహించి ప్రతిష్ఠాత్మక స్కోచ్ సిల్వర్ పురస్కారాన్ని సొంతం చేసుకుంది. శనివారం న్యూఢిల్లీలోని ఇండియా హాబిటాట్ సెంటర్‌లో ఘనంగా జరిగిన 109వ స్కోచ్ సమ్మిట్ వేదికగా సమాచార పౌర సంబంధాల శాఖ ఈ గవర్నెన్స్ విభాగంలో మీడియా అక్రిడిటేషన్ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహించినందుకు మీడియా అక్రిడిటేషన్ మేనేజ్మెంట్ సిస్టం అంశం గాను సిల్వర్ స్కోచ్ అవార్డు దక్కింది. ఈ అవార్డును సమాచార శాఖ డైరెక్టర్ తరపున జాయింట్ డైరెక్టర్ ఐ.సూర్యచంద్రరావు, ఆర్.ఐ.ఈ డా.నాగరాజు అందుకున్నారు. స్కోచ్ అధికారిక రికార్డుల్లోనూ రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ చేపట్టిన ఈ డిజిటల్ అక్రిడిటేషన్ విధానం పారదర్శకతకు ప్రతీకగా నమోదైంది.

అక్రిడిటేషన్ విప్లవాత్మక మార్పులతో దేశవ్యాప్తంగా ప్రశంసలు

సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ విశ్వనాథన్ అందిస్తున్న సమర్థవంతమైన మార్గదర్శకత్వం అక్రిడిటేషన్ ప్రక్రియను డిజిటలైజ్ చేయడంలో కీలకపాత్ర పోషించింది. జర్నలిస్టులకు అక్రిడిటేషన్ల జారీలో ఎలాంటి సిఫార్సులు లేకుండా, పూర్తిగా నిబంధనలకు కట్టుబడి వ్యవహరించడం విశేషం. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయత్వంలో రాష్ట్ర ప్రభుత్వం సుపరిపాలనకు ఇస్తున్న ప్రాధాన్యానికి ఈ జాతీయ పురస్కారం ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది. మీడియా ప్రతినిధులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తుల స్వీకరణ, టెక్నాలజీని జోడించి దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించడం, అర్హులైన జర్నలిస్టులకు సకాలంలో అక్రిడిటేషన్లు అందజేయడం వంటి చర్యల ద్వారా ఎలాంటి జాప్యానికి తావులేకుండా అర్హులైన ప్రతి జర్నలిస్టుకు న్యాయం జరిగేలా పకడ్బందీ చర్యలు చేపట్టారు.

ఏపీ డిజిటల్ కార్పొరేషన్ లిమిటెడ్‌కు గోల్డ్ స్కోచ్ అవార్డు

సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న డిజిటల్ కార్పొరేషన్ లిమిటెడ్ డిజిటల్ అండ్ సోషల్ మీడియా మార్కెటింగ్ ఆఫ్ అమరావతి 'క్వాంటం వ్యాలీ' అంశంలో (అమరావతి) గోల్డ్ స్కోచ్ అవార్డును అందుకుంది. ఈ అవార్డును డిజిటల్ కార్పొరేషన్ ఈడి



రాణి సుస్మిత, స్పెషల్ ఆఫీసర్ శేషు కుమార్ అందుకున్నారు.

"టీమ్ ఐ ఢ పీఆర్ అంకితభావానికి దక్కిన అరుదైన గుర్తింపు"

ఈ సందర్భంగా సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ విశ్వనాథన్ మాట్లాడుతూ.. మీడియా రంగానికి మరింత పారదర్శకమైన సేవలు అందించేందుకు శాఖ చేస్తున్న కృషికి ఈ స్కోచ్ అవార్డులు లభించడం ఎంతో గర్వకారణమన్నారు. ఈ జాతీయ పురస్కారాలు కేవలం శాఖకు మాత్రమే దక్కిన విజయం కాదని, అక్రిడిటేషన్ మరియు డిజిటల్ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో అహర్నిశలు శ్రమించిన 'టీమ్ ఐ ఢ పీఆర్' ప్రతి ఒక్కరి అంకితభావానికి, సమిష్టి కృషికే దక్కిన గౌరవమని ఆయన అభివర్ణించారు. అలాగే, ఏపీ డిజిటల్ కార్పొరేషన్‌కు 'గోల్డ్ స్కోచ్ అవార్డు' రావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేస్తూ సంస్థ అధికారులను, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. పారదర్శక పాలనను మరింత బలోపేతం చేసేందుకు ఇదే స్ఫూర్తితో ముందుకు సాగుతామని, భవిష్యత్తులో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తామని ఆయన స్పష్టం చేశారు. అక్రిడిటేషన్ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తూ, డిజిటల్ రంగంలోనూ రాణిస్తూ జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ కీర్తిని ఇనుమడింపజేస్తున్న సమాచార పౌర సంబంధాల శాఖ మరియు ఏపీ డిజిటల్ కార్పొరేషన్ పనితీరుపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.


ఈసీ ప్రకటనతో అపోహలకు తెరపడింది: సీఎం చంద్రబాబు

అమరావతి, రాజధాని వాయిస్ : భారత ఎన్నికల సంఘం (ఈసీఐ)లో కమిషనర్ల మధ్య విభేదాలు తలెత్తాయంటూ వచ్చిన వార్తలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందించారు. ఇవాళ ఓ కీలక సమావేశం సందర్భంగా ఈసీ ఇచ్చిన ఏకగ్రీవ ప్రకటనతో అన్ని అపోహలకు తెరపడిందని ఆయన పేర్కొన్నారు. మన రాజ్యాంగ సంస్థల సమగ్రతను, విశ్వసనీయతను ఈ ప్రకటన మరోసారి స్పష్టం చేసిందని ఎక్స్ వేదికగా శనివారం ఆయన పేర్కొన్నారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ అంశంపై నెలకొన్న వివాదం తాజాగా ఈసీ వివరణతో ముగిసిందని తెలిపారు.స్వల్పకాలిక రాజకీయ ప్రయోజనాల కోసం భారత ప్రజాస్వామ్య వ్యవస్థ, ఎన్నికల ప్రక్రియలపై ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని దెబ్బతీసే ప్రయత్నాలు చేయడం దురదృష్టకరమని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఎన్నికల ఫలితాలు ప్రజల తీర్పును ప్రతిబింబిస్తాయని, బలమైన ప్రజాస్వామ్యంలో గెలుపును, ఓటమిని సమానంగా, హుందాగా స్వీకరించడమే నిజమైన నాయకత్వ లక్షణమని హితవు పలికారు. రాజ్యాంగ సంస్థలను గౌరవించడం అత్యంత ముఖ్యమని, భారత ప్రజాస్వామ్య ప్రక్రియపై ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టడం పార్టీలకు అతీతంగా నాయకులందరి ఉమ్మడి బాధ్యత అని ఆయన గుర్తుచేశారు.

సంయుక్త ప్రకటనతో వివాదానికి ముగింపు

కాగా, గత కొద్ది రోజులుగా తమ మధ్య తీవ్ర విభేదాలు ఉన్నాయంటూ వస్తున్న ఊహాగానాలకు భారత ఎన్నికల సంఘం పూర్తిస్థాయి కమిషన్ శనివారం తెరదించింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్, ఎన్నికల కమిషనర్లు సుఖ్బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి న్యూఢిల్లీలోని నిర్వాచన్ సదన్‌లో సమావేశమయ్యారు. అనంతరం ముగ్గురూ కలిసి ఉన్న ఫోటోతో పాటు ఒక సంయుక్త ప్రకటనను విడుదల చేశారు. కమిషన్ అంతర్గత పనితీరు, ఓటర్ల జాబితా సవరణ, సాంకేతిక వ్యవస్థలపై వస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండించారు.

వివాదానికి నేపథ్యం ఇదే..



ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణకు సంబంధించిన పలు నిర్ణయాలపై కమిషనర్లు సంధు, జోషి అభ్యంతరాలు వ్యక్తం చేశారంటూ సెప్టెంబర్ 23న ఓ ప్రముఖ ఆంగ్ల పత్రికలో కథనం ప్రచురితమైంది. ఈ కథనం దేశవ్యాప్తంగా రాజకీయ దుమారం రేపింది. ప్రతిపక్ష పార్టీలు ఎన్నికల సంఘం పనితీరుపై సందేహాలు వ్యక్తం చేస్తూ, మరింత పారదర్శకత అవసరమని డిమాండ్ చేశాయి. ఈ నేపథ్యంలోనే పూర్తిస్థాయి కమిషన్ సంయుక్తంగా స్పందించి, తమ మధ్య ఎలాంటి విభేదాలు లేవని స్పష్టం చేసింది.
రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కోసం 2025 జూన్ 24న జారీ చేసిన ఆదేశాలను ముగ్గురు కమిషనర్లు ఏకగ్రీవంగా ఆమోదించారని ఈసీ తన ప్రకటనలో పేర్కొంది. ఆ తర్వాత కార్యక్రమ షెడ్యూళ్లను కూడా ఏకాభిప్రాయంతోనే విడుదల చేశామని తెలిపింది. ఈ ఆదేశాలను సుప్రీంకోర్టు సైతం సమర్థించిందని గుర్తుచేసింది. నిర్ణయాలన్నీ సమష్టిగా, సంస్థాగత విధివిధానాలను అనుసరించే తీసుకుంటామని కమిషన్ స్పష్టం చేసింది.

విజయ్ సినిమాలు మానేశారని ఎవరు చెప్పారు?: స్టాలిన్

టీవీకే అధినేత విజయ్‌పై డీఎంకే అధినేత ఎంకే స్టాలిన్ విమర్శలు గుప్పించారు. సినిమాలు మానేశానని విజయ్ చెబుతున్నప్పటికీ.. ప్రజల ముందు ఇంకా నటిస్తూనే ఉన్నారని ఎద్దేవా చేశారు. మదురాం తకం ఉపఎన్నిక ప్రచారంలో విజయ్ నటించడం తాను చూశానన్నారు. టీవీకేను 'స్వచ్ఛమైన శక్తి'గా, డీఎంకేను 'దుష్ట శక్తి'గా విజయ్ చేసిన వ్యాఖ్యలను స్టాలిన్ తప్పుబట్టారు. ప్రభుత్వంపై విజయ్ చేస్తున్న ఆరోపణలు అవాస్తవమని పేర్కొంటూ, సీఎం హోదాకు తగిన రాజకీయ సంయమనం పాటించాలని సూచించారు. జెమ్ గ్రానైట్స్ ఛైర్మన్ ఆర్.వీరమణికి సంబంధించిన పోక్సో కేసులో డీఎంకేపై విజయ్ చేస్తున్న ఆరోపణలు అవాస్తవమని స్టాలిన్ పేర్కొన్నారు. ఈ అంశంపై అసెంబ్లీలో ఇప్పటికే తన వైఖరిని స్పష్టం చేశానన్నారు. దర్యాప్తు అంశాలను రాజకీయంగా ఉపయోగించుకోవద్దని మద్రాస్ హైకోర్టు ఆదేశించినప్పటికీ.. ఎన్నికల ప్రచారంలో విజయ్ ఈ అంశాన్ని ప్రస్తావిస్తున్నారని విమర్శించారు. సీఎం హోదాకు తగిన రాజకీయ సంయమనం పాటించాలని విజయ్‌కు స్టాలిన్ సూచించారు. ప్రజల ముందు నటించకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన వ్యాఖ్యానించారు.



ఓటరు జాబితాపై కొత్త నిర్ణయాలు

న్యూఢిల్లీ, రాజధాని వాయిస్ : దేశ ఎన్నికల సంఘం శనివారం మధ్యాహ్నం నిర్వహించిన కీలక సమావేశంలో ఓటరు జాబితాల సవరణ, కొత్త ఓటర్ల నమోదు, ప్రజలకు మరింత సౌలభ్యం కల్పించే అంశాలపై పలు నిర్ణయాలు తీసుకుంది. ప్రస్తుతం కొనసాగుతున్న ప్రత్యేక పరిశీలన ప్రక్రియలో గుర్తించిన సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసింది. ఓటర్లకు ఇబ్బందులు లేకుండా సేవలు అందించడమే ప్రధాన లక్ష్యమని ఎన్నికల సంఘం పేర్కొంది.ప్రత్యేక పరిశీలనలో భాగంగా నోటీసులు అందుకున్న వ్యక్తుల విషయంలో ఇకపై క్షేత్రస్థాయిలోనే చర్యలు చేపట్టనున్నారు. సంబంధిత అధికారులు నేరుగా వారి ఇళ్లకు వెళ్లి అవసరమైన పత్రాలను సేకరించి వ్యవస్థలో నమోదు చేస్తారు. అనంతరం ఎన్నికల నమోదు అధికారుల పరిశీలనకు పంపిస్తారు. దీంతో సాధారణ ప్రజలు కార్యాలయాలకు వెళ్లి హాజరు కావాల్సిన అవసరం తగ్గనుంది. అత్యవసర పరిస్థితులు మినహా వ్యక్తిగత విచారణలను కార్యాలయాల్లో నిర్వహించకుండా సాధ్యమైనంత వరకు అంతర్జాలం ద్వారా నిర్వహించాలని నిర్ణయించారు. అవసరమైతే ఓటరు తరఫున కుటుంబంలోని ఏదైనా పెద్ద సభ్యుడు హాజరయ్యే అవకాశాన్ని కూడా కల్పించారు. ఇందుకోసం అంతర్జాల సౌకర్యాలను మరింత బలోపేతం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.రాత్రి ఆశ్రయ కేంద్రాల్లో నివసించే వారు, కూలీలు, పేదలు, నిరాశ్రయులు వంటి వర్గాలు ఓటరు జాబితాలో చేరేందుకు జిల్లా స్థాయిలో ప్రత్యేక సహాయ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. అవసరమైన చోట ప్రత్యేక శిబిరాలు నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరికీ నమోదు అవకాశాలు కల్పించాలని ఎన్నికల సంఘం ఆదేశించింది. ఎవరూ ఓటరు హక్కుకు దూరం కాకూడదనే ఉద్దేశంతో ఈ చర్యలు చేపడుతున్నట్లు తెలిపింది.ప్రత్యేక పరిశీలన



ప్రక్రియ ఇప్పటికే బీహార్, పశ్చిమ బెంగాల్‌తో పాటు ఇరవై రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో పూర్తయిందని ఎన్నికల సంఘం వెల్లడించింది. అయినప్పటికీ ఏదైనా కారణంతో పేరు నమోదు కాకపోయిన వారు లేదా తొలిసారి ఓటు హక్కు పొందిన యువత తమ పేర్లను ఎప్పుడైనా నమోదు చేసుకునే అవకాశం ఉందని స్పష్టం చేసింది. నిరంతర నవీకరణ ప్రక్రియ ద్వారా ఈ దరఖాస్తులను స్వీకరించనున్నట్లు తెలిపింది. కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియను మరింత వేగవంతం చేయడానికి రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి, నియోజకవర్గ స్థాయి అధికారులకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. యువ ఓటర్లు, ఇప్పటివరకు నమోదు కాని అర్హులైన పౌరులను గుర్తించి జాబితాలో చేర్చేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ప్రతి అర్హుడి ఓటు నమోదు కావడం అత్యంత ముఖ్యమని ఎన్నికల సంఘం పేర్కొంది.


అమరావతిలో గ్రామకంఠం భూములపై సీఆర్‌డీఏ స్పష్టత

అమరావతి, రాజధాని వాయిస్ : రాజధాని అమరావతి పరిధిలో గ్రామకంఠం మినహాయింపులపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. 08-12-2014ను కటాఫ్ తేదీగా తీసుకుని.. ఆ తేదీకి ముందే నిర్మాణాలు ఉన్న భూములు, చదరపు గజాల ప్రాతిపదికన రిజిస్ట్రేష న్లు జరిగిన ప్లాట్లను నిబంధనల ప్రకారం మినహాయిం పునకు పరిగణించినట్లు తెలిపింది. గ్రామ నివాస ప్రాం తానికి దూరంగా ఉన్న ఖాళీ వ్యవసాయ భూములు, కటాఫ్ తేదీ తర్వాత రిజిస్ట్రేషన్లు జరిగిన భూములకు మినహాయింపు వర్తించదని స్పష్టం చేసింది. ఇప్పటికే 6,473.72 ఎకరాలను ఎల్‌పీఎస్ నుంచి మినహాయించగా.. అపరిష్కృత దరఖాస్తుల పరిశీలనకు ప్రభుత్వం 2026 జనవరిలో జిల్లా స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. కమిటీకి వచ్చిన 685 దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, రికార్డులు, శాటిలైట్ చిత్రాలు, రిజిస్ట్రేషన్ వివరాల ఆధారంగా నిర్ణయాలు తీసుకున్నట్లు వెల్లడించింది. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని నిబంధనల ప్రకారం అర్హులకు అన్ని ప్రయోజనాలు అందిస్తామని సీఆర్డీఏ స్పష్టం చేసింది.



భారీ వర్షాలపై సీఎం సమీక్ష సమావేశం

- ఉత్తరాంధ్ర వరద పరిస్థితులపై ప్రత్యేక దృష్టి
- ముంపు ప్రాంతాల్లో పునరావాస చర్యలు వేగవంతం



అమరావతి, రాజధాని వాయిస్ : రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలు, ఉత్తరాంధ్రలో నెలకొన్న వరద పరిస్థితులపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్‌తో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులతో నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్‌లో వర్షాల ప్రభావం, నదుల ప్రవాహాలు, ముంపు ప్రాంతాల పరిస్థితిపై సమగ్రంగా చర్చించారు. పలు జిల్లాల్లో నివాస ప్రాంతాలు జలమయం కావడం, పంటలు నీటమునగడం వంటి అంశాలపై అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వరదల కారణంగా ప్రభావితమైన ప్రాంతాల్లో సహాయక చర్యలు, పునరా వాస కార్యక్రమాలను మరింత వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ముంపు ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన ఆహారం, తాగునీరు, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా పనిచేయాలని స్పష్టం చేశారు.ఉత్తరాంధ్ర జిల్లాల్లో నదుల ప్రవాహం, వరద పరిస్థితులను మంత్రి అచ్చెన్నాయుడు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. వివిధ ప్రాంతాల్లో వరద నీటి ప్రభావం, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై వివరించారు. అదే సమయంలో ఇరిగేష్ న్ శాఖ అధికారులు జిల్లాల వారీగా రిజర్వాయర్లలోకి వస్తున్న నీటి ప్రవాహాలు, నిల్వల పరిస్థితిని వివరించారు. అవసరమైన చోట్ల ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. గత ఐదు రోజులుగా సముద్రంలోకి వెళ్లలేక ఉపాధి కోల్పోయిన మత్స్యకార కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. అర్హులైన ప్రతి మత్స్యకార కుటుంబానికి 50 కిలోల ఉచిత బియ్యం అందించాలని అధికారులను ఆదేశించారు. తుఫాను, వర్షాల ప్రభావంతో ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు ఈ సహాయం తక్షణ ఉపశమనాన్ని కలిగిస్తుందని పేర్కొన్నారు.హీర మండలం ఎత్తిపోతల పథకానికి విద్యుత్ సౌకర్యం కల్పించే ప్రక్రియను అత్యవసరంగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. విద్యుత్ శాఖ, నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు పరస్పర సమన్వయంతో పనులు వేగవంతం చేయాలని సూచించారు. ఎత్తిపోతల పథకం పనులు పూర్తయితే వంశధార జలాలను హీర మండలం రిజర్వాయ ర్‌కు తరలించే అవకాశం కలుగుతుందని వివరించారు. రాష్ట్రంలోని వివిధ రిజర్వాయర్లను పూర్తిస్థాయిలో నింపేందుకు చేపడుతున్న చర్యలపై కూడా ముఖ్యమంత్రి అధికారులతో సమీక్షించారు.

డీఎస్సీపై సీబీఐ విచారణకు సిద్ధం సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

అమరావతి, రాజధాని వాయిస్ : డీఎస్సీ నియామకాలపై సీబీఐ విచారణ జరిపించాలంటూ వైసీపీ చేస్తున్న డిమాం డ్‌పై సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమో హన్‌రెడ్డి ఘాటుగా స్పందించారు. డీఎస్సీ ప్రక్రియ అత్యంత పకడ్బందీగా జరిగిందని .. 16,372 ఉపాధ్యాయ పోస్టుల భర్తీలో ఎక్కడా అక్రమాలకు తావివ్వలేదని స్పష్టం చేశారు. సీబీఐపై వైసీపీకి అంత నమ్మకం ఉంటే.. విచారణకు తాము కూడా సిద్ధమేన ని, అయితే ముందుగా తాను పెట్టిన షరతు లను అంగీకరించాలని అన్నారు. డీఎస్సీపై సీబీఐ విచారణకు తమ ప్రభుత్వం.. మంత్రి నారా లోకేశ్ భయపడటం లేదని పేర్కొన్నారు. ఐదేళ్ల తర్వాత భారీ స్థాయిలో ఉపాధ్యాయ నియామకాలు చేపట్టడంతో వైసీపీ నేతలు ఓర్వలేక ఆరోపణలు చేస్తున్నారని సోమిరెడ్డి విమర్శించారు.జగన్ అక్రమాస్తుల కేసులు.. వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో సీబీఐ దర్యాప్తుపై వైసీపీ వైఖరిని సోమిరెడ్డి ప్రశ్నించారు. గతంలో సీబీఐ నమోదు చేసిన అక్రమాస్తుల కేసుల్లో వెల్లడైన అంశాలను వైసీపీ అంగీకరించాలని, వివేకా హత్య కేసులో సీబీఐ నిందితులుగా పేర్కొన్న వారిని కోర్టుకు సరెండర్ చేయాలని డిమాండ్ చేశారు.

ఇంటికో పారిశ్రామికవేత్తే లక్ష్యం కేంద్ర మంత్రి పెమ్మసాని





గుంటూరు, రాజధాని వాయిస్ : ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్తను తీర్చిదిద్దడం, చిన్న వ్యాపారాలను ప్రోత్సహించడం ద్వారా మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా 'వన్ ఫ్యామిలీ -- వన్ ఎంటర్‌ప్రెన్యూర్' కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు కేంద్ర గ్రామీణాభివృద్ధి, సమాచార సాంకేతిక శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. శనివారం గుంటూరు లోని శ్రీ కన్వెన్షన్ సెంటర్ లో జిల్లా పరిశ్రమల శాఖ, ఏపీఐఐసీ, ఎంఎస్ఎంఈ శాఖల ఆధ్వర్యంలో 'వన్ ఫ్యామిలీ--వన్ ఎంటర్‌ప్రెన్యూర్' ఎంఎస్ఎంఈ వర్క్‌షాప్ నిర్వహించారు. కార్యక్రమంలో రిజిస్ట్రేషన్ డెస్క్, బ్యాంకుల స్టాల్స్, ఎంఎస్ఎంఈ రిజిస్ట్రేషన్లకు ప్రత్యేక డెస్క్‌లను ఏర్పాటు చేశారు. వివిధ ప్రభుత్వ పథకాలు, రుణ సదుపాయాలు, సబ్సిడీలు, పరిశ్రమల స్థాపనకు అవసరమైన అనుమతులపై అధికారులు అవగాహన కల్పించారు. బ్యాంకింగ్ రంగ నిపుణులు రుణాల మంజూరు, ప్రాజెక్టు నివేదిక లు, వడ్డీ రేట్లు, రుణాల తిరిగి చెల్లింపు విధానాలపై ఔత్సాహికులకు వివరించారు. 'వన్ ఫ్యామిలీ -- వన్ ఎంటర్‌ప్రెన్యూర్' వర్క్‌షాప్‌లో కేంద్ర మంత్రి మాట్లాడుతూ, వ్యాపార రంగంలో ఉన్నవారు తమ ఉత్పత్తుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఉత్పత్తుల్లో సృజనాత్మకత, విలువ జోడింపు, ఇతర ఉత్పత్తులతో పోలిస్తే ప్రత్యేకత ఉండేలా చూడాలన్నారు. వ్యాపారంలో నమ్మకం అత్యంత కీలకమని, తక్షణ లాభాల కోసం నాణ్యతలో రాజీ పడకూడదని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. ముఖ్యంగా వ్యాపారం ప్రారంభించిన తొలి రెండు, మూడు సంవత్సరాల్లో షార్ట్‌కట్‌లకు వెళ్లకుండా నాణ్యతను కాపాడుకుంటేనే దీర్ఘకాలంలో బలమైన బ్రాండ్‌ను నిర్మించుకోగలమన్నారు. ఉత్పత్తి అభివృద్ధితో పాటు సేల్స్, మార్కెటింగ్‌పై కూడా సమానంగా దృష్టి పెట్టాలని సూచించారు. మంచి ప్యాకేజింగ్, బ్రాండింగ్‌తో ఉత్పత్తులకు మార్కెట్‌ను విస్తరించుకోవచ్చన్నారు. స్థానికంగా లభించే ముడి పదార్థాలను ఉపయోగించుకుని విలువ జోడించిన ఉత్పత్తులను తయారు చేయడం ద్వారా వ్యాపార అవకాశాలను మరింతగా పెంచుకోవ చ్చని తెలిపారు. గుంటూరు ప్రాంతంలో మిర్చి, పత్తి, ఇతర వ్యవసా య ఆధారిత ఉత్పత్తులు విస్తారంగా లభిస్తున్నందున వాటికి విలువ జోడించి కొత్త ఉత్పత్తులను తయారు చేసి మార్కెట్ చేయాలని సూచించారు. ఇంటర్నెట్, వాట్సాప్ వంటి డిజిటల్ మాధ్యమాలను వినియోగించుకో వడంతో పాటు ఈ-కామర్స్ వేదికల ద్వారా స్థానిక ఉత్పత్తులను గుంటూరు పరిధిని దాటి దేశవ్యాప్తంగా, అంతర్జాతీ య మార్కెట్లకు చేరువ చేయడానికి అవకాశాలను వినియోగించు కోవాలని సూచించా రు. వ్యాపార విజయానికి నాణ్యమైన ఉత్పత్తి, వినియోగదారుల నమ్మకం, సృజనాత్మకత, విలువ జోడింపు, సమర్థవంతమైన మార్కెటింగ్ వంటి అంశాలు కీలకమని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. వ్యాపారవేత్త లకు అవసరమైన సహకారం, మార్గదర్శకత్వం అందించేందుకు అందుబాటులో ఉంటామని తెలిపారు.

గుంటూరు జిల్లాను ఎంఎస్ఎంఈ పవర్‌హౌస్‌గా తీర్చిదిద్దాలి..... జిల్లా కలెక్టర్ సాయి కాంత్ వర్మ

ఎంఎస్ఎంఈ వర్క్‌షాప్‌లో కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో లక్షా 46 వేలకుపైగా ఎంఎస్ఎంఈలు ఉన్నాయని, రాష్ట్రంలోని 26 జిల్లాల్లో అత్యధిక ఎంఎస్ఎంఈలు ఉన్న జిల్లా గుంటూరు అని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన సూచనల మేరకు ప్రతి కుటుంబంలో ఒక పారిశ్రామికవేత్తను ప్రోత్సహించే కార్యక్రమానికి గుంటూరు జిల్లా నుంచే తొలి అడుగు పడాలని అన్నారు.

వ్యాపారం ప్రారంభించాలనుకునే ఔత్సాహికులు, ముఖ్యంగా మహిళా పారిశ్రామికవేత్తలకు అందుబాటులో ఉన్న అవకాశాలు, ప్రభుత్వ ప్రోత్సాహకాలు, రుణ సదుపాయాలు, వివిధ పథకాలపై అవగాహన కల్పించేందుకు ఈ వర్క్‌షాప్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వ్యాపార ఆలోచనను విజయవంతమైన వ్యాపారంగా అభివృద్ధి చేసుకునేందుకు అవసరమైన సహాయ సహకారాలను అందించేందుకు అధికారులు, సంబంధిత సంస్థలు కృషి చేస్తున్నా యని తెలిపారు. ఔత్సాహికులు అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా గుంటూరు జిల్లాను ఎంఎస్ఎంఈ రంగంలో మరింత అభివృద్ధి









చేసి పవర్‌హౌ స్‌గా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబం నుంచి ఒక విజయవంతమైన పారిశ్రామికవేత్త వచ్చేలా ప్రజలు, అధికారులు, పరిశ్రమల ప్రతినిధులు సమష్టిగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.పత్తిపాడు శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి దార్శనికతకు నిదర్శనమే వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్ప్రెనర్ కార్యక్రమమని అన్నారు. దేశానికే దిక్సూచిగా మారినటువంటి డ్రాక్రా మహిళా సంఘాల సృష్టికర్త చంద్రబాబు గారని అన్నారు. అందువల్ల రాబోయే రోజుల్లో కచ్చితంగా ఈ కార్యక్రమం విజయవంతమై ప్రతి ఇంటిలో పారిశ్రామికవేత్త తయారవుతారని తెలిపారు. సీఐఐ ఏపీ చైర్మన్ నరేంద్ర కుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో ఎంఎస్ఎంఈ రంగం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కీలకమైన ఆధారంగా నిలుస్తోందన్నారు. గుంటూరు జిల్లాలో సుమారు 1.47 లక్షల ఎంఎస్ఎంఈ యూనిట్లు, రాష్ట్రవ్యాప్తంగా 9.3 లక్షలకు పైగా ఎంఎస్ఎంఈలు ఉన్నాయని తెలిపారు. రాష్ట్ర జీఎస్‌డీపీలో ఎంఎస్ఎంఈల వాటా సుమారు 23.5 శాతం, రాష్ట్ర ఎగుమతుల్లో వాటా 28.3 శాతంగా ఉందన్నారు. ఎంఎస్ఎంఈ రంగంలో సూక్ష్మ పరిశ్రమలే ప్రధాన భాగస్వాములుగా ఉన్నందున వాటిని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. సూక్ష్మ పరిశ్రమలను చిన్న పరిశ్రమలుగా, చిన్న పరిశ్రమలను మధ్యతరహా పరిశ్రమలుగా అభివృద్ధి చేయడంపై దృష్టి సారించాలని సూచించారు. తద్వారా స్థానికంగా పరిశ్రమల అభివృద్ధితో పాటు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు ఏర్పడతాయని తెలిపారు. గుంటూరు జిల్లాకు వ్యవసాయం, ఆహార శుద్ధి, వాణిజ్యం, రవాణా, లాజిస్టిక్స్, తయారీ, విద్య, సేవల రంగాల్లో బలమైన పారిశ్రామిక పునాది ఉందన్నారు.ఎంఎస్ఎంఈలు ఆధునిక సాంకేతికతను స్వీకరించాల్సిన అవసరం ఉందన్నారు. డిజిటల్ మార్కెటింగ్, వాట్సాప్, ఈ-కామర్స్, ఈఆర్‌పీ వ్యవస్థలు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా అనలిటిక్స్ వంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని వ్యాపార అవసరాలకు అనుగుణంగా వినియోగించుకోవాలని సూచించారు. సాంకేతికతకు భయపడకు ండా చిన్న స్థాయిలోనైనా వెంటనే ప్రారంభించాలని అన్నారు.సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ఉత్పత్తి వ్యర్థాలను తగ్గించడం, ఖర్చులను నియంత్రించడం, నాణ్యతను మెరుగుపరచడం, ఉత్పత్తులను దేశ, విదేశీ మార్కెట్లకు చేరువ చేయడం సాధ్యమవు తుందని తెలిపారు. ఎంఎస్ఎంఈల అభివృద్ధికి ప్రభుత్వం, పరిశ్రమలు, ఆర్థిక సంస్థలు, సాంకేతిక సంస్థలు, విద్యాసంస్థల మధ్య వారధిగా పనిచేస్తూ, పాలసీ అడ్వకసీ, సాంకేతికత స్వీకరణ, నైపుణ్యాభివృద్ధి, మార్కెట్ అనుసంధానం, సామర్థ్య నిర్మాణ కార్యక్రమాల ద్వారా సహకారం అందించేందుకు సి ఐ ఐ కట్టుబడి ఉందని తెలిపారు.ఈ కార్యక్రమానికి గుంటూరు నగర మున్సిపల్ కమిషనర్ మయూర్ అశోక్, ఏపీ ఎంఎస్ఎంఈ సీఈఓ విశ్వ, ఏపీటీఎస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వందనా దేవి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

కలంతో సమానత్వాన్ని చాటిన కవి జాషువా: ఎమ్మెల్యే రామాంజనేయులు

గుంటూరు, రాజధాని వాయిస్ గుంటూరు, సంతోష్ నగర్,1 లైన్, కార్డ్స్ ఆర్నాల్డ్ పౌలస్ ఆడిటోరియం నందు కవి కోకిల, నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా 131 వ జయంతి సందర్భంగా జాషువ కల్చరల్ సెంటర్ వారి ఆధ్వర్యంలో జాషువా సాహితీ పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు డా. బూర్ల రామాంజనేయులు. ఈ సందర్భంగా శాసనసభ్యులు వారు మాట్లాడుతూ కుల, మత, వర్గ భేదాలకు అతీతంగా మానవత్వమే మహోన్నతమని తన సాహిత్యం ద్వారా చాటిన మహాకవి గుర్రం జాషువా అని, ఆయన రచనలు అణగారిన వర్గాల్లో ఆత్మగౌరవాన్ని, సామాజిక చైతన్యాన్ని నింపాయని, జాషువా కలం కేవలం కవిత్వాన్ని సృష్టించలేదని, సమా జాన్ని ప్రశ్నించే చైతన్యాన్ని, సమానత్వాన్ని కోరే స్వరాన్ని, మానవ త్వాన్ని కాపాడే సందేశాన్ని అందించిందని అన్నారు. ఆయన సాహిత్యం నేటి తరానికి కూడా స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సాహిత్య రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న వారికి జాషువా సాహితీ పురస్కారాలను ప్రదానం చేశారు. సాహిత్యాన్ని, తెలుగు భాషను, జాషువా ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు చేస్తున్న



కృషిని ఎమ్మెల్యే అభినందించారు. జాషువా ఆశయాలను, సాహితీ స్ఫూర్తిని భావితరాలకు అందించేందుకు జాషువా కల్చరల్ సెంటర్ నిర్వహిస్తున్న , కళారత్న పి.వి రమణ కృషి అభినందనీ యమని పేర్కొంటూ, ఈ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా నిర్వహి స్తున్న నిర్వాహకులకు ఎమ్మెల్యే హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాషువా అభిమానులు, విద్యార్థులు, మరియు తదితరులు పాల్గొన్నారు.

'బ్రిడ్జ్ మ్యాన్ ఆఫ్ గుంటూరు' పెమ్మసాని: ఎమ్మెల్యే మాధవి

గుంటూరు,రాజధాని వాయిస్ : గుంటూరు నగరానికి అనతి కాలంలోనే అనేక ఆర్వోబిలను మంజూరూ చేయించి, గుంటూరు లో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్తూ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చుతున్న ఆయనను "బ్రిడ్జ్ మ్యాన్ ఆఫ్ గుంటూరు"గా ఎమ్మెల్యే గళ్ళా మాధవి అభివర్ణించారు. శనివారం గుంటూరు ఇన్నర్ రింగ్ రోడ్--గడ్డిపాడు రైల్వే లెవల్ క్రాసింగ్ (ఎల్‌సీ-3) వద్ద నిర్మించనున్న రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్ఓబి) పనులకు కేంద్ర రైల్వే, జలశక్తి శాఖ సహాయ మంత్రి శ్రీ వి. సోమన్న, కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే ఉ టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యురాలు గళ్ళా మాధవి తదితర ప్రజాప్రతినిధులు శంకుస్థాపన చేశారు. అనంతరం గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో శిలాఫలక ఆవిష్కరణతో పాటు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... కేంద్ర మంత్రి వి. సోమన్నకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి గుంటూరు జిల్లాలో అభివృద్ధి పనులు వేగంగా ముందుకు సాగుతున్నాయని పేర్కొన్నారు. జిల్లాలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విశేష ప్రాధాన్యత ఇస్తుండటం ఆనందంగా ఉందన్నారు. గుంటూరు నగరం నుంచి జాతీయ రహదారిపైకి వెళ్లేవారికి, అలాగే బయట ప్రాంతాల నుంచి నగరంలోకి వచ్చే ప్రజలకు ఈ వంతెన కీలకంగా మారనుందని



చెప్పారు. ఇప్పటికే శంకర్ విలాస్ ఆర్ఓబి నగర రవాణాకు ఎంతగానో ఉపయోగపడు తుండగా, ఇప్పుడు నిర్మాణం చేపడుతున్న గడ్డిపాడు ఆర్ఓబి కూడా ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారంగా నిలుస్తుందన్నారు. ఇలాంటి కీలక వంతెనల నిర్మాణాన్ని సవాలుగా స్వీకరించి కార్యరూపం దాల్చేలా కృషి చేస్తున్న డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే కొనియాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని పేర్కొ న్నారు. గుంటూరు అభివృద్ధికి నిరంతరం సహకరిస్తున్న కేంద్ర మంత్రి వి. సోమన్న, కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌తో పాటు ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ఎమ్మెల్యే గళ్ళా మాధవి కృతజ్ఞతలు తెలిపారు.

ఆత్మగౌరవానికి ప్రతీక ఐలమ్మ: ఎమ్మెల్యే గళ్ళా మాధవి

గుంటూరు, రాజధాని వాయిస్ : చిట్యాల ఐలమ్మ ఒక వ్యక్తి మాత్రమే కాదని, ధైర్యానికి, సాహసానికి, ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహనీయురాలని, ఒకే సామాజిక వర్గానికి పరిమితమైన నాయకురాలిగా కాకుండా, ప్రతి ఒక్కరూ స్మరించుకోవాల్సిన గొప్ప స్ఫూర్తి ప్రదాతగా ఆమెను గుర్తిస్తున్నామని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు.శనివారం గుంటూరు నగరంలోని 43వ డివిజన్ చంద్రమౌళినగర్ పోస్టాఫీస్ సమీపంలో వీరనారి చిట్యాల ఐలమ్మ 131వ జయంతి సందర్భం గా ఆమె విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యురాలు గళ్ళా మాధవి ముఖ్య అతిథిగా పాల్గొని ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడు తూ.. తెలుగుదేశం పార్టీ బీసీ వర్గాలకు రాజకీయ అవకాశాలు, ప్రాతినిధ్యం కల్పిస్తూ వస్తోందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నా రు. తనకు ఎమ్మెల్యేగా మాత్రమే కాకుండా పార్టీ అత్యున్నత నిర్ణయాత్మక వేదికైన పొలిట్ బ్యూరో సభ్యురాలిగా అవకాశం కల్పించడం పట్ల టీడీపీ, కూటమి నాయకత్వానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానన్నారు.ఈ ప్రభుత్వ హయాంలోనే బీసీ వర్గాల ఆశలు, ఆకాంక్షలు నెరవేరుతాయనే విశ్వాసం వ్యక్తం చేశారు. బీసీ వర్గాలు ఎదుర్కొంటున్న వెనుకబాటుతనం, సామాజిక, ఆర్థిక సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు.బీసీ రక్షణ చట్టం, సంక్షేమ పథకాలు, పెన్షన్ల వంటి అంశాలపై ప్రభుత్వం



ప్రత్యేక దృష్టి సారించిందని చెప్పారు. వివిధ సామాజిక వర్గాల ప్రజల ఆశలు, అభ్యర్థనలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి సాధనకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.చిట్యాల ఐలమ్మ స్ఫూర్తితో సమాజానికి సేవ చేసే నాయకులుగా ఎదగాలని ఆకాంక్షిస్తూ, కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నిర్వాహకులు, కమిటీ సభ్యులు, పెద్దలకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లె ఈశ్వరరావు, వివిధ సామాజిక వర్గాల నాయకులు, ప్రజాప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమిదే ఘనవిజయం

గుంటూరు, రాజధాని వాయిస్ : గుంటూరు పట్టణంలోని హోటల్ సిగ్నేచర్ డైన్ వేదికగా శనివారం స్థానిక సంస్థల ఎన్నిక లకు సంబంధించి కూటమి పార్టీ నేతల సమన్వయ కమిటీ సమా వేశం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. ఈ సమావేశంలో తెదేపా, జనసేన, భాజపా కూటమి నాయకులు సంయుక్తంగా పాల్గొని, రాబోయే ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై విస్తృతంగా చర్చించారు.ఈ సమావేశంలో జిల్లా ఇంచార్జి మంత్రి కందుల దుర్గేష్, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, జనసేన పార్టీ నాయకులు చిల్లపల్లి శ్రీనివాసరావు, గాదె వెంకటేశ్వర రావు,నాయబ్ కమల్, బిట్రగుంట మల్లిక, తెలుగుదేశం పార్టీ తరపున మంతెన సత్యనారాయణ రాజు, పిల్లి మాణిక్యాల రావు, అలాగే బీజేపీ నేతలు వల్లూరు జయప్రకాష్ నారాయణ, చెరుకూరి తిరుపతి రావు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి శ్రేణులంతా సమైక్యంగా పనిచేసి, వంద శాతం స్ట్రైక్ రేట్‌తో అఖండ విజయం సాధించడమే లక్ష్యంగా ముం దుకు సాగాలని ముక్తకంఠంతో కూటమి నేతలు నిర్ణయించారు. కూటమి ధర్మాన్ని తూచా తప్పకుండా పాటిస్తూ, పార్టీలకంటే కూటమి అభ్యర్థుల గెలుపే ముఖ్యమనే ధ్యేయంతో క్షేత్రస్థాయిలో పని చేయాలని



పిలుపునిచ్చారు.ఎన్నికల్లో ఎవరెవరు పోటీ చేయా లనే అంశంపై పార్టీల అధినేతల నిర్ణయానుగుణంగా స్పష్టమైన విధానాన్ని అనుసరిస్తామని స్పష్టం చేశారు.క్షేత్రస్థాయి పరిస్థితులు, బలాబలాలపై ఇప్పటికే సమగ్ర నివేదికలు సిద్ధం చేశామని, ఎలాంటి పొరపొచ్చాలకు, అపార్థాలకు తావులేకుండా సమన్వ యంతో ఎన్నికలను ఎదుర్కొంటామని కూటమి నేతలు ధీమా వ్యక్తం చేశారు.

పర్యాటకం -- అభివృద్ధికి కొత్త దారులు

– ప్రపంచాన్ని కలిపే వంతెన – ఉపాధి అవకాశాలకు పెద్ద వేదిక
– స్థానిక సంస్కృతికి ప్రపంచ గుర్తింపు
– సుస్థిర అభివృద్ధిలో కీలక పాత్ర

ప్రపంచ పర్యాటక దినోత్సవం ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 27న ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటారు. పర్యాటక రంగం దేశాల ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక అభివృద్ధిలో పోషిస్తున్న కీలక పాత్రను గుర్తు చేయడమే ఈ దినోత్సవం ప్రధాన ఉద్దేశం. ఒక ప్రాంతంలోని ప్రకృతి అందాలు, చారిత్రక వారసత్వం, సంప్రదాయాలు, కళలు, జీవన విధానాన్ని ప్రపంచానికి పరిచయం చేసే శక్తి పర్యాటక రంగానికి ఉంది. ప్రపంచం వేగంగా మారుతున్న ఈ కాలంలో దేశాల మధ్య స్నేహ సంబంధా లను పెంపొందించడంలో, ప్రజల మధ్య పరస్పర అవగాహనను బలోపేతం చేయడంలో పర్యాటకం ఒక వంతెనగా నిలుస్తోంది. పర్యాటకం నేడు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అత్యంత ప్రాధాన్యమైన రంగాలలో ఒకటిగా ఎదిగింది. కోట్లాది మంది ప్రజలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలను కల్పిస్తున్న ఈ రంగం అనేక దేశాల ఆదాయానికి ప్రధాన ఆధారంగా మారింది. హోటళ్లు, రవాణా సేవలు, రెస్టారెంట్లు, పర్యాటక మార్గదర్శకులు, హస్తకళల విక్రయాలు, వినోద రంగం వంటి అనేక వృత్తులు పర్యాటకంపై ఆధారపడి ఉన్నాయి. పర్యాటకుల రాకతో స్థానిక వ్యాపారాలు అభివృద్ధి చెందడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఆర్థిక చైతన్యం పెరుగుతోంది.భారతదేశం పర్యాటక సంపదకు నిలయంగా ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందింది. హిమాలయ పర్వత శ్రేణులు, రాజస్థాన్ కోటలు, కేరళ ప్రకృతి సౌందర్యం, దక్షిణ భారత ఆలయాలు, వారసత్వ కట్టడాలు, సముద్ర తీరాలు దేశానికి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ప్రతి రాష్ట్రం తనదైన చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలతో పర్యాటకులను ఆకట్టుకుంటోంది. దేశంలోని అనేక ప్రాంతాలు అంతర్జాతీయ పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చెందుతూ విదేశీ మారకద్రవ్య ఆదాయాన్ని పెంచుతున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో కూడా పర్యాటక రంగం వేగంగా అభివృద్ధి చెందుతోంది. చార్మినార్, గోల్కొండ కోట, రామప్ప దేవాలయం, భద్రాచ లం, యాదాద్రి, లక్ష్మణవరం సరస్సు, బొగత జలపాతం వంటి ప్రాంతాలు దేశ విదేశాల నుంచి పర్యాటకులను ఆకర్షిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తూ కొత్త కేంద్రాలను ప్రోత్సహిస్తోంది. పర్యాటకుల రాకతో స్థానిక వ్యాపారాలు, హోటళ్లు, చిన్నతరహా పరిశ్రమలు కూడా అభివృద్ధి చెందుతున్నాయి.పర్యాటకం కేవలం ఆర్థిక ప్రయోజనాలకే పరిమితం కాదు. ఇది సంస్కృతుల మధ్య వారధిగా పనిచేస్తుంది. ఒక ప్రాంతానికి వెళ్లిన పర్యాటకులు అక్కడి భాష, ఆచారాలు, కళలు, ఆహారపు అలవాట్లు, జీవన విధానాన్ని తెలుసుకుం టారు. దీంతో పరస్పర గౌరవం, అవగాహన పెరుగుతుంది. వివిధ సంస్కృతుల మధ్య ఉన్న దూరాలను తగ్గించడంలో పర్యాటకం కీలక పాత్ర పోషిస్తోంది. ప్రపంచ శాంతి, సామరస్యానికి కూడా ఇది దోహదపడుతోంది. గ్రామీణ పర్యాటకం నేడు కొత్త అవకాశాలకు మార్గం చూపుతోంది. నగర జీవితానికి భిన్నంగా గ్రామీణ సంస్కృతి, వ్యవసాయ జీవన విధానం, స్థానిక కళలు, సంప్రదాయాలను అనుభవిం చేందుకు అనేక మంది ఆసక్తి చూపుతున్నారు. దీనివల్ల గ్రామాల్లో ఉపాధి



అవకాశాలు పెరగడంతో పాటు యువతకు కొత్త ఆదాయ వనరులు లభిస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి కూడా పర్యాటకం సహకరిస్తోంది. ఆధ్యాత్మిక పర్యాటకం భారతదేశంలో అత్యంత ప్రాచుర్యం పొందిన రంగాలలో ఒకటి. ఆలయాలు, మసీదులు, చర్చిలు, బౌద్ధ క్షేత్రాలు ప్రతి సంవత్సరం లక్షలాది మంది భక్తులను ఆకర్షిస్తున్నాయి. ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధి వల్ల స్థానిక ప్రజలకు ఉపాధి లభించడంతో పాటు ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతోంది. భక్తి, సంస్కృతి, చరిత్రను కలిపే వేదికగా ఈ రంగం ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. అయితే పర్యాటక రంగం విస్తరణతో కొన్ని సవాళ్లు కూడా ఎదురవుతున్నా యి. పర్యాటక ప్రాంతాల్లో కాలుష్యం, ప్లాస్టిక్ వ్యర్థాలు, నీటి కొరత, ప్రకృతి సంపదల నాశనం వంటి సమస్యలు పెరుగుతున్నాయి. అధిక సంఖ్యలో పర్యాటకులు రావడం వల్ల కొన్ని ప్రాంతాలు తమ సహజ సౌందర్యాన్ని కోల్పోతున్నాయి. అందువల్ల పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ బాధ్యతాయుతమైన పర్యాటక విధానాలను అమలు చేయడం అవసరం. సుస్థిర పర్యాటకం నేటి అవసరంగా మారింది. ప్రకృతిని కాపాడుతూ, స్థానిక సంస్కృతిని పరిరక్షిస్తూ, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుప రుస్తూ పర్యాటకాన్ని అభివృద్ధి చేయాలి. పర్యాటకులు కూడా తమ బాధ్య తను గుర్తించి పరిశుభ్రత పాటించడం, పర్యావరణానికి హాని కలిగిం చకుండా వ్యవహరించడం అవసరం. ప్రభుత్వాలు, పర్యాటక సంస్థలు, స్థానిక ప్రజలు కలిసి పనిచేస్తేనే పర్యాటక రంగం దీర్ఘకాలికంగా అభివృద్ధి చెందుతుంది. డిజిటల్ యుగంలో పర్యాటక రంగం మరింత విస్తరిస్తోంది. అంతర్జాల వేదికల ద్వారా ప్రపంచంలోని ఏ ప్రాంతమైనా క్షణాల్లో ప్రజలకు చేరువవుతోంది. ఆన్‌లైన్ ప్రచారం, సాంకేతిక పరిజ్ఞానం, మెరుగైన రవాణా వ్యవస్థలతో పర్యాటక రంగం కొత్త శిఖరాలను అధిరోహిస్తోంది. భవిష్యత్తు లో పర్యాటకం దేశాల ఆర్థికాభివృద్ధికి, ఉపాధి కల్పనకు, సంస్కృతి పరిరక్షణ కు మరింత బలమైన సాధనంగా మారనుంది. ప్రపంచ పర్యాటక దినోత్స వం ఈ రంగం ప్రాముఖ్యతను గుర్తు చేస్తూ అభివృద్ధి, సంస్కృతి, ప్రకృతి పరిరక్షణ సమతుల్యతను సాధించాల్సిన అవసరాన్ని చాటి చెబుతోంది.

నదుల సంరక్షణ -- భావితరాల బాధ్యత

- జీవనాధారమైన జల వనరులు
- కాలుష్యంతో పెరుగుతున్న ముప్పు
- నీటి భద్రతకు నదులే ఆధారం
- ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరం



ప్రపంచ నదుల దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం సెప్టెంబర్ నెల చివరి ఆదివారం ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తారు. మానవ జీవనానికి, ప్రకృతి సమతుల్య తకు, వ్యవసాయ అభివృద్ధికి నదులు ఎంత ముఖ్యమో గుర్తు చేయడమే ఈ దినోత్సవం ప్రధాన ఉద్దేశం. నాగరికతల పుట్టుక నుంచి నేటి ఆధునిక సమాజం వరకు నదులు మానవ జీవితానికి వెన్నెముకగా నిలిచాయి. తాగునీరు, సాగునీరు, విద్యుత్ ఉత్పత్తి, పరిశ్రమలు, జీవ వైవిధ్యం వంటి అనేక రంగాలు నదులపై ఆధారపడి ఉన్నాయి. అందుకే నదుల పరిరక్షణ అనేది కేవలం పర్యావరణ అంశం మాత్రమే కాకుండా మానవ మనుగడకు సంబంధించిన అంశంగా మారింది. ప్రపంచంలోని అనేక నాగరికతలు నదుల ఒడ్డునే అభివృద్ధి చెందాయి. నైలు, సింధు, గంగా, యాంగ్జీ, అమెజాన్ వంటి నదులు చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదిం చుకున్నాయి. నదులు కేవలం నీటి ప్రవాహాలు కాదు, అవి సంస్కృతులకు, ఆర్థిక వ్యవస్థలకు, సమాజాల అభివృద్ధికి మూలాధారాలు. ఒక ప్రాంతంలో నది ప్రవహిస్తే అక్కడ వ్యవసాయం అభివృద్ధి చెందుతుంది, ప్రజలు స్థిర నివాసాలు ఏర్పరుచుకుం టారు, వ్యాపారాలు విస్తరిస్తాయి. అందుకే నదులను జీవనదులుగా అభివర్ణిస్తారు. భారతదేశంలో నదులకు ప్రత్యేకమైన ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రాధాన్యం ఉంది. గంగా, యమునా, గోదావరి, కృష్ణా, నర్మదా, కావేరి వంటి నదులు కోట్లాది మంది ప్రజల జీవనాధారంగా ఉన్నాయి. దేశంలోని వ్యవసాయ రంగం ప్రధానంగా నదీ జలాలపైనే ఆధారపడి ఉంది. అనేక రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థలు కూడా నదీ పరివాహక ప్రాంతాల చుట్టూనే అభివృద్ధి చెందాయి. నదులు లేకుండా దేశ ఆహార భద్రత, తాగునీటి భద్రత గురించి ఊహించడం కూడా కష్టమే.అయితే వేగంగా పెరుగుతున్న జనాభా, పట్టణీకరణ, పారిశ్రామికీకరణ కారణంగా నదులు తీవ్రమైన ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. శుద్ధి చేయని మురుగు నీటిని నదుల్లోకి వదలడం, పరిశ్రమల వ్యర్థాలు కలపడం, ప్లాస్టిక్ కాలుష్యం, ఇసుక అక్రమ తవ్వకాలు వంటి చర్యలు నదుల సహజ స్వరూపాన్ని దెబ్బతీస్తున్నాయి. అనేక నదులు కాలుష్యానికి గురై నీటి నాణ్యతను కోల్పోతున్నాయి. దీనివల్ల జలచరాలు, పర్యావరణ వ్యవస్థలు తీవ్రంగా ప్రభావితమవుతున్నాయి. వాతావరణ మార్పులు కూడా నదుల భవిష్యత్తుకు సవాలుగా మారాయి. అసమాన వర్షపాతం, పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, వరదలు, కరువులు నదుల ప్రవాహాన్ని ప్రభావితం చేస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో నదులు ఎండిపోతుండగా, మరికొన్ని ప్రాంతాల్లో అకస్మాత్తుగా వచ్చే వరదలు భారీ నష్టాన్ని కలిగిస్తున్నాయి. వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించాలంటే నదీ పరిరక్షణకు మరింత ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉంది.నదుల చుట్టూ ఉన్న అడవులు, చెరువులు, వాగులు కూడా నదీ వ్యవస్థలో కీలక భాగాలు. అడవుల నరికివేత వల్ల భూగర్భ జలాల నిల్వలు తగ్గి నదుల ప్రవాహం దెబ్బతింటోంది. వర్షపు నీటిని భూమిలో నిల్వ చేసే సహజ వ్యవస్థలు బలహీనపడుతున్నాయి. ఫలితంగా నదులు తమ సహజ ప్రవాహాన్ని కోల్పోయే ప్రమాదం ఏర్పడుతోంది. అందువల్ల నదులను మాత్రమే కాకుండా వాటి పరివాహక ప్రాంతాలను కూడా సంరక్షించడం అవసరం. నీటి భద్రతకు నదుల పరిరక్షణ అత్యంత అవసరం. భవిష్యత్తులో ప్రపంచం ఎదుర్కోబోయే అతిపెద్ద సవాళ్లలో నీటి కొరత ఒకటి. పెరుగుతున్న జనాభా అవసరాలను తీర్చాలంటే ప్రతి నీటి వనరును జాగ్రత్తగా కాపాడుకోవాలి. నదుల కాలుష్యాన్ని నియంత్రించడం, వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల పునరుద్ధరణ వంటి చర్యలు చేపట్టాలి. నీటిని వృథా చేయకుండా వినియోగించడం కూడా ప్రతి పౌరుడి బాధ్యత.ప్రభుత్వాలు నదుల సంరక్షణ కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ ప్రజల భాగస్వామ్యం లేకుండా పూర్తి ఫలితాలు సాధ్యం కావు. నదీ తీరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ వినియోగ నియంత్రణ, చెట్ల పెంపకం, నీటి వనరుల సంరక్షణ వంటి కార్యక్రమాల్లో ప్రజలు చురుకుగా పాల్గొనాలి. విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, స్థానిక సంఘాలు కూడా అవగాహన కార్యక్రమాలు నిర్వహి ంచాలి. నదులు ప్రకృతిచే మనకు లభించిన అమూల్యమైన సంపద. వాటిని కలుషితం చేయడం అంటే మన భవిష్యత్తునే ప్రమాదంలోకి నెట్టడం. నదులు ఆరోగ్యంగా ఉంటేనే వ్యవసాయం, పరిశ్రమలు, జీవ వైవిధ్యం, మానవ జీవితం సురక్షితంగా ఉంటాయి. అందుకే నదులను కాపాడటం అనేది ఒక ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు, ప్రతి పౌరుడి కర్తవ్యంగా భావించాలి.ప్రపంచ నదుల దినోత్సవం నదుల ప్రాముఖ్యతను గుర్తు చేస్తూ వాటి పరిరక్షణ కోసం సమిష్టి కృషి అవసరమని చాటి చెబుతోంది. భావితరాలకు స్వచ్ఛమైన నీరు, ఆరోగ్యకరమైన పర్యావరణం అందించాలంటే నేటి నుంచే నదులను కాపాడే చర్యలు చేపట్టాలి. జీవనదులను రక్షించడం ద్వారా మన భవిష్యత్తును, ప్రకృతి సమతుల్యతను, మానవ మనుగడను కాపాడుకోవచ్చనే సందేశాన్ని ఈ దినోత్సవం ప్రపంచానికి అందిస్తోంది.

రాయలసీమకు ఉద్యాన సిరులు.. రైతన్నకు ఆదాయ భరోసా

- రూ.లక్ష కోట్ల సమగ్ర పెట్టుబడుల ప్రణాళికతో 'గ్లోబల్ హార్టికల్చర్ హబ్'
- 10 జిల్లాల్లో 201 క్లస్టర్లు.. 9.6 లక్షల మంది రైతులకు ప్రత్యక్ష ప్రయోజనం లక్ష్యం
- అక్టోబర్ 2న మదనపల్లెలో ముఖ్యమంత్రి, కేంద్ర ఆర్థిక మంత్రి చేతుల మీదుగా ఐహెచ్‌డీపీ ప్రారంభం
- సెప్టెంబర్ 26 నుంచి అక్టోబర్ 5 వరకు విస్తృత ప్రజా అవగాహన కార్యక్రమాలు
- కలెక్టర్లు స్వయంగా పర్యవేక్షించి ప్రజలను భాగస్వాములను చేయాలి: మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

అమరావతి, రాజధాని వాయిస్ :

రాయలసీమను ప్రపంచస్థాయి ఉద్యాన కేంద్రంగా తీర్చిదిద్ది, రైతుల ఆదాయాన్ని పెంచడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న 'గ్లోబల్ హార్టికల్చర్ హబ్--రైజింగ్ రాయలసీమ' కార్యక్రమాన్ని ప్రజాభాగస్వామ్యంతో విజయవంతం చేయాలని రాష్ట్ర వ్యవసాయ, ఉద్యానవన శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సంబంధిత జిల్లా కలెక్టర్లతో మంత్రి మాట్లాడారు. సెప్టెంబర్ 26 నుంచి అక్టోబర్ 5 వరకు నిర్వహించే ప్రత్యేక ప్రజా అవగాహన కార్యక్రమాలను కలెక్టర్లు స్వయం గా పర్యవేక్షించాలని, రైతులు, మహిళలు, యువత, విద్యార్థులకు ప్రాజెక్టు లక్ష్యాలు, ప్రయోజనాలను వివరించాలని ఆదేశించారు. గాంధీ జయంతి, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా అక్టోబర్ 2న మదనపల్లెలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర ఆర్థిక మంత్రి చేతుల మీదుగా సమగ్ర ఉద్యాన అభివృద్ధి ప్రాజెక్టు (ఐహెచ్ డీపీ) ప్రారంభం కానుందని మంత్రి తెలిపారు. ప్రధాన కార్యక్రమం తోపాటు 201 క్లస్టర్లలో ఏకకాలంలో మొక్కలు నాటేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రతి రైతు సేవా కేంద్రం (ఆర్ఎస్‌కే)లో ప్రత్యక్ష ప్రసారం, జిల్లా కేంద్రాల్లో ఎల్ఈడీ తెరలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రతి జిల్లా నుంచి ఎంపిక చేసిన ఒక మహిళా రైతు తన జిల్లా ఉద్యాన పంటలతో ప్రత్యేకంగా సిద్ధం చేసిన పండ్ల బుట్టను ముఖ్యమంత్రి, కేంద్ర ఆర్థిక మంత్రికి సమర్పించేలా ఏర్పాట్లు చేయాలన్నారు.స్వర్ణాంధ్ర లక్ష్య సాధనలో ఉద్యాన రంగాన్ని కీలకంగా మార్చాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దార్శనికతకు ఐహెచ్‌డీపీ కార్యరూపమని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీ సత్యసాయి, వైఎస్సార్ కడప, అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు జిల్లాలతోపాటు ప్రకాశం, మార్కాపురం కలిపి మొత్తం 10 జిల్లాల్లో 201 ఉద్యాన క్లస్టర్లను అభివృద్ధి చేయనున్నట్లు వివరించారు. తక్కువ నీటితో అధిక విలువ కలిగిన పంటల సాగు, అంతర్జాతీయ మార్కెట్ అవసరాలకు అనుగుణంగా పంటల వైవిధ్యం, సూక్ష్మ సేద్యం విస్తరణ, రైతులకు మెరుగైన ధరలు కల్పించడం ప్రాజెక్టు ప్రధాన లక్ష్యాలని చెప్పారు. నీటి వనరుల నుంచి ఎగుమతుల వరకు అన్ని వ్యవస్థలను ఒకే సమగ్ర ప్రణాళికలో అనుసంధానం చేస్తూ సుమారు రూ.లక్ష కోట్ల పెట్టుబడులను సమీకరించేలా ప్రాజెక్టును రూపొందించినట్లు మంత్రి తెలిపారు. ఇందులో ప్రభుత్వ పెట్టుబడి సుమారు రూ.40,352 కోట్లు కాగా, సాగునీటి రంగానికి రూ.20,884 కోట్లు, ఉద్యాన రంగానికి రూ.14,906 కోట్లు, గ్రామీణ రహదారులకు రూ.4,562 కోట్లు వెచ్చించేలా ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. ప్రాసెసింగ్, శీతల గొలుసు వ్యవస్థలు, ప్యాకేజింగ్, రవాణా, సరకు నిర్వహణ రంగాల్లో మరో రూ.60 వేల కోట్ల ప్రైవేటు పెట్టుబడులను ఆకర్షించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. తోటలను మార్కెట్లతో అనుసంధానం చేసి, పంటలకు విలువ జోడించడం ద్వారా రైతులకు మరింత ఆదా యం సమకూర్చాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని స్పష్టం చేశారు. ఆగస్టు 2026 నుంచి జూలై 2029 వరకు మూడు దశల్లో ప్రాజెక్టును అమలు చేసేలా కార్యాచరణ రూపొందించినట్లు మంత్రి అచ్చెన్నాయుడు వివరించారు. 2026--27లో త్వరితగతిన పూర్తయ్యే పనులు, వెలిగొండ మొదటి దశ, నల్లమలసాగర్‌లో నీటి నిల్వతో 72 క్లస్టర్లను అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. 2027--28లో ఎత్తిపోతల పథకాలు, కాలువలు, జలాశయాల అనుసంధానం, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుతో మొదటి దశ సహా మొత్తం 139 క్లస్టర్లకు అభివృద్ధిని విస్తరించనున్నట్లు తెలిపారు. 2028--29లో మిగిలిన పనులను పూర్తి చేసి, ఎగుమతులకు ప్రాధాన్యమిస్తూ మొత్తం 201 క్లస్టర్లను అభివృద్ధి చేయనున్నట్లు పేర్కొన్నారు. జూలై 2029 నాటికి సుమారు 9 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు కల్పించడం, 4.3 లక్షల ఎకరాల



ఆయకట్టును స్థిరీకరించడం, 540కి పైగా చిన్న నీటి చెరువులను పునరుద్ధరించడం లక్ష్యాలుగా నిర్దేశించు కున్నట్లు మంత్రి తెలిపారు. అలాగే 6.5 లక్షల హెక్టార్లలో సూక్ష్మ సేద్యం, 5,721 కిలోమీటర్ల పక్కా గ్రామీణ రహదారులను అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఉద్యాన పంటల విస్తీర్ణాన్ని 8.41 లక్షల హెక్టార్ల నుంచి 2030 నాటికి 14.41 లక్షల హెక్టార్లకు, ఉత్పత్తిని 222 లక్షల టన్నుల నుంచి సుమారు 435 లక్షల టన్నులకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాల ద్వారా చిన్న రైతులను సైతం పెద్ద మార్కెట్లతో అనుసంధానం చేస్తామని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుతో సుమారు 9.6 లక్షల మంది రైతులకు ప్రత్యక్ష ప్రయోజనం కలగడంతోపాటు 19.7 లక్షల ప్రత్యక్ష, 29.6 లక్షల పరోక్ష ఉపాధి అవకాశాలు ఏర్పడతాయని అంచనా వేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. ఉత్పాదకతను 15--20 శాతం పెంచడం, నాణ్యత మెరుగుదల ద్వారా రైతులకు 20--25 శాతం అదనపు ధర లభించేలా చేయడం, ఏటా 40--45 లక్షల టన్నుల కోత అనంతర నష్టాలను తగ్గించడం ప్రాజెక్టు లక్ష్యాలని వివరించారు. మూడో సంవత్సరం నుంచి ఏటా సుమారు రూ.81 వేల కోట్ల అదనపు ఆర్థిక విలువ సృష్టించేలా ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు.

బాపట్ల జిల్లా ప్రజా పరిషత్ ఆవిర్భావం.. ప్రత్యేక అధికారిగా కలెక్టర్ వినోద్ కుమార్

- అట్టహాసంగా నూతన జెడ్పీ కార్యాలయ ప్రారంభం
- ఆరు నెలల్లో జెడ్పీకి ఎన్నికలు కలెక్టర్
- గుంటూరు, ప్రకాశం జిల్లాల చుట్టూ తిరిగే కష్టాలు తప్పాయన్న ఎంపీ, ఎమ్మెల్యే

బాపట్ల రాజధాని వాయిస్ :
నూతనంగా ఏర్పాటైన బాపట్ల జిల్లా ప్రజా పరిషత్ శుక్రవారం లాంఛనంగా ప్రారంభమైంది. జెడ్పీ ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ బాధ్యతలు స్వీకరిం చారు. బాపట్ల ఎం.డి.ఓ కార్యాలయ ప్రాంగణంలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన జెడ్పీ కార్యాల యాన్ని ఆయన రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య కార్యాలయ ంలోకి ప్రవేశించిన ఆయన ప్రాంగణంలో మొక్కను నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ జెడ్పీ నిధులతో జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. రానున్న ఆరు నెలల్లో జిల్లా పరిషత్ చైర్మన్ ఎన్నికలు జరిగేంత వరకు ప్రభుత్వ ఆదేశాల మేరకు తాను జెడ్పీ ప్రత్యేక అధికారిగా వ్యవహరిస్తానని స్పష్టం చేశారు. నూతన భవన నిర్మాణం, స్థల కేటాయింపునకు ప్రభుత్వానికి త్వరలోనే ప్రతిపాదనలు పంపుతామన్నారు. జెడ్పీ నిధుల ద్వారా జిల్లాలోని అన్ని గ్రామాలకు తాగునీటి సరఫరాతో పాటు మౌలిక సదుపాయాల

కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని ఆయన తెలిపారు. ఎంపీ, ఎమ్మెల్యే
జెడ్పీ ప్రారంభోత్సవంలో పాల్గొన్న బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్, ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ కలెక్టర్‌కు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. బాపట్లకు ప్రత్యేక జెడ్పీ ఏర్పాటు చేయడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,



ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ జెడ్పీ ఏర్పాటుతో ప్రభుత్వ పాఠశాలలు, గ్రామీణ రహదారులు అభివృద్ధి చెందుతాయన్నారు. వ్యవసాయ రంగానికి అవసరమైన విత్తనాలు, ఎరువులతో పాటు ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి జెడ్పీ నిధులు కీలకం కానున్నాయన్నారు. ఎమ్మెల్యే నరేంద్ర వర్మ మాట్లాడుతూ బాపట్లకు జెడ్పీ ఏర్పాటు కావడం పండుగ లాంటిదన్నారు. ఇప్పటివరకు పరిపాలన, నిధుల కోసం గుంటూరు, ప్రకాశం జిల్లాలకు వెళ్లాల్సిన కష్టాలు ఇక తీరాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే జెడ్పీ నిధులతో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుతాయని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ లవన్న, గుంటూరు జెడ్పీ డిప్యూటీ సీఈవో కృష్ణ, డీపీఓ ప్రభాకర్ రావు, ఆర్డీవో హరికుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

బాపట్లలో అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

రూ 33 లక్షల చోరీ సొత్తు స్వాధీనం
క్రికెట్ బెట్టింగ్‌లకు బానిసై వరుస దొంగతనాలు
7 కేసులను ఛేదించిన పోలీసులు
వివరాలు వెల్లడించిన ఎస్పీ ఉమామహేశ్వర్







బాపట్ల రాజధాని వాయిస్ :
తాళాలు వేసిన ఇళ్లే లక్ష్యంగా దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు అంతర్రాష్ట్ర దొంగలను బాపట్ల జిల్లా పోలీసులు చాకచక్యంగా అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి భారీ ఎత్తున రూ. 33 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలతో పాటు రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఈ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.అరెస్టయిన వారిని రేపల్లె మండలం వాకావారిపాలేనికి చెందిన వీరంకి జానకి సతీష్ బాబు (25), గుడిపల్లివారిపాలేనికి చెందిన వీరంకి దావీదు (32)గా గుర్తించారు. ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్‌లు, మద్యానికి బానిసైన వీరు అప్పుల పాలు కావడంతో దొంగతనాలను వృత్తిగా ఎంచుకున్నారు. పగలు, రాత్రి సమయాల్లో రెక్కీ నిర్వహించి, ఎవరూ లేని ఇళ్ల తాళాలు, బీరువాలు పగలగొట్టి దోచుకెళ్లేవారు. అనంతరం పోలీసులకు చిక్కకుండా పల్సర్ బైక్‌లపై ఉడాయించే వారు. ప్రధాన నిందితుడు సతీష్ బాబుపై గతంలో తెలంగాణలోని యాదాద్రి భువనగిరి, నల్గొండ జిల్లాలతో పాటు ఏపీలోనూ పలు కేసులు ఉన్నాయని, జైలుకు వెళ్లి బెయిల్‌పై వచ్చి మళ్లీ నేరాలకు పాల్పడుతున్నాడని ఎస్పీ తెలిపారు.జూలై 29న పిట్టలవానిపాలెంలో రిటైర్డ్ ఉద్యోగి ఇంట్లో జరిగిన భారీ చోరీపై దృష్టి సారించిన పోలీసులు సీసీటీవీ-360 ఫుటేజీలు, మొబైల్ టవర్ లొకేషన్ల వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నిందితుల కదలికలను పసిగట్టారు. సెప్టెంబర్ 24 రాత్రి రెడ్డిపాలెం సెంటర్ వద్ద నిందితులు ఇద్దరినీ పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా అసలు నిజాలు వెలుగులోకి వచ్చాయి. వీరి అరెస్టుతో బాపట్ల జిల్లాలోని చందోలు, భట్టిప్రోలు, నగరం, అడవులదీవి కృష్ణా జిల్లాలోని అవనిగడ్డ పోలీస్ స్టేషన్ల పరిధిలో జరిగిన మొత్తం 7 దొంగతనం కేసులు ఛేదించబడ్డాయి. నిందితుల నుంచి రూ. 28 లక్షల విలువైన 182 గ్రాముల బంగారం, రూ. 2 లక్షల విలువైన 1050 గ్రాముల వెండి, దొంగతనాలకు వాడిన రెండు పల్సర్ బైక్‌లను (రూ. 3 లక్షలు) పోలీసులు సీజ్ చేశారు.బాపట్ల డీఎస్పీ సిహెచ్. చంద్రమౌళి పర్యవేక్ష ణలో, సీఐ బి. హరికృష్ణ, చందోలు ఎస్సై కె. మాధవరావుల ఆధ్వర్యంలో ఈ కేసును వేగంగా ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు, కానిస్టే బుళ్లు సోమయ్య, పేతురు, హోంగార్డ్ రామకృష్ణలను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి క్యాష్ రివార్డులు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఊరెళ్లేటప్పుడు పోలీసులకు ముందుగా సమాచారం ఇవ్వా లని సూచించారు. ఇళ్ల వద్ద నాణ్యమైన సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే సమాచారం అందించాలని కోరారు.

కుందేళ్ల సంరక్షణతో జీవ వైవిధ్య పరిరక్షణ

- ప్రకృతి సమతుల్యంలో కుందేళ్ల ప్రాధాన్యం
- సంరక్షణతోనే మనుగడకు భరోసా
- పెంపుడు జంతువుల సంక్షేమంపై అవగాహన అవసరం
- జీవరాశుల రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

ప్రపంచవ్యాప్తంగా కుందేళ్ల సంరక్షణ, సంక్షేమం, వాటి జీవన హక్కులపై అవగాహన పెంపొందించేందుకు ప్రతి సంవత్సరం సెప్టెంబర్ నెలలోని నాలుగో శనివారం అంతర్జాతీయ కుందేళ్ల దినాన్ని నిర్వహిస్తారు. మనిషికి అత్యంత సన్నిహితంగా ఉండే చిన్న జీవుల్లో కుందేళ్లు ఒకటి. మృదువైన స్వభావం, చురుకుదనం, అందమైన రూపంతో పిల్లలు, పెద్దలను ఆకట్టుకు నే ఈ జీవులు ప్రకృతి వ్యవస్థలో కూడా కీలక పాత్ర పోషిస్తాయి. అయితే నివాస ప్రాంతాల నష్టం, వేట, నిర్లక్ష్య సంరక్షణ వంటి కారణాల వల్ల అనేక ప్రాంతాల్లో కుందేళ్ల మనుగడ సవాళ్లను ఎదుర్కొంటోంది.కుందేళ్లు ప్రకృతిలో ఆహార గొలుసులో ముఖ్యమైన భాగంగా ఉంటాయి. అనేక మాంసాహార జంతువులకు ఇవి ఆహారంగా ఉపయోగపడతాయి. అలాగే గడ్డి, చిన్న మొక్కలను ఆహారంగా తీసుకోవడం ద్వారా వృక్ష సంపద సమతుల్యతకు కూడా తోడ్పడతాయి. ప్రకృతిలో ప్రతి జీవి ఒక ప్రత్యేక పాత్ర పోషించినట్లే కుందేళ్లు కూడా పర్యావరణ సమతుల్యతను కాపాడడంలో తమ వంతు బాధ్యతను నిర్వర్తిస్తాయి. అందుకే వాటి సంరక్షణ కేవలం ఒక జంతువును కాపాడటం మాత్రమే కాకుండా మొత్తం జీవవ్యవస్థను రక్షించడం కూడా అవుతుంది. ప్రపంచంలోని అనేక దేశాల్లో కుందేళ్లను పెంపుడు జంతువులుగా పెంచుతున్నారు. అయితే వాటిని పెంచడం అంటే కేవలం ఆహారం పెట్టడం మాత్రమే కాదు. సరైన నివాసం, పరిశుభ్రమైన వాతావరణం, ఆరోగ్య సంరక్షణ, తగిన ఆహారం అందించడం కూడా అవసరం. చాలామంది సరైన అవగాహన లేకుండా కుందేళ్లను కొనుగోలు చేసి తరువాత వాటి సంరక్షణను నిర్లక్ష్యం చేస్తుంటారు. దీంతో అనేక కుందేళ్లు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటూ బాధపడుతున్నాయి. ఈ పరిస్థితిని మార్చేందుకు అవగాహన కార్యక్రమాలు అవసరమవుతున్నాయి.కుందేళ్ల ఆరోగ్యానికి పచ్చి గడ్డి, ఆకుకూరలు, తగిన పోషకాహారం ఎంతో ముఖ్యమైనవి. పరిశుభ్రమైన తాగునీరు అందుబాటులో ఉండాలి. అలాగే వాటికి తగినంత కదలిక అవసరం. చిన్న బోనుల్లో ఎక్కువ కాలం బంధించి ఉంచడం వల్ల వాటి ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుంది. అందుకే కుందేళ్లను పెంచేవారు వాటి సహజ స్వభావాన్ని దృష్టిలో ఉంచుకుని సంరక్షణ చర్యలు తీసుకోవాలని జంతు సంక్షేమ నిపుణులు సూచిస్తున్నారు. పట్టణీకరణ వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో కుందేళ్ల సహజ నివాస ప్రాంతాలు క్రమంగా తగ్గుతున్నాయి. అడవులు, గడ్డి మైదానాలు, పొదల ప్రాంతాలు నశించడం వల్ల అనేక అడవి కుందేళ్ల జీవనం ప్రమాదంలో పడుతోంది. వ్యవసాయ భూముల విస్తరణ, నిర్మాణ కార్యకలాపాలు, రహదారుల నిర్మాణం వంటి కారణాలు కూడా వాటి నివాసాలను ప్రభావితం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో సహజ ఆవాసాల పరిరక్షణ అత్యవసరంగా మారింది.కుందేళ్లపై పిల్లలకు ప్రత్యేకమైన అభిమానం ఉంటుంది. ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని చిన్నప్పటి నుంచే జంతు ప్రేమ, ప్రకృతి సంరక్షణ, జీవరాశుల పట్ల కరుణ వంటి విలువలను పిల్లల్లో పెంపొందించవచ్చు. విద్యాసంస్థలు, జంతుప్రదర్శ నశాలలు, ప్రకృతి క్లబ్బులు ఈ దిశగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చు. భవిష్యత్ తరాల్లో ప్రకృతి పట్ల బాధ్యతాయుత దృక్పథాన్ని పెంచడం ఎంతో అవసరం. ప్రపంచవ్యాప్తంగా అనేక జంతు సంక్షేమ సంస్థలు కుందేళ్ల రక్షణ కోసం పనిచేస్తున్నాయి. నిరాశ్రయ కుందేళ్లకు ఆశ్రయం కల్పించడం, వైద్య సేవలు అందించడం, దత్తత కార్యక్రమాలు నిర్వహించడం వంటి చర్యలు చేపడుతున్నాయి. పెంపుడు జంతువులను బాధ్యతతో చూసుకోవాలని ప్రజలకు సూచిస్తున్నాయి. ఈ కార్యక్రమాలు కుందేళ్ల సంక్షేమానికి ఎంతో దోహదపడుతున్నాయి. సామాజిక మాధ్యమాల ప్రభావంతో కుందేళ్లను పెంపుడు జంతువులుగా స్వీకరించే వారి సంఖ్య పెరుగుతోంది. అయితే



వాటి సంరక్షణకు అవసరమైన సమయం, ఖర్చు, బాధ్యతలను అర్థం చేసుకున్న తర్వాతే నిర్ణయం తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఒక జీవిని పెంచడం అంటే దాని జీవితకాలం మొత్తం దాని అవసరాలను తీర్చే బాధ్యతను స్వీకరించడం అని గుర్తుంచుకోవాలి.జీవ వైవిధ్య పరిరక్షణలో చిన్న జీవుల పాత్రను తరచుగా విస్మరిస్తుంటాం. కానీ ప్రకృతిలో ప్రతి జీవి విలువైనదే. కుందేళ్లు కూడా ఆ విలువైన జీవరాశుల్లో ఒకటి. వాటి సంరక్షణ ద్వారా ప్రకృతి సమతుల్యతను కాపాడటమే కాకుండా మానవత్వానికి సంబంధించిన విలువలను కూడా పరిరక్షించవచ్చు. జీవుల పట్ల కరుణ, బాధ్యత, ప్రేమ వంటి భావనలు సమాజాన్ని మరింత మానవీయంగా మారుస్తాయి. అంతర్జాతీయ కుందేళ్ల దినం కుందేళ్ల సంక్షేమం, జీవ వైవిధ్య పరిరక్షణ, పెంపుడు జంతువుల పట్ల బాధ్యత వంటి అంశాలను గుర్తు చేసే ముఖ్యమైన సందర్భం. ప్రకృతిలో ప్రతి జీవికి జీవించే హక్కు ఉందనే సందేశాన్ని ఈ దినం ప్రపంచానికి అందిస్తోంది. కుందేళ్లను సంరక్షించడం ద్వారా మనం కేవలం ఒక చిన్న జీవిని కాపాడటం కాదు, ప్రకృతి సంపదను, జీవ వైవిధ్యాన్ని, భవిష్యత్ తరాల కోసం భద్రపరుస్తున్నామనే విషయాన్ని గుర్తుంచుకోవాలి.

బంగాళాఖాతంలో అల్పపీడనం

బాపట్ల జిల్లా యంత్రాంగం హై అలర్ట్

ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సూచన

బాపట్ల రాజధాని వాయిస్ పశ్చిమ మధ్య వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన లోతైన అల్పపీడనం ప్రభావంతో ఉత్తర ఆంధ్రప్రదేశ్, దక్షిణ ఒడిశా తీరాల వెంబడి వాతావరణం మారిపోయింది. దీని ప్రభావంతో బాపట్ల జిల్లాలో ఇప్పటికే వర్షాలు కురుస్తుండగా, గురువారం తేలికపాటి వర్షాలతో పాటు బలమైన గాలులు వీచే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ బులెటిన్ విడుదల చేసింది. ఈ నేపథ్యంలో జిల్లా యంత్రాంగాన్ని కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అప్రమత్తం చేశారు. ప్రజలు ఎప్పటికప్పుడు జాగ్రత్తలు వహించాలని కోరారు. తీర ప్రాంతాలు, వాగుల వైపు వెళ్లవద్దుబలమైన గాలులు వీచే సమయంలో ప్రాణాపాయం పొంచి ఉండే అవకాశం ఉన్నందున చెట్లు, విద్యుత్ స్తంభాలు, పాత లేదా బలహీనమైన ఇళ్లు, మిద్దెల కింద ఎవరూ ఆశ్రయం పొందవద్దని కలెక్టర్ సూచించారు. సముద్ర తీర ప్రాంతాలు, వాగులు, వంకలు, చెరువులు మరియు లోతట్టు ప్రాంతాల వైపు వెళ్లడం సురక్షితం కాదని హెచ్చరించారు. రైతులు తమ పంటలు, వ్యవసాయ పరికరాల భద్రత విషయంలో వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు విధిగా పాటించాలని కోరారు. అత్యవసర సహాయానికి టోల్ ఫ్రీ నెంబర్ప్రకృతి విపత్తు సమయంలో అత్యవసర సహాయం అవసరమైన వారు బాపట్ల జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కంట్రోల్ రూమ్ నంబర్ 08643 220226 కు ఫోన్ చేసి సమాచారం అందించాలని అధికారులు తెలిపారు. అలాగే డివిజన్



స్థాయిలో ఆర్డీఓ, మండల స్థాయిలో తహశీల్దార్, గ్రామ స్థాయిలో పంచాయతీ కార్యదర్శి తక్షణ సహాయం కోసం అందుబాటులో ఉంటారని స్పష్టం చేశారు.సోషల్ మీడియాలో వచ్చే వదంతులను ప్రజలు దయచేసి నమ్మవద్దని, వాతావరణ శా జిల్లా యంత్రాంగం అధికారికంగా జారీ చేసే సమాచారాన్ని మాత్రమే అనుసరించాలని కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

ఆయుష్ వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

నూజెండ్ల రాజధాని వాయిస్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మ కంగా నిర్వహిస్తున్న ఆయుష్ వైద్య సౌకర్యాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ములకలూరు ఆయుష్ వైద్యాధికారి మహదేవ్ అన్నారు. మండలంలోని ముతరాసుపాలెం గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించి అవసరమైన వారికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ములకలూరు ఆయుష్ వైద్యశాలలో అన్ని రకాల వ్యాధులకు మందులు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. ములకలూరు ఆయుష్ వైద్యశాలలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఓపి చూడ పడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయుష్ సిబ్బంది గంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.



భారత్--రష్యా ఆర్థిక బంధాలకు కొత్త ఊపు

- ఢిల్లీలో ఇన్నోప్రోమ్ కార్యక్రమంలో పాల్గొన్న మోదీ, పుతిన్
- ఇరు దేశాల కంపెనీలకు ఒకే వేదిక
- వ్యాపార భాగస్వామ్యాల విస్తరణకు ప్రాధాన్యం

న్యూఢిల్లీ, రాజధాని వాయిస్ : భారత్--రష్యా మధ్య ఆర్థిక భాగస్వామ్యం మరింత బలోపేతం అవుతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఢిల్లీలో నిర్వహించిన 'ఇన్నోప్రోమ్' కార్యక్రమంలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో కలిసి పాల్గొన్న ఆయన, ఇరు దేశాల వ్యాపార సంబంధాలు కొత్త దశలోకి ప్రవేశిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారత్, రష్యాలకు చెందిన అనేక ప్రముఖ సంస్థలు పాల్గొని పెట్టుబడులు, పరిశ్రమలు, సాంకేతిక సహకార అవకాశాలపై చర్చించాయి. ఇన్నోప్రోమ్ వేదిక ఇరు దేశాల వ్యాపార వర్గాలను ఒకే చోటకు తీసుకువచ్చిందని మోదీ పేర్కొన్నారు. పరిశ్రమలు, తయారీ రంగం, సాంకేతికత, మౌలిక వసతులు, ఇంధన రంగాల్లో భాగస్వామ్యాన్ని మరింత విస్తరించేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని అన్నారు. భారత్--రష్యా మధ్య వ్యాపార సంబంధాలు కేవలం వాణిజ్యానికి మాత్రమే పరిమితం కాకుండా వ్యూహాత్మక భాగస్వామ్యంగా అభివృద్ధి చెందుతున్నాయని వివరించారు.రష్యాతో భారతదేశానికి ఉన్న సుదీర్ఘ స్నేహబంధం ఆర్థిక రంగంలోనూ ప్రతిఫలిస్తోందని ఆయన తెలిపారు. పరస్పర పెట్టుబడులు, సంయుక్త పరిశ్రమలు, సాంకేతిక మార్పిడి ద్వారా ఇరు దేశాలు లాభపడుతున్నాయని పేర్కొన్నారు. గ్లోబల్ ఆర్థిక పరిస్థితుల్లో సవాళ్లు ఉన్నప్పటికీ, భారత్--రష్యా సహకారం స్థిరంగా కొనసాగుతోందని అభిప్రాయపడ్డారు. ఇరు దేశాల మధ్య పెరుగుతున్న వ్యాపార అనుసంధానం ప్రపంచ మార్కెట్లలో కొత్త అవకాశాలను తెరుస్తోందని పరిశ్రమల ప్రతినిధులు భావిస్తున్నారు. ముఖ్యం గా తయారీ, రక్షణ, ఫార్మా, ఇంధన, మౌలిక వసతుల రంగాల్లో మరిన్ని పెట్టుబడులకు అవకాశాలు ఉన్నాయని పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ఇన్నోప్రోమ్ వంటి వేదికలు వ్యాపార భాగస్వామ్యాలకు కీలకంగా మారుతున్నాయి. రష్యా అధ్యక్షుడు పుతిన్ కూడా భారత్‌తో ఆర్థిక సహకారాన్ని మరింత విస్తరించాలనే ఆకాంక్ష వ్యక్తం చేసినట్లు సమాచారం. ఇరు దేశాల



కంపెనీలు పరస్పర పెట్టుబడులు పెంచుకో వడం ద్వారా దీర్ఘకాలిక అభివృద్ధికి తోడ్పడతా యని ఆయన అభిప్రాయపడ్డారు. వ్యాపార, పారిశ్రామిక రంగాల్లో కొత్త అవకాశాలను అన్వేషిం చేందుకు ఉభయ దేశాలు కట్టుబడి ఉన్నాయని తెలిపారు. బ్రిక్స్ సదస్సు సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమం భారత్--రష్యా సంబంధాలకు మరింత బలం చేకూర్చే అవకాశముందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. వ్యాపార, పారిశ్రామిక, సాంకేతిక రంగాల్లో సహకారం పెరగడం ద్వారా ఇరు దేశాల ఆర్థిక వ్యవస్థలకు ప్రయోజనం చేకూరనుందని, భవిష్యత్తులో ద్వైపాక్షిక వాణిజ్యం మరింత విస్తరించే అవకాశాలు ఉన్నాయని పేర్కొంటున్నారు.

అల్పపీడన ప్రభావంతో ఏపీలో వర్షాలు: కంట్రోల్ రూమ్‌ల ఏర్పాటుకు హోంమంత్రి అనిత ఆదేశం

అమరావతి, రాజధాని వాయిస్ :బంగాళా ఖాతంలో దక్షిణ ఒడిశా – ఉత్తరాంధ్ర తీర ప్రాంతాల వద్ద అల్పపీ డనం కేంద్రీకృత మవ్వడంతో ప్రభుత్వం పూర్తి స్థాయిలో అప్రమత్తమైంది. రానున్న మూడు రోజుల పాటు ఉత్తరా ంధ్రలో మోస్తరు నుంచి భారీ వర్షాలు, దక్షిణ కోస్తాలో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. తీరం వెంబడి గంటకు 50 నుండి 70 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నందున మత్స్యకారులు ఎవరూ వేటకు వెళ్లరాదని హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి అనిత స్పష్టం చేశారు. ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా వర్ష ప్రభావిత జిల్లాల్లో కంట్రోల్ రూమ్‌లను తక్షణమే ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అల్పపీడన పరిస్థితిపై ఎప్పటి ఎప్పటికప్పుడు సందే శాలు పంపాలని అధికారులకు సూచించారు.అత్యవసర సహాయం కోసం విపత్తుల నిర్వహణ సంస్థ కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్లు 112, 1070, 1800 425 0101 అందుబాటులో ఉంచామని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని హోంమంత్రి విజ్ఞప్తి చేశారు.



పర్యావరణ పరిరక్షణతోనే తీర ప్రాంతాల భద్రత : కొణిదల నాగబాబు

- సూర్యలంక తీరంలో గ్రీన్ బెల్ట్, సఫారీ అభివృద్ధి ప్రణాళికలు
- బోటులో ప్రయాణించి మడ అడవుల పరిశీలన
- కలెక్టర్, ఎమ్మెల్యేతో కలిసి మొక్కలు నాటిన ఏపీ గ్రీన్ సొసైటీ చైర్మన్



బాపట్ల, రాజధాని వాయిస్ పర్యావరణ పరిరక్షణ, సూర్యలంక బీచ్ మరియు సఫారీ అభివృద్ధి ప్రణాళికల్లో భాగంగా తీరప్రాంతాల్లో విరివిగా మొక్కలు నాటాలని ఏపీ గ్రీన్ సొసైటీ కార్యనిర్వాహక కమిటీ చైర్మన్ కొణిదల నాగేంద్రరావు (నాగబాబు) పిలుపునిచ్చారు. గురువారం బాపట్ల మండలంలోని సూర్యలంక అటవీశాఖ నగర వనంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ చలపతిరావు, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మలతో కలిసి ఆయన మొక్కలు నాటారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. తీర ప్రాంత సహజ వనరులపై అధికారులు రూపొందించిన నివేదికను ఆయన పరిశీలించారు.అనంతరం సూర్యలంక నగర వనం నుంచి పొగురు దిబ్బ వరకు అధికారులు, ప్రజాప్రతినిధుల తో కలిసి నాగబాబు బోటులో ప్రయాణించారు. ఈ సందర్భంగా తీరంలోని మడ అడవులను పరిశీలించి, పొగురు దిబ్బ వద్ద తాటి విత్తనాలను నాటారు. విద్యార్థులతో ఆత్మీయంగా ముచ్చటించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీర ప్రాంతాలలో గ్రీన్ వాల్, గ్రీన్ బెల్ట్ నిర్మాణ పనులను పరిశీలిం చేందుకే బాపట్లకు వచ్చినట్లు తెలిపారు. వరదలు, సునామీ వంటి ప్రకృతి విపత్తుల నుంచి ప్రజలను కాపాడటంలో మడ అడవులు, తాటి చెట్లు, జీడి మామిడి తోటలు రక్షణ కవచంలా నిలుస్తాయన్నారు. బాపట్ల జిల్లాలో ఆలివ్ రిడ్లే తాబేళ్ల సంరక్షణ కేంద్రాలు విజయవంతంగా నిర్వహించడంపై ఆయన అభినందనలు తెలిపారు .పర్యాటక, పర్యావరణ కేంద్రంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తీర ప్రాంత వన సంరక్షణకు, సూర్యలంక బీచ్ అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని నాగబాబు వెల్లడించారు. బాపట్ల జిల్లా సహజ వనరులతో కూడిన ప్రాంతమని, భవిష్యత్తులో ఇది ప్రముఖ పర్యాటక, పర్యావరణ పరిరక్షణ కేంద్రంగా తీర్చిదిద్దబడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించిందని, సూర్యలంక బీచ్ అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను వివరించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ ఏ.హరి కుమార్, జిల్లా అటవీ శాఖ అధికారిని సౌజన్య జాస్తి, అటవీ శాఖ అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

సూర్యలంక బీచ్ వద్ద విస్తృతంగా తాటి విత్తనాలు నాటే కార్యక్రమం

హాజరైన ఏపీ గ్రీన్ సొసైటీ చైర్మన్ నాగబాబు, ఎమ్మెల్యే నరేంద్ర వర్మ, కలెక్టర్ వినోద్ కుమార్



బాపట్ల, రాజధాని వాయిస్ పర్యావరణ పరిరక్షణ, తీర ప్రాంత రక్షణే ధ్యేయంగా అటవీశాఖ ఆధ్వర్యంలో బాపట్ల మండలం సూర్యల ంక బీచ్ పొగురు దిబ్బ వద్ద గురువారం భారీగా తాటి విత్తనాలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గ్రీన్ సొసైటీ కార్యనిర్వాహక కమిటీ చైర్మన్ కొణిదల నాగేంద్రరావు (నాగబాబు) ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్‌లతో కలిసి ఆయన బీచ్ దిబ్బల పరిసరాల్లో స్వయంగా తాటి విత్తనాలు నాటారు. తీర ప్రాంతాలలో నేల కోతను అరికట్టడానికి, తుపాన్ల తీవ్రతను తగ్గించడా నికి తాటి చెట్లు సహజ రక్షణ గోడగా ఉపయో గపడతాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బాపట్ల ఆర్డీవో ఏ. హరి కుమార్, జిల్లా అటవీ శాఖ అధికారులు, కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తీరప్రాంతాన్ని హరితమ యంగా మార్చేందుకు అధికారులు, ప్రజలు సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు.

టీడీపీ శ్రేణులకు ప్రత్యేక గుర్తింపు

గుంటూరు, రాజధాని వాయిస్ : గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ఇంటింటికి కూటమి ప్రభుత్వం కార్యక్రమాన్ని 100 శాతం పూర్తి చేసిన తెలుగుదేశం పార్టీ శ్రేణులకు ప్రత్యేక గుర్తింపునిస్తూ వెలిగొండ ప్రాజెక్టు, శ్రీశైలం పర్యటనను నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. శుక్రవారం నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమంలో ఆమె ప్రజల నుంచి వినతులు స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు చిరువ్యాపారులకు జీవనోపాధి కోసం మూడు తోపుడు బండ్లను అందజేశారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలతో నిర్వహి ంచిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఎన్టీఆర్ భరోసా కొత్త పెన్షన్ల నమోదు ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో ప్రతి డివిజన్‌లో ఇంటింటికి వెళ్లి అర్హులైన పేదలను గుర్తించి దరఖాస్తులు చేసుకునేలా సహకరించాలని పార్టీ శ్రేణులకు సూచిం చారు.ఇటీవల నిర్వహించిన "ఇంటింటికి కూటమి ప్రభుత్వం -- సంక్షేమ విజయాలు" కార్యక్రమాన్ని విజయవంతం గా పూర్తి చేసిన బూత్ కన్వీనర్లు, బూత్ ఇన్‌చార్జీలు, క్లస్టర్ ఇన్‌చా ర్జీలు, పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను చేరవేయడంలో వారు చూపిన అంకితభావం ప్రశంసనీయమని పేర్కొన్నారు. పార్టీ శ్రేణుల కృషికి గుర్తింపుగా సెప్టెంబర్ 13న ప్రత్యేక పర్యటన ఏర్పాటు చేస్తున్నట్లు గళ్ళా మాధవి వెల్లడించారు. డోర్ టు డోర్ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో నిర్వహించిన నాయకులు, కార్యకర్తలు ఈ పర్యటనలో వెలిగొండ ప్రాజెక్టును సందర్శించడంతో



పాటు శ్రీశైలం శ్రీ మల్లికార్జున స్వామివారిని దర్శించుకునే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు.వెలిగొండ ప్రాజెక్టు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టికి ప్రతీకగా నిలిచిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాష్ట్ర వ్యవసాయాభివృద్ధికి, లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించడంలో ఈ ప్రాజెక్టు కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ప్రాజెక్టు ప్రాముఖ్యతను పార్టీ కార్యకర్తలు ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు ఈ పర్యటనను ఏర్పాటు చేసినట్లు వివరించారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లేందుకు పార్టీ శ్రేణులు చురుకుగా పనిచేయాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి జన్మదినం సందర్భంగా కీ చైన్ల పంపిణీ

నరసరావుపేట, రాజధాని వాయిస్ పల్నాడు జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా నరసరా వుపేట 31వ వార్డులో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 31వ వార్డు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూనిశెట్టి హనుమంతరావు ఆధ్వర్యంలో డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివా సరెడ్డి ఫోటోలతో కూడిన కీ చైన్లను తయారు చేసి, వాటిని గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కరీముల్లా, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ నిడమానూరు సురేంద్ర, పలువురు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పీజీఆర్ఎస్‌కు 162 అర్జీలు.. పెండింగ్ లేకుండా పరిష్కరించాలి

అర్జీదారులు సంతృప్తి చెందేలా సమస్యలకు నాణ్యమైన పరిష్కారం చూపాలి
బాపట్ల జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్





బాపట్ల, రాజధాని వాయిస్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో ప్రజలు అందజేసే అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వి. అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వివిధ మండలాల నుంచి వచ్చిన అర్జీదారుల సమస్యలను కలెక్టర్ స్వయంగా విని అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పీజీఆర్ఎస్‌లో వచ్చిన సమస్యలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు. చుండూరు, భట్టిప్రోలు మండలాల్లో పీజీఆర్ఎస్ ద్వారా అందిన అర్జీలను పరిష్కరించకపోవడానికి గల కారణాలను సంబంధిత తహశీల్దార్లు, ఎంపీడీవోలను ప్రశ్నించారు. యద్దనపూడి మండలంలో గత సోమవారం అర్జీలను ఎందుకు రిజిస్ట్రేషన్ చేయలేదని అధికారులను ఆరా తీశారు.ప్రతి సోమవారం మండల కార్యాలయాల్లో నిర్వహించే పీజీఆర్ఎస్‌లో ప్రజలు అందజేసే ప్రతి అర్జీని తప్పనిసరిగా రిజిస్టర్ చేసి, సంబంధిత అధికారుల ద్వారా పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీదారులతో అధికారులు నేరుగా మాట్లాడి సమస్య స్వరూపాన్ని తెలుసుకుని, ప్రజలు సంతృప్తి చెందేలా పరిష్కారం చూపాలని సూచించారు.సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి 162 మంది అర్జీదారులు హాజరై తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అర్జీదారులతో కలెక్టర్ స్వయంగా మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. సమస్యలను పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు.మెప్మా పీడీ ఆనంద్ సత్యపాల్‌కు సత్కారంగత వారంలో పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారంలో ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించిన మెప్మా పీడీ ఆనంద్ సత్యపాల్‌ను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, ఇన్‌చార్జి డీఆర్ఓ ఘనంగా సత్కరించారు. శాలువా కప్పి, జ్ఞాపిక అందజేసి అభినందించారు.పీజీఆర్ఎస్‌లో వచ్చిన ప్రతి అర్జీని నిశితంగా పరిశీలించిన అనంతరం నాణ్యతతో పరిష్కరిస్తున్నామని పీడీ ఆనంద్ సత్యపాల్ కలెక్టర్‌కు వివరించారు. పరిష్కార ప్రక్రియలో నాణ్యత ప్రమాణాలు పాటించడం వల్లే ఈ గుర్తింపు లభించిందని, అధికారులు, సిబ్బంది సహకారంతోనే ఇది సాధ్యమైందని తెలిపారు.కార్యక్రమంలో ఇన్‌చార్జి డీఆర్ఓ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లవన్న, డీఎంహెచ్ఓ డాక్టర్ ఎస్. విజయమ్మ, డీపీఓ ఎల్. ప్రభాకర్ రావు, సీపీఓ ఏఎస్. రాజు, వివిధ శాఖల పీడీలు, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రథమ చికిత్స.. ప్రాణాలను కాపాడే తొలి అడుగు

- అత్యవసర పరిస్థితుల్లో అమూల్యమైన సహాయం
- ప్రతి ఒక్కరికీ ఫస్ట్ ఎయిడ్‌పై అవగాహన అవసరం
- ప్రాణరక్షణలో కీలక పాత్ర పోషించే తొలి స్పందన

ప్రపంచ ప్రథమ చికిత్స దినోత్సవం ప్రతి సంవత్సరం సెప్టెంబర్ నెల రెండో శనివారం నిర్వహించబడుతుంది. ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశం అత్యవసర పరిస్థితుల్లో ప్రథమ చికిత్స ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేయడం. రోడ్డు ప్రమాదాలు, గుండెపోటులు, కాలిన గాయాలు, విద్యుత్ షాక్‌లు, పాము కాట్లు, ప్రకృతి వైపరీత్యాలు వంటి అనేక సందర్భాల్లో వైద్యులు చేరుకునేలోపు అందించే తొలి సహాయమే ప్రథమ చికిత్స. ఈ చిన్న సహాయం చాలాసార్లు ఒక మనిషి ప్రాణాలను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తుంది. అందుకే ప్రపంచవ్యాప్తంగా రెడ్‌క్రాస్, రెడ్ క్రెసెంట్ సంస్థలు, ఆరోగ్య సంస్థలు ఈ రోజును పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల్లో అవగాహన పెంచుతున్నాయి.ప్రథమ చికిత్స అనేది పూర్తి వైద్యం కాదు. ఇది వైద్య సేవలు అందే వరకు బాధితుడి పరిస్థితి మరింత విషమించకుండా చూసే తాత్కాలిక సహాయం. ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి రక్తస్రావం ఎక్కువైతే దాన్ని నియంత్రించడం, స్పృహ తప్పిన వ్యక్తికి శ్వాస అందేలా చూడడం, కాలిన గాయాలకు తక్షణ చర్యలు తీసుకోవడం వంటి పనులు ఇందులో భాగం. సరైన సమయంలో అందించిన ఫస్ట్ ఎయిడ్ వల్ల బాధితుడి ప్రాణాలు నిలబడటమే కాకుండా, శాశ్వత వైకల్యాలు వచ్చే ప్రమాదం కూడా తగ్గుతుంది. అందువల్ల దీనిని ప్రాణరక్షణలో తొలి రక్షణ కవచంగా పేర్కొంటారు. ప్రపంచ ఆరోగ్య నిపుణుల అంచనాల ప్రకారం ప్రతి ఏడాది లక్షలాది మంది ప్రమాదాల కారణంగా మరణిస్తున్నారు. అయితే వీరిలో గణనీయమైన సంఖ్యలో ఉన్నవారిని సరైన ప్రథమ చికిత్స ద్వారా రక్షించవచ్చని పరిశోధనలు చెబుతున్నాయి. ప్రమాదం జరిగిన వెంటనే చుట్టుపక్కల ఉన్నవారు స్పందించి అవసరమైన సహాయం అందిస్తే బంగారు గంటగా పిలిచే తొలి గంటలో ప్రాణాలను కాపాడే అవకాశాలు బాగా పెరుగుతాయి. ఈ నేపథ్యంలో ఫస్ట్ ఎయిడ్‌పై ప్రతి పౌరుడికి కనీస అవగాహన ఉండటం సమాజానికి ఎంతో ఉపయోగకరమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. గుండెపోటు వచ్చిన వ్యక్తులకు సీపీఆర్ (కార్డియో పల్మనరీ రిసుసిటేషన్) అందించడం ప్రస్తుతం అత్యంత ముఖ్యమైన ప్రథమ చికిత్సా నైపుణ్యంగా గుర్తించబడుతోంది. గుండె స్పందన ఆగిపోయిన తర్వాత కొన్ని నిమిషాల లోపే సీపీఆర్ చేయగలిగితే బాధితుడు తిరిగి కోలుకునే అవకాశాలు గణనీయంగా పెరుగుతాయి. అభివృద్ధి చెందిన అనేక దేశాల్లో పాఠశాల స్థాయి నుంచే సీపీఆర్ శిక్షణను అందిస్తున్నారు. మన దేశంలో కూడా ఈ శిక్షణను మరింత విస్తృత స్థాయిలో అందించాల్సిన అవసరం ఉందని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్న భారతదేశంలో ప్రథమ చికిత్సకు మరింత ప్రాధాన్యం ఏర్పడింది. ప్రమాదం జరిగిన వెంటనే ప్రజలు ఎలా స్పందించాలి, గాయపడిన వారిని ఎలా కదిలించాలి, రక్తస్రావాన్ని ఎలా నియ ంత్రించాలి, అంబులెన్స్ వచ్చే వరకు ఏం చేయాలి వంటి అంశాలపై అవగాహన ఉంటే అనేక ప్రాణాలను రక్షించవచ్చు. చాలా సందర్భాల్లో సరైన సమాచారం లేకపోవడం వల్ల లేదా భయంతో ముందుకు రాకపోవడం వల్ల బాధితులు మరింత ప్రమాదంలో పడుతున్నారు. ఈ పరిస్థితిని మార్చడానికి విస్తృత ప్రచారం అవసరమవుతోంది. పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాలు, పరిశ్రమలు, ప్రభుత్వ సంస్థల్లో ఫస్ట్ ఎయిడ్ శిక్షణ తప్పనిసరి చేయాలనే డిమాండ్ కూడా



పెరుగుతోంది. విద్యార్థులు చిన్న వయస్సు నుంచే ఈ నైపుణ్యాలను నేర్చుకుంటే భవిష్యత్తులో సమాజానికి ఎంతో ఉపయోగపడతారు. అనేక విద్యాసంస్థలు ఇప్పటికే రెడ్‌క్రాస్ సహకారంతో శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. ఉద్యోగులు కూడా కార్యాల యాల్లో అత్యవసర పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేందుకు ఈ శిక్షణను పొందుతున్నారు. ప్రతి ఇంట్లో ఒక ప్రామాణిక ఫస్ట్ ఎయిడ్ కిట్ ఉండటం ఎంతో అవసరం. బ్యాండేజీలు, కాటన్, యాంటీసెప్టిక్ ద్రావణాలు, గాజ్ ప్యాడ్లు, మెడికల్ టేప్, కత్తెర, థర్మామీటర్ వంటి వస్తువులు అందులో ఉండాలి. అలాగే వాటిని ఎలా ఉపయోగించాలో కుటుంబ సభ్యులకు తెలుసుండాలి. చిన్న గాయాలు, కాలిన గాయాలు, కోతలు వంటి సందర్భాల్లో ఈ కిట్ ఎంతో ఉపయోగపడుతుంది. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించడానికి ఇది సహాయపడుతుంది. సాంకేతికత అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ప్రథమ చికిత్స శిక్షణ కూడా కొత్త రూపంలో అందుబాటులోకి వస్తోంది. మొబైల్ యాప్‌లు, వీడియోలు, ఆన్‌లైన్ కోర్సులు, వర్చువల్ శిక్షణ కార్యక్రమాల ద్వారా ప్రజలు ఇంట్లో నుంచే ఫస్ట్ ఎయిడ్ నైపుణ్యాలను నేర్చుకుంటున్నారు. ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు కూడా డిజిటల్ వేదికలను వినియోగించి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఈ జ్ఞానం వేగంగా విస్తరిస్తోంది. ప్రకృతి వైపరీత్యాలు, వరదలు, భూకంపాలు, అగ్నిప్రమాదాలు వంటి విపత్తుల సమయంలో ప్రథమ చికిత్స అత్యంత కీలకంగా మారుతుంది. సహాయక బృందాలు చేరుకునేలోపు స్థానిక ప్రజలే బాధితులకు తొలి సహాయం అందించాల్సి ఉంటుంది. ఈ సందర్భాల్లో ప్రథమ చికిత్సపై అవగాహన ఉన్న వ్యక్తులు అనేక ప్రాణాలను కాపాడగలుగుతారు. అందువ ల్ల విపత్తు నిర్వహణ కార్యక్రమాల్లో కూడా ఫస్ట్ ఎయిడ్ శిక్షణకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారు. ప్రపంచ ప్రథమ చికిత్స దినోత్సవం మనందరికీ ఒక ముఖ్యమైన సందేశాన్ని అందిస్తోంది. ప్రమాదం ఎప్పుడు ఎవరికి ఎదురవుతుందో తెలియదు. అయితే సరైన సమయంలో సరైన సహాయం అందించే సామర్థ్యం ప్రతి ఒక్కరిలో ఉంటే అనేక కుటుంబాలు విషాదాల నుంచి బయటపడగలవు. ప్రథమ చికిత్స అనేది కేవలం ఒక నైపుణ్యం మాత్రమే కాదు, మానవత్వానికి ప్రతీక కూడా. ప్రతి పౌరుడు ఫస్ట్ ఎయిడ్‌పై అవగాహన పెంచుకుని అవసరమైన శిక్షణ పొందడం ద్వారా మరింత సురక్షితమైన, బాధ్యతాయుతమైన సమాజ నిర్మాణానికి తోడ్పడవచ్చు.

ఆర్‌బీఎస్‌కే 2.0లో 1.04 లక్షల మంది చిన్నారులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు



బాపట్ల,రాజధాని వాయిస్ జిల్లాలో రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం (ఆర్‌బీఎస్‌కే 2.0)ను ప్రతిష్టాత్మకంగా అమలు చేసేందుకు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసింది. ఇందులో భాగంగా జిల్లావ్యాప్తంగా 1,04,031 మంది చిన్నారులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించేం దుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.ఈ కార్యక్రమానికి సంబంధించిన ఐఈసీ మెటీరియల్‌ను జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐఏఎస్ ఆవిష్కరించారు.జిల్లాలోని 51 ప్రాథమిక, పట్టణ ఆరోగ్య కేంద్రాలు, 380 ఆరోగ్య ఉప కేంద్రాల పరిధిలో చిన్నారులకు ఇంటింటా సర్వే నిర్వహించనున్నారు. గతంలో ఆర్‌బీఎస్‌కేలో 38 రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించగా, ఆర్‌బీఎస్‌కే 2.0లో అదనంగా 8 పరీక్షలను చేర్చి మొత్తం 46 రకాల పరీక్షలను ఉచితంగా నిర్వహించను న్నారు.జిల్లాలోని 1,552 అంగన్‌వాడీ కేంద్రాల్లో 34,879 మంది పిల్లలతో పాటు అంగన్‌వాడీల్లో నమోదు కాని చిన్నారులకు రెండు విడతల్లో ఆరోగ్య పరీక్షలు నిర్వహించనున్నారు. మొదటి విడత జూలై 15 నుంచి డిసెంబర్ 15 వరకు, రెండో విడత డిసెంబర్ 16 నుంచి 2027 జూన్ 15 వరకు కొనసాగనుంది.అదేవిధంగా జిల్లాలోని 1,149 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో చదువుతున్న 65,952 మంది విద్యార్థులకు కూడా ఆరోగ్య పరీక్షలు నిర్వహించనున్నారు. ఎలాంటి విద్యార్థి, విద్యార్థిని ఆరోగ్య పరీక్షలకు దూరం కాకుండా ఐసీడీఎస్, జిల్లా విద్యాశాఖ అధికారుల సమన్వయంతో కార్యాచరణ రూపొందించారు.ఆరోగ్య పరీక్షల్లో సమస్యలు ఉన్నట్లు గుర్తించిన విద్యార్థులను డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ (డీఈఐసీ)కు పంపించి అవసరమైన చికిత్స అందించనున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్. విజయమ్మ, జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ పద్మావతి, ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ ప్రవీణ్, ఆర్‌బీఎస్‌కే, ఎన్‌సీడీ జిల్లా కార్యక్రమ అధికారి డాక్టర్ కె. లలిత రాజేశ్వరి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ బి. మౌనిక, ఎన్‌హెచ్‌ఎం జిల్లా ప్రోగ్రాం మేనేజింగ్ ఆఫీసర్ డాక్టర్ మనోజ్ ప్రద్యుత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

15 రోజుల్లో గార్బేజ్ పాయింట్లు మాయం కావాలి

గుంటూరు, రాజధాని వాయిస్ : రానున్న 15 రోజుల్లో నగరంలో ఎక్కడా గార్బేజ్ పాయింట్లు కనబడకూడదని, రోడ్ల పై చెత్త వేసే వారిని గుర్తించి వారికి అపరాధ రుసుము విధించాలని నగర కమిషనర్ కె. మయూర్ అశోక్ శానిటరీ శానిటరీ ఇన్స్పెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో శానిటరీ ఇన్స్పెక్టర్లతో ప్రజారోగ్య విభాగ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నగరంలో స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమం క్రింద ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, నగరంలో ఎక్కడా గార్బేజ్ పాయింట్లు లేకుండా చూడాలని, గార్బేజ్ ఎక్కడైనా వెంటనే తొలగించి, గార్బేజ్ పాయింట్ల వద్ద ఎవరు వ్యర్థాలు వేస్తుందని నిఘా పెట్టి గుర్తించి వారికి అపరాధ రుసుము విధించాలని ఆదేశించారు. అంతేకాక్ స్ట్రీట్ వెండార్లు కూడా వారి వ్యాపార వ్యర్థాలను రోడ్ల పై వేయకుండా పర్యవేక్షణ చేయాలని, ఎవరైనా వ్యర్థాలను వేసినట్లు గుర్తించినట్లైతే, వారి వ్యాపార సముదాయాలు తొలగించాలని శానిటరీ ఇన్స్పెక్టర్లను ఆదేశించారు. నగరంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పై నిషేదం ఉన్నందున ప్రజలకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై విస్తృత అవగాహన కలిగించాలన్నారు. వ్యాపారస్తులు, దుకాణదారులు, రిటైల్ వ్యాపారులు, వీధి వ్యాపారులు లేదా ప్రజలుఎవరైనా నిషేధిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను వినియోగించినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని, నిబంధనలు ఉల్లంఘించిన దుకాణదారులకు అపరాధ రుసుము విధించాలని ఆదేశించారు. ముఖ్యంగా వైన్ షాపులు, జ్యూస్ స్టాల్స్ మరియు చెరుకు రసం వ్యాపారులు ఎక్కువగా ప్లాస్టిక్ గ్లాసులను వాడి వాటిని డ్రైన్లలో వేస్తున్నారని, సదరు వ్యాపారస్తులు ప్లాస్టిక్ గ్లాస్ లు వాడకుండా చూడాలని, ఎవరైనా వాడితే అపరాధ రుసుము విధించుటయే కాక వారి వ్యాపారాను సీజ్ చేయాలని ఆదేశించారు. నగరంలో ప్లాస్టిక్ నిషేధాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందాలు సింగిల్



యూజ్ ప్లాస్టిక్ తయారీ యూనిట్లు, వ్యాపార సముదాయాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలన్నారు. నగరంలో డోర్ టు డోర్ చెత్త సేకరణ నూరు శాతం జరగాలని, సైడు కాలువలను ప్రతి రోజు శుభ్రం చేయించి, డ్రైన్లలో తొలగించిన వ్యర్థాలను ఎప్పటికప్పుడు తరలించాలన్నారు. నగరంలోని ఖాళీ స్థలాల యజమానులను గుర్తించి, వారి స్థలాలను శుభ్రం చేయించుకోనేలా అవగాహన కలిగించాలన్నారు. వర్షాలు పడినప్పుడు వెంటనే స్పందించి వర్షపు నీరు పోయేలా చేసి, పారిశుధ్య కార్యక్రమాలు నిర్వించాలని, నగరంలో విజిబుల్ క్లీన్లీనెస్ ఉండాలని శానిటరీ ఇన్స్పెక్టర్లను ఆదేశించారు. రోడ్ల పై ప్రజలు సి అండ్ డి వ్యర్థాలను వేయకుండా పర్యవేక్షించాలని, త్వరలో పారిశుధ్య కార్మికులకు హెల్త్ క్యాంపు నిర్వహించనున్నామని, దానికి అనువైన స్థలాన్ని గుర్తించాలని యంహెచ్ఓ ను ఆదేశించారు. సమావేశంలో ఎంహెచ్ఓ డాక్టర్ సురేష్, బయాలజిస్ట్ శేషయ్య, వెటర్నరీ డాక్టర్లు, శానిటరీ సూపర్వైజర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

ఏపీలో ఏ4 మద్యం షాపుల రెన్యూవల్ ప్రక్రియ వేగవంతం!

గుంటూరు, రాజధాని వాయిస్ : ఆంధ్రప్రదేశ్‌లో 2026--27 ఏడాదికి ఏ4 మద్యం షాపుల లైసెన్స్ రెన్యూవల్ ప్రక్రియకు మంచి స్పందన లభిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 3,652 ఏ4 మద్యం షాపుల్లో ఇప్పటివరకు 1,970 షాపుల నిర్వాహకులు రెన్యూవల్‌కు ముందుకు వచ్చారు. లైసెన్స్ రెన్యూవల్‌కు సెప్టెంబర్ 21వ తేదీతో గడువు ముగియనున్న నేపథ్యంలో.. చివరి రోజుల్లో మరిన్ని దరఖాస్తులు, చెల్లింపులు జరిగే అవకాశం ఉంది. రెన్యూవల్‌కు ముందుకు వచ్చిన 1,970 షాపుల్లో ఇప్పటివరకు 1,220 షాపులు పూర్తిగా లేదా పాక్షికంగా చెల్లింపులు చేశాయి. వీటి ద్వారా ప్రభుత్వానికి మొత్తం రూ.403.25 కోట్ల ఆదాయం సమకూరింది. చెల్లింపులు చేసిన షాపుల్లో 686 షాపులు పూర్తి మొత్తాన్ని చెల్లించగా.. మరో 534 షాపులు పాక్షికంగా చెల్లింపులు చేశాయి. దీంతో రెన్యూవల్‌కు ఆసక్తి చూపిన షాపుల్లో 61.9 శాతం ఇప్పటికే చెల్లింపుల ప్రక్రియను ప్రారంభించినట్లైంది. జిల్లాల వారీగా చూస్తే.. అల్లూరి సీతారామరాజు జిల్లాలో రెన్యూవల్‌కు ముందుకు వచ్చిన మొత్తం 30 షాపుల నుంచి చెల్లింపులు జరిగాయి. విశాఖపట్నం, శ్రీ సత్యసాయి జిల్లాల్లో రెన్యూవల్‌కు ముందుకు వచ్చిన షాపుల్లో 85 శాతం చెల్లింపులు జరిగాయి. పశ్చిమగోదావరి జిల్లాలో 84 శాతం, తూర్పుగోదావరిలో 77 శాతం, ఏలూరు జిల్లాలో 75.5 శాతం చెల్లింపులు నమోద య్యాయి. కొన్ని జిల్లాల్లో మాత్రం రెన్యూవల్ ప్రక్రియ ఇంకా నెమ్మదిగా సాగుతోంది. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా 1,682 షాపులు ఇప్పటివరకు రెన్యూవల్‌పై ఆసక్తి చూపలేదు. అదేవిధంగా 750 షాపులు రెన్యూవల్‌కు ముందుకు వచ్చినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చెల్లింపు చేయలేదు. దీంతో గడువు ముగిసేలోపు ఈ షాపుల నిర్వాహకులు చెల్లింపులు చేస్తారా లేదా అన్నది కీలకంగా మారింది. ప్రభుత్వానికి ఇప్పటివరకు వచ్చిన రూ.403.25 కోట్ల ఆదాయంలో వివిధ రకాల ఫీజులు, రెన్యూవల్ చెల్లింపులు ఉన్నాయి. రెన్యూవల్ ఆర్ఈటీ, అప్లికేషన్ ఫీజు రూపంలో రూ.236.48 కోట్లు సమకూరాయి. వార్షిక ఆర్ఈటీ ద్వారా రూ.145.03 కోట్లు, పర్మిట్ రూమ్ ఆర్ఈటీ ద్వారా మరో రూ.21.81 కోట్లు ప్రభుత్వానికి వచ్చాయి.

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు బ్యాటరీ ఆటోలు





బాపట్ల, రాజధాని వాయిస్ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి సూచించారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా బాపట్ల జిల్లాకు కేటాయించిన నాలుగు బ్యాటరీ ఆటోలను సోమవారం కలెక్టర్ ఆయా గ్రామపంచాయతీలకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పౌరులందరూ సమష్టిగా పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు.పర్యావరణానికి ఎలాంటి హాని కలిగించని బ్యాటరీ వాహనాలను జిల్లాకు కేటాయించడం సంతోషకర మన్నారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణకు వీటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. కేటాయించిన నాలుగు బ్యాటరీ ఆటోల్లో బాపట్ల మండలం సూర్యలంక గ్రామానికి రెండు, ముత్తాయపాలెం గ్రామానికి ఒకటి, రేపల్లె మండలం కామరాజుగడ్డ గ్రామపంచాయతీకి ఒకటి చొప్పున పంపిణీ చేశారు. పర్యావరణహితమైన ఈ వాహనాలను సంబంధిత గ్రామపంచాయతీలు జాగ్రత్తగా వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

ఏపీపీఎస్సీని జగన్ అవినీతి పర్సంటేజ్ కమిషన్‌గా మార్చాడు ప్రత్తిపాటి



చిలకలూరిపేట రాజధాని వాయిస్ ఏపీపీఎస్సీ అక్రమా లపై సిట్ నివేదికలు.. హైకోర్టు తీర్పులపై జగన్ మౌనం ఉద్దేశపూర్వక మా.. లేక అర్థాంగీకారమా? : ప్రత్తిపాటిఅనర్హులతో ప్రశ్న పత్రాల మూల్యాంకనం చేయించిన అధికారులపై జగన్ ఎందుకు చర్యలు తీసుకోలేదు? : ప్రత్తిపాటి ఎలాంటి అర్హతలు లేని రెండు ప్రైవేట్ ఏజెన్సీలకు వాల్యూయేషన్ బాధ్యతలు అప్పగించినా నాడు జగన్ నోరెత్తలేదు : ప్రత్తిపాటి ఏపీపీఎస్సీ అక్రమాల బాగోతాన్ని బయటపెట్టి న సిట్ నివేదికపై నోరెత్తని జగన్.. ఏ ముఖం పెట్టుకొని పారదర్శక మెగా డీఎస్సీని తప్పపడుతున్నాడు? ప్రత్తిపాటి"కూటమి ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో నిర్వహించిన మెగా డీఎస్సీపై అదేపనిగా బురదజల్లుతున్న జగన్.. తన హయాంలో జరిగిన ఏపీపీఎస్సీ అక్రమాలపై ఎందుకు నోరెత్తడం లేదు? ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ను జగన్.. అవినీతి పర్సంటేజ్ కమిషన్ సర్వీస్ గా మార్చాడు. ఏపీపీఎస్సీ నిబంధనలకు విరుద్ధంగా జరిగిన డిజిటల్ వాల్యూయేషన్ పై జగన్ ఎందుకు స్పందించడం లేదు? ఎలాంటి అర్హతలు లేని రెండు ప్రైవేట్ ఏజెన్సీలకు వాల్యూయే షన్ బాధ్యతలు అప్పగించిన అధికారులపై నాడు ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న జగన్ ఎందుకు చర్యలు తీసుకోలేదు? ప్రశ్నపత్రాల మూల్యాంకనా నికి ఎంపిక చేసిన 450కి పైగా ప్రొఫెసర్లను కాదని, ఎలక్ట్రీషియన్లు, ప్లంబర్లు, సెక్యూరిటీ గార్డులు, క్లర్క్ లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లతో గ్రూప్-1 పత్రాల మూల్యాంకనం చేయించడం ఎంత తప్పో జగన్ కు తెలియదా? ఏపీపీఎస్సీ పరీక్ష పత్రాలను స్ట్రాంగ్ రూముల నుంచి హాయ్ ల్యాండ్ కు తరలించి ఏకంగా 82 రోజుల పాటు మూల్యాంకనం చేయడంలో తన ప్రమేయం లేదని జగన్ చెప్పగలడా? ఒకటీ.. రెండూ కాదు.. 48వేల ఓఎమ్ఆర్ షీట్లు పునర్ ముద్రించడం అనేది తప్పుడు పని కాదా? ఏపీపీఎస్సీ అక్రమాలపై సిట్ నివేదికలు, హైకోర్టు తీర్పులపై జగన్ మౌనం.. ఉద్దేశపూర్వకమా లేక అర్థాంగీకారమా? వైసీపీ ప్రభుత్వంలో ఏపీపీఎస్సీ ఛైర్మన్ సహా, ఇతర సభ్యులందరూ ఆనాడు అడ్డగోలుగా అనైతిక చర్యలకు పాల్పడ్డారు. ఒక్కొక్కరు లక్షల జీతాలు తీసుకుంటూ కూడా, భత్యాల కోసం తప్పుడు బిల్లులు పెట్టి, ప్రభుత్వ సొమ్మును దిగమింగినా ముఖ్యమం త్రిగా ఉన్న జగన్ వారిపై ఎందుకు చర్యలు తీసుకోలేదు? తన కమీషన్లు తనకు ముట్టచెబుతు న్నారనే జగన్.. వారిని చూసీచూడనట్టు వదిలేశాడు. ఏపీపీఎస్సీ అక్రమాలను కప్పిపుచ్చే క్రమంలో నాడు గౌతమ్ సవాంగ్ ఏకంగా అబద్దాలతో న్యాయస్థానాన్నే తప్పుదోవ పట్టించారు. ఈ అంశాలేవీ తమకు తెలియవన్నట్టు.. తమకేమీ సంబం ధం లేదన్నట్టు జగన్, వైసీపీనేతలు సిగ్గులేకుండా కూటమి ప్రభుత్వంపై నిందలే స్తున్నారు. అత్యంత నిబద్ధత, నిజాయితీలతో 16,400 ఉపాధ్యాయ పోస్టులు భర్తీచేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి లోకేశ్ లపై బురదజల్లుతున్నారు. తన పాలనలో జరిగిన ఏపీపీఎస్సీ అక్రమాలపై స్పందించలేని అసమర్థుడు.. ఏ ముఖం పెట్టుకొని మెగా డీఎస్సీని తప్పుపడుతున్నాడు. " అని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు శుక్రవారం ఒక ప్రకటనలో నిలదీశారు.

స్థానిక ఎన్నికలకు సన్నద్ధం కావాలి చీఫ్ విప్ జీవీ



వినుకొండ రాజధాని వాయిస్ రాబోయే మున్సిపల్, స్థానిక సంస్థల ఎన్నికలకు నాయకులు, కార్యకర్తలు సన్నద్ధం కావాలని ప్రభుత్వ చీఫ్ విప్,శ్రీ జీవీ ఆంజనేయులు పిలుపునిచ్చారు. వినుకొండ పట్టణంలోని చీఫ్ విప్ వారి కార్యాల యంలో నిర్వహించిన తెలుగుదేశం పార్టీ క్యాడర్ సమావేశంలో ఆయన పాల్గొని, పార్టీ నాయకులకు మరియు కార్యకర్తలకు రాబోయే ఎన్నికల దిశానిర్దేశం చేశారు. జీవీ గారు మాట్లాడుతూ, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతం గా తీసుకువెళ్లాలని సూచించారు. కూటమి ప్రభుత్వం నూతన పెన్షన్ల పథకాన్ని ప్రవేశపెట్టిందని, గ్రామాల్లో, పట్టణ వార్డుల్లో అర్హులైన ప్రతి ఒక్కరి చేత పెన్షన్ దరఖాస్తులు చేయించాలని కోరారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల తో పాటు, వినుకొండ పట్టణంలోని ప్రతి వార్డులో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నాయకులు కార్యకర్తలు దిగ్విజయంగా పూర్తి చేసి విజయవంతం చేసినందుకు చీఫ్ విప్ జీవి ఆంజనేయులు అభినందించారు. స్థానిక సంస్థల ఎన్నికల దృష్టిలో పెట్టుకుని టిడిపి శ్రేణులు వార్డు మరియు గ్రామీణ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసి, రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ ఘనవిజయ సాధనకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బాపట్లలో 'ఆర్.బి.ఎస్.కె 2.0'కు శ్రీకారం : 1.04 లక్షల మంది చిన్నారులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు

- కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ చేతుల మీదుగా ప్రచార సామగ్రి ఆవిష్కరణ

బాపట్ల రాజధాని వాయిస్ బాపట్ల జిల్లా వ్యాప్తంగా చిన్నారుల సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో 'రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం ఆర్.బి.ఎస్.కె 2.0 కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేశారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూపొందించిన ఈ కార్యక్రమ ప్రచార సామగ్రిని ఐఈసీ మెటీరియల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ ఐఏఎస్ గురువారం కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ జిల్లాలోని 51 ప్రాథమిక, పట్టణ ఆరోగ్య కేంద్రాలు మరియు 380 ఆరోగ్య ఉప కేంద్రాల పరిధిలో ఇల్లిల్లూ తిరిగి చిన్నారుల ఆరోగ్య స్థితిగతులను పరిశీలించనున్నట్లు తెలిపారు. గతంలో ఆర్.బి.ఎస్.కె కింద 38 రకాల పరీక్షలు నిర్వహించగా, తాజా గా అమల్లోకి వచ్చిన 2.0 విధానంలో అదనంగా మరో 8 పరీక్షలను చేర్చి మొత్తం 46 రకాల వైద్య పరీక్షలను పూర్తిగా ఉచితంగా చేపట్టను న్నట్లు వివరించారు.జిల్లాలోని 1,552 అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలోని 34,879 మంది చిన్నారులతో పాటు, కేంద్రాల్లో నమోదు కాని వారిని కూడా రెండు విడతల్లో గుర్తిస్తారు. మొదటి విడత స్క్రీనింగ్ జూలై 15 నుంచి డిసెంబర్ 15 వరకు, రెండో విడత డిసెంబర్ 16 నుంచి 2027 జూన్ 15 వరకు కొనసాగుతుంది. అలాగే 1,149 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలకు చెందిన 65,952 మంది విద్యార్థుల కు పరీక్షలు నిర్వహిస్తారు. తద్వారా జిల్లావ్యాప్తంగా మొత్తం 1,04,0 31 మంది విద్యార్థినీ, విద్యార్థులకు ఆరోగ్య తనిఖీలు పూర్తి చేయడమే



లక్ష్యంగా ప్రణాళిక రూపొందించారు.ఐసీడీఎస్, విద్యాశాఖ అధికారుల సమన్వయం తో ఏ ఒక్క చిన్నారి తప్పిపోకుండా పకడ్బందీగా ఈ సర్వే నిర్వహించనున్నారు. స్క్రీనింగ్‌లో లోపాలు లేదా దీర్ఘకాలిక సమస్యలు ఉన్నట్లు తేలిన చిన్నారులను తదుపరి నాణ్యమైన వైద్య చికిత్స కోసం 'డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్' (డీఈఐసీ కు రిఫర్ చేయనున్నా రు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్. విజయమ్మ, డీఈఓ శ్రీనివాస్, డీసీహెచ్ఎస్ డాక్టర్ పద్మావతి, ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ ప్రవీణ్, ఆర్.బి.ఎస్.కె జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కె. లలిత రాజేశ్వరి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ బి. మౌనిక, ఎన్ హెచ్ ఎం డీపీఎం డాక్టర్ మనోజ్ ప్రద్యుత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికలతోనే కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి: మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకర్రావు

పెదకూరపాడు రాజధాని వాయిస్ స్థానిక ఎన్నికలలోనే కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని పెదకూరపాడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. శుక్రవారం క్రోసూరు లోని పెదకూరపాడు నియోజకవర్గ వై యస్ ఆర్ సీపీ కార్యాలయంలో మాజీ శాసనసభ్యులు నంబూరు శంకరరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం మరియు పార్టీ గుర్తింపు కార్డుల పంపిణి కార్యక్రమం లో ముఖ్య అతిధిగా పల్నాడు జిల్లా వై యస్ ఆర్ సీపీ అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో మనం 5 సంవత్సరాలలో చేసిన మంచిని తెలియజేస్తూ, ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా రెండు సంవత్సరా లుగా నేడు కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసపూరిత పాలనను ప్రజలకు వివరించాలన్నారు. స్థానిక సంస్థ ఎన్నికలో ప్రతీ గ్రామంలో వై యస్ ఆర్ సీపీ నుండి అభ్యర్థి పోటీ చేయాలని తెలియజేసారు. ఈ నెల 23 వ తేది నుండి జరిగే వెన్నుపోటు పార్టీ - వెన్నుపోటు పాలన కార్యక్రమం ద్వారా ప్రతీ ఒక్క కార్యకర్త ప్రతీ ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం చేసిన మోసాన్ని వివరించా లన్నారు. అనంతరం వై యస్ ఆర్ సీపీ కేంద్ర కార్యాలయం నుండి వచ్చిన పార్టీ గుర్తింపు కార్డుల పంపిణి చేశారు. ఈ కార్యక్రమం లో పెదకూరపాడు నియోజకవర్గ వై యస్ ఆర్ సీపీ పరిశీలకులు యెనుముల మురళీధర్ రెడ్డి , వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సంఖ్యలో పాల్గొన్నారు.

చీకటి గోపి కుటుంబానికి న్యాయం చేయాలి

- సిట్‌తో సమగ్ర దర్యాప్తు చేపట్టాలి: మందకృష్ణ మాదిగ

గుంటూరు, రాజధాని వాయిస్ : చీకటి గోపి మృతి ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి, సీనియర్ ఐపీఎస్ అధికారితో సిట్ ఏర్పాటు చేసి సమగ్ర దర్యాప్తు చేపట్టాలని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. గోపి కుటుంబా నికి న్యాయం చేయకపోతే దళిత సంఘాలతో కలిసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.గోపి భార్య జ్యోతి మాట్లాడుతూ, బంగారం చోరీ కేసులో తన భర్తను పోలీసులు తీసుకెళ్లారని, స్టేషన్‌లో తీవ్రంగా కొట్టారని ఆరోపించారు. ఆయన శరీరంపై గాయాలు, వాతలు ఉన్నాయని, దెబ్బల కారణంగా కాళ్లు చచ్చుబ డిపోయాయని తెలిపారు. అర్ధరాత్రి ఆరోగ్యం బాగోలేదని సమాచారం రావడంతో ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు చెప్పారు. తన భర్త మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.శుక్రవారం గుంటూరులోని సిందూరి హోటల్‌లో మీడియాతో మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ, చీకటి గోపి పేద దళిత కుటుంబానికి చెందిన వ్యక్తి అని, ఆయనపై ఎలాంటి కేసులు లేవని తెలిపారు. దొంగతనం కేసులో మరో వ్యక్తి గోపి వద్ద రూ.10 వేలు అప్పుగా తీసుకున్న విషయాన్ని పోలీసులు విచారణలో ప్రస్తావించడంతో గోపిపై దాడి చేసినట్లు ఆరోపించారు. పోలీసుల చిత్రహింసల కారణంగానే గోపి మృతి చెందాడని, మృతదేహంపై ఉన్న గాయాలే ఇందుకు నిదర్శనమని అన్నారు.గోపి మృతిపై ఎమ్మార్పీఎస్ స్పందించిన అనంతరం మరో



సీఐతో విచారణ జరిపించారని, అయితే పోలీసు ఉన్నతాధికారులు సంబంధిత సీఐ, ఎస్ఐలను తప్పించే ప్రయత్నం చేస్తున్నారని మంద కృష్ణ ఆరోపించారు. దళితులకు ఒక న్యాయం, అగ్రకులాలకు మరో న్యాయం జరుగుతో ందని విమర్శించారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గోపి కుటుంబాన్ని పరామర్శించి, రూ.25 లక్షల పరిహారంతో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ప్రకటించాలని మందకృష్ణ డిమాండ్ చేశారు. ఘటనకు బాధ్యులైన సీఐ, ఎస్ఐలపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని కోరారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి సిట్ దర్యాప్తు చేపట్టి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

7 వేల ఎంట్రీలు.. 92 టెక్ ఈవెంట్లు

వీఐటీ--ఏపీలో ఘనంగా వి-టాప్--2026 టెక్‌ఫెస్ట్ ప్రారంభం

తుళ్ళూరు రాజధాని వాయిస్ : అమరావతిలోని వీఐటీ--ఏపీ విశ్వవిద్యాలయంలో రెండు రోజుల సాంకేతిక ఉత్సవం వి-టాప్--2026 (వి - టాప్ 2026) శుక్రవారం ఘనంగా ప్రారంభ మైంది. సెప్టెంబర్ 11, 12 తేదీల్లో నిర్వహిస్తున్న ఈ టెక్‌ఫెస్ట్‌కు దేశవ్యాప్తంగా వివిధ విశ్వవిద్యాలయాలకు చెందిన విద్యార్థులు, యువ ఆవిష్కర్తలు, సాంకేతికతపై ఆసక్తి ఉన్నవారు పెద్ద సంఖ్యలో పాల్గొంటు న్నారు. సృజనాత్మకత, ఆవిష్కరణలు, ఇంజినీరింగ్ ప్రతిభను ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.వి-టాప్--2026 ప్రారంభోత్సవం డ్రోన్ షోతో అట్టహాసంగా జరిగింది. ఆకాశంలో నిర్వహించిన ఆకట్టుకునే డ్రోన్ ప్రదర్శన విద్యార్థులు, అతిథులను విశేషంగా ఆకట్టుకుంది. 'క్వాంటమ్‌పల్స్' థీమ్‌తో నిర్వహి స్తున్న ఈ టెక్‌ఫెస్ట్ ద్వారా విద్యార్థులు తమ ఆలోచనలకు ఆచరణాత్మక రూపం కల్పించడంతో పాటు పోటీ, సహకారం, ప్రయోగాలు, పరస్పర అభ్యాసం ద్వారా సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకునే అవకాశం లభిస్తోంది. ఈ టెక్‌ఫెస్ట్‌లో మొత్తం 92 విభిన్న సాంకేతిక, ఆవిష్కరణాత్మక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇన్నోవేషన్, క్రియేటివి టీ, ప్రాజెక్ట్ ఎగ్జిబిషన్లు, ప్రోటోటైప్ ప్రదర్శనలు, డెమోన్స్ట్రేషన్లు, సాంకేతిక పోటీలు తదితర కార్యక్రమాలు ఇందులో ఉన్నాయి. వీఐటీతో పాటు దేశవ్యాప్తంగా వివిధ విశ్వవిద్యాలయాల నుంచి సుమారు 7,000 ఎంట్రీలు నమోదయ్యాయి.

అభివృద్ధి చెందుతున్న సాంకేతి కతలు, సమస్య పరిష్కారం, ఆవిష్కరణలపై విద్యార్థుల్లో పెరుగుతున్న ఆసక్తికి ఇది నిదర్శనమని నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి, ఎక్ట్రానిక్స్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్, మంగళగిరి సీఈఓ, వ్యవస్థాపకులు రామకృష్ణ దాసరి మాట్లాడుతూ ఆవిష్కరణలకు స్పష్టమైన లక్ష్యం, ప్రయోజనం (పర్పోజ్) ఉండటం అత్యంత ముఖ్యమ న్నారు. ఒక సమస్యను గుర్తించి దానికి పరిష్కారం కనుగొనే దిశగా విద్యార్థులు పనిచేసినప్పుడు సమస్యలో ని సవాళ్లను అర్థం చేసుకోవడం తో పాటు తమ ఆలోచనలను మరింత మెరుగుపరుచుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. సాంకేతికత అసలు ప్రయోజనాన్ని అర్థం చేసుకుని వినూత్న ఆలోచ నలను వాస్తవ పరిష్కారాలుగా మార్చేందుకు వి-టాప్ వంటి వేదిక లు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు.

గణేష్ ఉత్సవాలపై పోలీసుల కఠిన నిబంధనలు

మండపాల ఏర్పాటుకు ముందస్తు అనుమతి తప్పనిసరి
రాత్రి 10 తర్వాత డీజేలకు నో
నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు
బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐ.పి.ఎస్

బాపట్ల రాజధాని వాయిస్ గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ పటిష్టమైన భద్రతా చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమా మహేశ్వర్, ఐపీఎస్ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయ సమా వేశ మందిరంలో పోలీస్, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, వినాయక ఉత్సవ కమిటీ సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.గణేష్ మండపాల ఏర్పాటుకు ముందస్తుగా పోలీస్, సంబం ధిత శాఖల అనుమతులు తప్పనిసరిగా పొందాలని ఎస్పీ స్పష్టం చేశారు. సింగిల్ విండో విధానంలో గణేష్ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకుని అనుమతులు పొందిన తర్వాతే విగ్రహ ప్రతిష్ఠ చేయాలని సూచించారు. అనుమతి పత్రాన్ని మండపం వద్ద తప్పనిసరిగా ప్రదర్శించాలని తెలిపారు. మండపాల ఏర్పాటు సమయంలో ట్రాఫిక్, ప్రజల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఫైర్ ఇంజిన్లు, అంబులెన్స్‌లు వంటి అత్యవసర వాహనాలు వెళ్లేందుకు మార్గం ఉండేలా చూడాలని సూచించారు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, స్తంభాలు, తీగలకు సమీపంలో మండపాలు ఏర్పాటు చేయరాదన్నారు. ప్రతి మండపం వద్ద సీసీ కెమెరాలు, తగినంత లైటింగ్, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు, నీటి డ్రమ్ములు, ఇసుక బకెట్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.మండపాల వద్ద మద్యం, జూదం, అసభ్య ప్రవర్తనకు తావులేకుండా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. ఇతర మతాల మనోభావాలను దెబ్బతీసే విధంగా నినాదాలు, బ్యానర్లు, పాటలు ప్రదర్శించరాదని స్పష్టం చేశారు.

రాత్రి 10 తర్వాత డీజేలకు అనుమతి లేదు

గణేష్ ఊరేగింపులను పోలీసులు అనుమతించిన సాంప్రదాయ మార్గాల్లోనే నిర్వహించాలని ఎస్పీ తెలిపారు. స్వయంగా మార్గాలను మార్చడం చేయరాదన్నారు. ఫిట్‌నెస్ అనుమతులు ఉన్న వాహనాలను మాత్రమే ఉపయోగించాలని, లైసెన్స్ కలిగిన అనుభవజ్ఞులైన డ్రైవర్లనే నియమించాలని సూచించారు.రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు అధిక శబ్దంతో కూడిన డీజేలు, సౌండ్ సిస్టమ్‌ల వినియోగం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. శబ్ద నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సముద్ర తీరాల్లో సూర్యాస్తమయం తర్వాత నిమజ్జనం వద్దు

వినాయక విగ్రహాల నిమజ్జనాన్ని అధికారులు నిర్దేశించిన ప్రదేశాల్లో, నిర్ణీత సమయా ల్లోనే నిర్వహించాలని ఎస్పీ సూచించారు. బాపట్ల జిల్లా సముద్ర తీర ప్రాంతాల్లో రాత్రివేళ నిమజ్జనం ప్రమాదకరమైనందున సూర్యాస్తమ యం లోపే నిమజ్జనం పూర్తి చేయాలని స్పష్టం చేశారు. మద్యం సేవించి నీటిలోకి దిగడం, లోతైన నీటిలోకి వెళ్లడం, ఈత కొట్టడం పూర్తిగా నిషేధమ ని తెలిపారు. మహిళలు, చిన్నారులు, వృద్ధులు, దివ్యాంగుల భద్రతపై నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని



సూచించారు.

శాఖల వారీగా ప్రత్యేక బాధ్యతలు

విద్యుత్ శాఖ మండపాల వద్ద ఎలక్ట్రికల్ సేఫ్టీ ఆడిట్ నిర్వహించి ప్రమాదకర వైరింగ్, వేలాడే తీగలను సరిచేయాలని సూచించారు. అగ్నిమాపక శాఖ మండపాల్లో ఫైర్ సేఫ్టీ తనిఖీలు నిర్వహించడంతో పాటు నిమజ్జన ఘాట్ల వద్ద ఫైర్ టెండర్లు, రెస్క్యూ బృందాలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు.మున్సిపల్, పంచాయతీ శాఖలు నిమజ్జన ప్రాంతాల్లో క్రేన్లు, లైటింగ్, తాగునీరు, పారిశుద్ధ్య సౌకర్యాలు కల్పించాలని, ఆర్‌అండ్‌బీ శాఖ ఊరేగింపు మార్గాల్లో గుంతలు, రోడ్డు అవరోధాలను తొలగించి భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు.

పోలీసులకు ఎస్పీ కీలక ఆదేశాలు

సున్నిత ప్రాంతాల్లో శాంతి కమిటీ సమావేశాలు నిర్వహించాలని, గణేష్ మండపాల అనుమతులను ఎస్‌హెచ్‌ఓలు తనిఖీ చేయాలని ఎస్పీ ఆదేశించారు. సున్నిత ప్రాంతాలు, ఊరేగింపు మార్గాలను ముందుగానే గుర్తించి పికెట్లు, బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు.ట్రాఫిక్ మళ్లింపులు, పార్కింగ్ ప్రాంతాలను ముందుగానే ప్రకటించాలని, అంబులెన్స్‌లు, అత్యవసర వాహనాలకు ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిమజ్జన ప్రాంతాల్లో బారికేడింగ్, రెస్క్యూ బోట్లు, క్రేన్లు, శిక్షణ పొందిన ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు.గణేష్ పండుగను భక్తిశ్రద్ధలతో, సోదరభావంతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్పీ బి. ఉమామహేశ్వర్ కోరారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.సమావేశంలో బాపట్ల, చీరాల, రేపల్లె డీఎస్పీలు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, పోలీస్ అధికారులు, వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో తీవ్ర కరువు - కరువు మండలాలు ప్రకటించాలని డిమాండ్

గుంటూరు, రాజధాని వాయిస్ : గుంటూరు కొత్తపేట మల్లయ్య లింగం భవన్ లో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశం లో కె.వి.వి ప్రసాద్ మాట్లాడుతూ.... ఆంధ్రప్రదేశ్‌లో సూపర్ ఎల్‌నినో ప్రభావంతో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.వి.వి. ప్రసాద్ అన్నారు. ఖరీఫ్ సీజన్‌లో వర్షాలు సకాలంలో కురవక పలు ప్రాంతాల్లో వేసిన పంటలు పూర్తిగా ఎండిపోయా యని, సుమారు 20 వేల హెక్టార్లలకు పైగా పంటలు తెగుళ్ల బారిన పడ్డాయాని తెలిపారు.కృష్ణా, గోదావరి డెల్టా ప్రాంతాలు రాష్ట్రానికి ధాన్యాగారాలుగా ఉన్నప్పటికీ, ప్రస్తుతం వర్షాభావంతో పంటలు సాగు చేయలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. అనేక మండలాల్లో సాధారణ సాగులో 10 నుంచి 20 శాతం లోపే పంటలు వేసిన పరిస్థితి ఉందని పేర్కొన్నారు. భూగర్భ జలమట్టాలు పడిపోవడంతో పాటు ప్రధాన ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు కూడా తగ్గుతున్నాయని తెలిపారు.వర్షాభావ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కరువు మండలాలను ప్రకటించి కరువు సహా యక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ ంపై ఒత్తిడి తీసుకొచ్చి రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితిని జాతీయ విపత్తుగా గుర్తించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి కనీసం రూ. 25 వేల నష్టపరిహారం అందించాలని, పంటల బీమా పరిహారం అన్ని పంటలకు వర్తింప చేయాలని డిమాండ్ చేశారు.రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కూలీలు, చేతివృత్తిదారులు, చిన్న వ్యాపారులపై ఉన్న రుణాలను రద్దు చేయాలని, కరువు కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కోల్పోకుండా ఉపాధి హామీ పథకాన్ని విస్తృతంగా అమలు చేయా లని కోరారు. కరువు నివారణకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూ.లక్ష కోట్ల నిధులు కేటాయించాలని



డిమాండ్ చేశారు.ఈ నెల 24, 25 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా గ్రామస్థాయి లో రైతులు, వ్యవసా య కూలీలు, చేతివృత్తిదారులు, ప్రజలను సమీకరించి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చే కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామాల్లో ప్రజల నుండి సంతకాలు సేకరించి గ్రామ సచివాల యాల ద్వారా మెమోరాండాలపై సంతకాలు సేకరించి జిల్లా కలెక్టర్లకు మెమొరండాలు పంపించాలని పిలుపునిచ్చా రు. వాస్తవ పరిస్థితులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కరువు మండలాల ప్రకటన, కరువు సహాయక చర్యలకు చర్యలు ప్రారంభించేలా ఉద్యమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కంజుల విఠల్ రెడ్డి, పీవీ జగన్నాథం పాల్గొన్నారు.

అక్రమార్కులతో అధికారులు జతకట్టారు: ఆమంచి కృష్ణమోహన్!

చీరాల, రాజధాని వాయిస్ : తీరంలోని ప్రభుత్వ భూములను కాపాడాల్సిన అధికారులే అక్రమార్కులతో అంటకాగడం కారణంగా వందల కోట్ల విలువ చేసే భూములు చేతులు మారుతున్నాయని చీరాల మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ ఆరోపించారు.శుక్రవారం పట్టణంలో క్రిస్టల్ మార్ట్ సముదాయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ మాట్లాడారు.పర్యాటకరంగం అభివృద్ధి చెందిన క్రమంలో తీరంలోని భూములు ఖరీదయ్యాన్నారు.దింతో నిబంధనలకు విరుద్ధంగా రామాపురంలో కోట్ల విలువ చేసే సుమారు 26 ఎకరాల ప్రభుత్వ భూములకు సంబదించిన రికార్డ్ లను తారుమా రు చేశారన్నారు.పర్యవేక్షించాల్సిన అధికారులు సైతం ఇందులో ప్రాత్రధారులాగా వ్యవహరించారన్నారు.ఇలాంటి భూ దందాలకు సంబందించిన అనేక రుజువులు దగ్గరున్నాయని స్పష్టం చేశారు.భూ అక్రమాల పై ఉన్నతాధికారులను కలుస్తామన్నారు. మరోవైపు తీరంలో పర్యావరణ హితంగా నిర్మాణాలను పోత్సహిం చాల్సిన అధికారులే అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారన్నారు. కోస్టల్ రెగ్యులేషన్ జోన్ , నో డవలప్మింట్ జోన్ లలో ఎటువంటి నిర్మాణాలు చేపట్టకూడదని నిబంధనలు ఉన్నపటికీ ఇందుకు విరుద్ధంగా నిర్మాణాలు చేస్తున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు.కటారివారిపాలెం బాల అనే వ్యక్తికి చెందిన ఓ ప్రవేట్ రిసార్ట్స్ పూర్తిగా నిబంధనలకు విరుద్ధంగా జరిగిందని ,అనుమతి పత్రాలలో సైతం సర్వేనెంబర్లను తప్పుగా చూపించి అధికారులను సైతం తప్పుదోవపటించారాన్ని ఆరోపించారు.సంబందిత రిసార్ట్ నిబంధనలు వీల్లంఘించి నిర్మించారని నిర్ధారిస్తూ సాక్ష్యాత్తు జిల్లా కలెక్టరే వివరణ ఇచ్చారని చెప్పేరు.ప్రభుత్వ నిబంధనలు పాటించ కుండా పర్యావరణానికి హానికలిగించే అక్రమ నిర్మాణాల పై ఇప్పటికైనా అధికారులు చర్యలు చేపట్టాలని డిమేండ్ చేశారు. మరోవైపు ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండికొడుతూ వందల ఎకరాల అక్రమ లై అవుట్స్ వెలుస్తుంటే అధికారయంత్రా ంగం నిమ్మకునీరెక్కినట్లు వ్యవహరిస్తుందన్నారు.ఎకరానికి కనీసం 40 శాతం భూమిని స్థానిక అవసరాలకు వదలాల్సి ఉండగా ,, 10 శాతం కూడా వదలకుండా నింబంధనలకు విరుధంగా అక్రమ వెంచర్లు వేస్తున్నారన్నారు.ఇందులో ఎకరానికి ఇంత నగదు అన్ని చేతులు మారుతున్నాయని ఆరోపించారు .ఇందులో అధికారులు పాత్ర కూడా ఉందన్నారు.ఇక రామాపురంలో సాలిడ్ వెస్ట్ మేనెజ్మింట్ యూనిట్ అనేది చీరాల మునిపాలిటీలోని లక్ష మంది జనాభాకు సంబందించిన ఆరోగ్యానికి సంబంధించిన అంశమ న్నారు. ఈ యూనిటీ కు అప్పట్లోనే సుమారు 9 కోట్ల రూపాయల నిధులు వెచ్చించి అనేక నూతన పరికరాలను తెప్పించి చెత్త ద్వారా సంపద ప్రజా ఆరోగ్యాన్ని కాపాడమన్నారు .ఇందుకు గాను కేంద్ర ప్రభుత్వం నుంచి స్వచ్ఛాసర్వేక్షణలో చీరాల మున్సిపాలిటీకి జాతీయ స్థాయి అవార్డు ను అందుకున్న విషయాన్ని ఆమంచి గుర్తిచేశారు .కానీ నేడు అదే యూనిట్ ను అధికారుల పర్యవేక్షణ లోపంతో మరుగున పడిందన్నారుఅటువంటి యూనిట్ ను సక్రమంగా వినియెగించకపోగా గుంటూరు, విజయవాడ చేతను తరలిస్తున్నా మనే చెప్పుకొస్తున్నారని ,, తద్వారా ప్రజాధనం దుర్వినియెగం అవుతుందన్నారు .ఇక్కడ నుంచి పంపించే మరో చోటకి తరలిం చడం ద్వారా అక్కడ జరిగే ప్రక్రియకు ప్రాసెసింగ్ చార్జీలు , వాహ నాల డీజిల్ ,మ్యాన్ పవర్ అంత కూడా స్థానిక మున్సిపాలిటీ తద్వారా ప్రజల పై పడుతుందన్నారు.ఒక్కనోక సమయంలో రాష్ట్రం లోని అన్ని మున్సిపాలిటీలకు ఆదర్శంగా నిలబడి ,, మున్సిపల్ కమిషనర్లకు శిక్షణ శిబిరాలు నిర్వహించిన చీరాల మున్సిపాలిటీ,,, నేడు ఆ వైభవాని కోల్పోవడంతో పాటుగా చెత్త నిర్వహణకు మరో ప్రాంతానికి తరలించే పరిస్థితికి వచ్చిందంటే ఇందుకు కారణాలను ప్రజలు అర్థం చేసుకోవాలని కోరేరు.

కొండకావూరులో కరివేపాకు పరిశ్రమకు శంకుస్థాపన

- రూ.2.33 కోట్లతో ప్రాసెసింగ్ కేంద్రం ఏర్పాటు - రైతులు, మహిళలకు స్థిరమైన ఆదాయమే లక్ష్యమని వెల్లడి
- గ్రామీణ ఉపాధి, మహిళా సాధికారతకు ప్రాధాన్యం - ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు





నరసరావుపేట, రాజధాని వాయిస్ : నరసరావుపేట మండలం కొండకావూరు గ్రామంలో రూ. 2.33 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేయనున్న కరివేపాకు ప్రాసెసింగ్ కేంద్రానికి శనివారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట పార్లమెంట్ సభ్యుడు లావు శ్రీకృష్ణదేవరాయలు, నరసరావుపేట శాసనసభ్యుడు డాక్టర్ చదలవాడ అరవిందబాబు పాల్గొన్నారు. రైతులు పండించే కరివేపాకుకు విలువ ఆధారిత ఉత్పత్తుల ద్వారా అధిక ఆదాయం అందించడమే ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన లావు శ్రీకృష్ణదేవరాయలు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధితో పాటు రైతులు, మహిళల ఆర్థిక సాధికారతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నామని అన్నారు. రైతులు పండించే పంటలకు మార్కెట్ అవకాశాలు కల్పించడంతో పాటు వాటి విలువను పెంచే పరిశ్రమలను గ్రామీణ ప్రాంతాల్లోనే ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రాసెసింగ్ కేంద్రం ద్వారా స్థానిక రైతులకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. నరసరావుపేట పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని 28 మండలాల్లో ప్రత్యేక క్లస్టర్ల ద్వారా ఇటువంటి పరిశ్రమలను అందుబాటులోకి తీసుకువస్తున్నామని ఎంపీ వెల్లడించారు. రైతులు, మహిళలు నెలనెలా స్థిరమైన ఆదాయం పొందే విధంగా కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో ఈ పరిశ్రమలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. కరివేపాకు ప్రాసెసింగ్ కేంద్రం ద్వారా స్థానికంగా ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని నాయకులు పేర్కొన్నారు. కరివేపాకును శుద్ధి చేసి, నిల్వ చేసి, మార్కెట్‌కు అనుగుణ ంగా తయారు చేయడం ద్వారా రైతులకు అదనపు ఆదాయం లభించే అవకాశం ఉందన్నారు. దీంతో పాటు మహిళా సంఘాలకు కూడా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని వివరించారు. మహిళా సాధికా రతకు ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని లావు శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు. మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించేందుకు ఇలాంటి పరిశ్రమలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. మహిళా శక్తి సాధించలేనిది ఏదీ లేదని, అందుబాటులోకి వస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, రైతులు, మహిళా సంఘాల ప్రతినిధులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రాసెసింగ్ కేంద్రం ఏర్పాటుతో కొండకావూరు గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల రైతులకు కొత్త అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామీణాభివృద్ధి, ఉపాధి కల్పన, మహిళా సాధికారత దిశగా ఈ ప్రాజెక్టు ఒక కీలక ముందడుగుగా నిలవనుందని పేర్కొన్నారు.



కార్పొరేట్ స్థాయిలో బాపట్ల మున్సిపల్ హైస్కూల్

నియోజకవర్గ 'మోడల్ స్కూల్'గా తీర్చిదిద్దేందుకు చర్యలు
మంత్రి లోకేష్‌ను కలిసిన ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ



బాపట్ల రాజధాని వాయిస్ చరిత్ర కలిగిన బాపట్ల పురపాలక సంఘ ఉన్నత పాఠశాలను కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా, నియోజకవర్గ స్థాయి 'మోడల్ స్కూల్'గా తీర్చిదిద్దేందుకు నిర్మాణాత్మక చర్యలు చేపడుతున్నట్లు స్థానిక ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు తెలిపారు. విద్యార్థులకు అత్యున్నత ప్రమాణాలతో కూడిన విద్యతో పాటు ఆధునిక వసతులు సమకూర్చడమే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందిస్తున్నామని వెల్లడించారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యా వ్యవస్థలో సంస్కరణలకు నాంది పలుకుతూ 2024 డిసెంబర్ 7న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో తొలిసారిగా ఈ పాఠశాలలోనే రాష్ట్ర స్థాయి మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ నిర్వహించారు. నాటి నుంచి నేటి వరకు పాఠశాల అభివృద్ధికి నిరంతర కృషి జరుగుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

రూ. 1.64 కోట్లతో ఆధునీకరణ పనులు

గతంలో ఎమ్మెల్యే చేసిన విజ్ఞప్తి మేరకు మంత్రి నారా లోకేష్ పాఠశాల ఆధునీకరణకు రూ. 1.48 కోట్లు, పీఎం పోషణ్ కింద మరో రూ. 16 లక్షలను మంజూరు చేశారు. ఈ నిధులతో పాఠశాలలో 24 అత్యాధునిక తరగతి గదులు, సువిశాలమైన డైనింగ్ హాల్, మోడరన్ కిచెన్, అధునాతన సైన్స్ ల్యాబ్‌ల నిర్మాణం పూర్తయింది.**మంత్రి లోకేష్‌కు తాజా విజ్ఞప్తులు**

పాఠశాలను పూర్తిస్థాయి మోడల్ స్కూల్‌గా మార్చేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ ఇటీవల మంత్రి లోకేష్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. దీనితో పాటు పిట్టలవానిపాలెం మండలం కొత్తపాలెంలో నూతన ప్రాథమిక పాఠశాల ఏర్పాటు చేయాలని, బాపట్ల పట్టణంలో నూతన ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ వినతులపై సానుకూలంగా స్పందించిన మంత్రి లోకేష్ తగిన నిధులు కేటాయిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో ప్రభుత్వ విద్య బలోపేతానికి సహకరిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్‌లకు ఎమ్మెల్యే నరేంద్ర వర్మ కృతజ్ఞతలు తెలిపారు.

వృద్ధిరేటులో ప్రకాశం జిల్లా ముందంజ

- జిల్లా కలెక్టర్ రాజాబాబు



ఒంగోలు రాజధాని వాయిస్ అమరావతి సచివాలయంలో గురువారం జరిగిన కలెక్టర్ల సదస్సుల్లో రాష్ట్ర ఆర్థికాభివృద్ధిపై చర్చ జరిగింది. ఈ అంశంలో ప్రకాశం జిల్లా స్థూల విలువ జోడింపు (జీవీఏ)లో మిగిలిన జిల్లాలను వెనక్కి నెట్టి ముందంజలో నిలిచింది .వ్యవసాయ, అనుబంధ రంగాల్లో గత ఏడాది,ఈ ఏడాది త్రైమాసిక ఫలితాలు చూసుకుంటే ప్రకాశం జిల్లా 7వ ర్యాంకు నుంచి 5వ ర్యాంకుకు ఎగబాకింది. 2025-2026 ఆర్థిక సంవత్సరం 2,388 కోట్లతో 7వ స్థానంలో ఉన్న ప్రకాశం జిల్లా ఈ ఏడాది మొదటి త్రైమాసికంలో రూ.3,202 కోట్లు అనగా 34.09 శాతం వృద్ధితో 5వ స్థానానికి ఎగబాకిందని ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్ తన ప్రెజెంటేషన్లో తెలిపారు.దీనిపైన ముఖ్యమంత్రి స్పందిస్తూ ఇది శుభ పరిణామమన్నారు. ప్రకాశం జిల్లాలో నమోదైన 34.09 శాతం వృద్ధి రాష్ట్ర వ్యవసాయం అనుబంధ రంగాలు వృద్ధి రేటు 14.19 శాతం కంటే గణనీయంగా అధికం. ఈ వృద్ధి రేటులో వెనుకబడిన జిల్లాలు ఈ స్ఫూర్తిని అందుకోవాలని ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పియూష్ కుమార్ తెలిపారు

విద్యార్థులకు రక్షణ చట్టాలపై అవగాహన అవసరం : చీరాల పోలీసులు

చీరాల, రాజధాని వాయిస్ విద్యార్థినులు సమాజం లో ధైర్యంగా ముందుకు సాగాలని, ఆపత్కాలంలో పోలీసుల సహకారం తీసుకో వాలని చీరాల పోలీసులు సూచించారు. బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమా మహేశ్వర్ ఆదేశాలు, డీఎస్పీ మోయిన్, టూ టౌన్ సీఐ శశి కుమార్ పర్యవేక్షణలో గురువారం చీరాల టూ టౌన్ పరిధిలోని సెయింట్ ఆన్స్ పాఠశాలలో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. చీరాల సబ్ డివిజన్ శక్తి బృందం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమ ంలో టూ టౌన్ ఎస్సై కె. పాల్ రవీంద్ర, ఏఎస్ఐ శివకుమారి, కానిస్టేబుల్ కె. సుబ్బారావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, మహిళలు మరియు బాలికల భద్రత కోసం ప్రవేశపెట్టిన 'శక్తి యాప్' అత్యవసర సమయాల్లో ఎంతగానో ఉపయోగపడుతుందని వివరించారు. ఈవ్ టీజింగ్, వేధింపులు, బాల్య వివాహాలను అరికట్టేందుకు ఈ యాప్ ద్వారా తక్షణ సాయం పొందవచ్చన్నారు. విద్యార్థులకు 'గుడ్ టచ్ - బ్యాడ్ టచ్' గురించి వివరిస్తూ, ఎవరైనా అసభ్యంగా ప్రవర్తిస్తే వెంటనే తల్లిదండ్రులు లేదా ఉపాధ్యాయుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.చిన్నారులపై జరిగే లైంగిక వేధింపుల నిరోధక చట్టం నిబంధనలు, ఆత్మరక్షణ



మెలకువలపై అవగాహన కల్పించారు. అలాగే సోషల్ మీడియాలో వచ్చే ఫేక్ న్యూస్, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. సమస్యలు ఎదురైనప్పుడు డయల్ 100, 112, 181, 1091, 1098 హెల్ప్‌లైన్ నంబర్లకు ఫోన్ చేసి పోలీసుల సహాయం పొందవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

చీరాల ఏరియా ఆసుపత్రిలో అత్యాధునిక ఐపీహెచ్ఎల్ ల్యాబ్ ప్రారంభం

వర్చువల్‌గా ప్రారంభించిన కేంద్ర మంత్రి జేపీ నడ్డా, సీఎం చంద్రబాబు నాయుడు
చీరాలలో ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే మాలకొండయ్య, కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్
సంజీవిని ప్రాజెక్ట్‌తో వైద్యరంగంలో సమూల మార్పులు



చీరాల రాజధాని వాయిస్ ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యాధునిక వైద్య పరీక్షలు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. చీరాల ఏరియా వైద్యశాలలో రూ. 40 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన 'ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబొరేటరీ' ని విజయవాడ నుంచి వర్చువల్ విధానంలో కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం ప్రారంభించారు. అనంతరం చీరాల ఏరియా ఆసుపత్రి ప్రాంగణంలో స్థానిక శాసనసభ్యులు మద్దులూ రి మాలకొండయ్య, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ రిబ్బన్ కట్ చేసి ల్యాబ్‌లోని వివిధ విభాగాలను పరిశీలించి ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయవాడ నుంచి సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా వైద్య రంగాన్ని అత్యాధునికంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. రాష్ట్రంలోని 17 జిల్లాలలో ఐపీహెచ్ఎల్, సీసీబీ కేంద్రాల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం రూ. 1,270 కోట్లు మంజూరు చేసిందని, అందులో భాగంగా మొదటి విడతలో పూర్తయిన 12 ఐపీహెచ్ఎల్‌లు, 9 క్రిటికల్ కేర్ బ్లాక్‌లను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. 'సంజీవిని ప్రాజెక్ట్' ద్వారా రాబోయే జనవరి నుంచి రోగుల కోసం డిజిటల్ మెడికల్ రికార్డులను అందుబాటులోకి తేనున్నామని, ఇది వైద్యరంగంలో గేమ్ ఛేంజర్‌గా మారనుందని తెలిపారు. ప్రపంచస్థాయి వైద్య విజ్ఞానాన్ని ప్రజలకు చేరువ చేస్తామన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, రోజుకు పది నిమిషాలు యోగా, ధ్యానం చేయడం వల్ల ఒత్తిడి తగ్గి ఆరోగ్యం పదిలంగా ఉంటుందని సీఎం పిలుపునిచ్చారు. చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో నియోజకవర్గంలో ప్రభుత్వ వైద్య సేవలను మరింత బలోపేతం చేస్తున్నట్లు చెప్పారు. చీరాల ప్రాంతంలోని ప్రైవేట్ ఆసుపత్రుల్లో కూడా లేని అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఈ ల్యాబ్‌లో ఉందని, మరో మూడు నెలల్లో క్రిటికల్ కేర్ బ్లాక్ కూడా సిద్ధమవుతుందని పేర్కొన్నారు. ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి వేలకు వేలు ఖర్చు చేసి నష్టపోకుండా, ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఈ అత్యాధునిక వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ ఎస్.విజయమ్మ, చీరాల ఆసుపత్రి సూపరింటెండెంట్ పి.సుభాషిణి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కౌతారపు జనార్ధన్, సివిల్ సర్జన్ డాక్టర్ పి.శ్రీకాంత్, ఆర్ఎంఓ ఈ.హరిబాబు, వైద్యులు, వైద్య సిబ్బంది, కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పర్చూరులో సాకారమైన 'జలసిరి'

- రూ.22.02 కోట్లతో 52 గ్రామాల్లో తాగునీటి పథకాల పునరుద్ధరణ
ఏళ్లుగా నిలిచిన పనులకు మోక్షం.. ఇంటింటికీ నల్లా నీటి భరోసా
ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు నిరంతర కృషికి దక్కిన ఫలితం

పర్చూరు రాజధాని వాయిస్

పర్చూరు నియోజకవర్గంలో ఏళ్లుగా తాగునీటి ఎద్దడితో అల్లాడుతున్న గ్రామీణ ప్రజలకు శాశ్వత ఉపశమనం లభించనుంది. నియోజకవర్గంలోని ఆరు మండలాల పరిధిలో నిలిచిపోయిన 52 గ్రామాల తాగునీటి పథకాల పునరుద్ధరణకు ప్రభుత్వం రూ. 22.02 కోట్లను మంజూరు చేసింది. స్థానిక ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు నిరంతర చొరవతో ఈ నిధులు విడుదలయ్యాయి. పథకాలకు పునర్జీవంజల్ జీవన్ మిషన్ కింద గతంలో మంజూరైన పలు తాగునీటి పనులు నిధుల కొరత, సాంకేతిక కారణాలతో మధ్యలోనే నిలిచిపోయాయి. దీంతో పల్లెల్లో ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సమస్య తీవ్రతను గుర్తించిన ఎమ్మెల్యే ఏలూరి, అధికారులతో సమీక్షలు జరిపి ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లారు. ఫలితంగా రీస్ట్రక్చర్డ్ సింగిల్ విలేజ్ స్కీమ్ కింద 52 గ్రామాలకు కొత్తగా రూ. 22.02 కోట్లు సమకూరాయి. ఈ నిధులతో నిలిచిపోయిన పనులతో పాటు పైప్‌లైన్లు, ఓవర్‌హెడ్ ట్యాంకులు, ఇంటింటికీ నల్లా కనెక్షన్ల పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టనున్నారు. లబ్ధి పొందే గ్రామాల వివరాలు చినగంజాం మండలం (6) కడవకుదురు, చినగం జాం, చింతగుంపల్లి, గోనసపూడి, పెదగంజాం, సంతరావూరు. ఇంకొల్లు మండలం (9) భీమవరం, ఇడుపులపాడు, దుద్దుకూరు, గంగవరం, ఇంకొల్లు, కొనికి, నాగండ్ల, పావులూరు, పూసపాడు. కారంచేడు మండలం (7) ఆదిపూడి, దగ్గుబాడు, కారంచేడు, కేశవరపాడు, కొడవలివారిపాలెం, కుంకలమర్రు, స్వర్ణ. యద్దనపూడి మండలం (5) అనంతవరం, యద్దనపూడి,



జగర్లమూడి, పునూరు, తనుబోడ్డువారిపాలెం. మార్టూరు మండలం (12) బొల్లాపల్లి, బొబ్బేపల్లి, దర్శి, ద్రోణాదుల, జొన్నతాళ్ల, కొల్లాలపూడి, కొనంకి, లక్కవరం, మార్టూరు, నాగరాజుపల్లి, రాజుపాలెం, వలపర్ల పర్చూరు మండలం (14) అడుసుమల్లి, బోడవాడ, మందగుంట, చెన్నుభొట్లవారిపాలెం, చెరుకూరు, దేవరపల్లి, గర్నెపూడి, గొల్లపూడి, ఇనగల్లు, నూతలపాడు, పర్చూరు, రమణయపాలెం, ఉప్పుటూరు, వీరన్నపాలెం.

అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు

నియోజకవర్గంలో ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. మంజూరైన నిధులతో పనులను వేగవంతం చేసి, నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. పనులు పూర్తయితే వేలాది కుటుంబాలకు తాగునీటి కష్టాల నుంచి శాశ్వత విముక్తి లభిస్తుందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

చెరువు గ్రామంలో రూ.50 లక్షలతో తాగునీటి పథకానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నరేంద్ర వర్మ

బాపట్ల రాజధాని వాయిస్ బాపట్ల మండలం చెరువు గ్రామంలో ప్రజల దీర్ఘకాలిక తాగునీటి సమస్య పరిష్కారానికి బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు శ్రీకారం చుట్టారు. సుమారు రూ.50 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న తాగునీటి పథకానికి శనివారం ఆయన స్థానిక నాయకులు, ప్రజలతో కలిసి ఘనంగా భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ, నియోజకవర్గ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన, సురక్షితమైన తాగునీరు అందించేందుకు ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఈ తాగునీటి ప్రాజెక్టు నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని అధికారులను, గుత్తేదారులను ఆదేశించారు. నిర్ణీత గడువులోగా పనులను వేగవంతంగా పూర్తి చేసి, గ్రామంలోని ప్రజలందరికీ ఈ పథకాన్ని త్వరితగతిన అందుబాటులోకి తీసుకువస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ



కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

వాకర్స్‌కు ఉచిత షుగర్ రక్తపరీక్షలు

93 మందికి పరీక్షలు నిర్వహించిన పూర్వీ స్కానింగ్, న్యూబెర్గ్ డయాగ్నోస్టిక్స్



చీరాల, రాజధాని వాయిస్ చీరాల ఎన్.ఆర్. అండ్ పి.ఎం. హైస్కూల్ గ్రౌండ్‌లో వాకింగ్ చేసే సభ్యుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత మధుమేహ రక్తపరీక్షా శిబిరం నిర్వహించారు. పూర్వీ స్కానింగ్ సెంటర్, న్యూబెర్గ్ డయాగ్నోస్టిక్స్ సంయుక్త సహకారంతో ఈ కార్యక్రమం జరిగింది. ఈ శిబిరంలో సుమారు 93 మంది వాకర్స్ ఉత్సాహంగా పాల్గొని రక్తపరీక్షలు చేయించుకున్నారు. నిత్యం వ్యాయామం, నడకతో పాటు ఆరోగ్య పరిరక్షణ కోసం ఎప్పటికప్పుడు ఇలాంటి పరీక్షలు చేయించుకోవడం ఎంతో అవసరమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పోలుదాసు రామకృష్ణ, చారగుళ్ళ గురుప్రసాద్, నారాయణమూర్తి, శ్రీనివాసరావు, ఉస్మాన్, బండి రామబ్రహ్మం, సింగయ్య, రమణారావు, నరసింహారావులతో పాటు పూర్వీ స్కానింగ్ సెంటర్, న్యూబెర్గ్ వ్యాధి నిర్ధారణ కేంద్రం వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఏపీ వైద్యరంగానికి డబుల్ ఇంజిన్ బలం..

- ఆరోగ్య రంగాన్ని మరింత పటిష్టం చేస్తాం..
పేదల ఖర్చు తగ్గిస్తాం: సీఎం చంద్రబాబు

అమరావతి, రాజధాని వాయిస్ : కేంద్రం సహకారం, రాష్ట్ర సంకల్పం, ప్రజల భాగస్వామ్యంతో ఆంధ్రప్రదేశ్‌కు దేశంలోనే నెం.1 స్థానం దక్కిందని సీఎం చంద్రబాబు అన్నారు. విజయవాడలోని పాత ప్రభుత్వ ఆసుపత్రిలో క్రిటికల్ కేర్ బ్లాక్, ఇంటిగ్రేటెడ్ ల్యాబ్‌లను కేంద్ర మంత్రి జేపీ నడ్డాతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సభలో సీఎం మాట్లాడుతూ.. 500 బెడ్లతో క్రిటికల్ కేర్ సేవలు అందుబాటులోకి వచ్చాయని, తద్వారా పేద, మధ్యతరగతి వర్గాలకు గణనీయంగా ఖర్చు తగ్గుతుందని చెప్పారు. రాష్ట్రంలో ఆరోగ్య రంగాన్ని మరింత పటిష్టం చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. సంజీవని ప్రాజెక్ట్ గేమ్‌ఛేంజర్‌గా మారబోతోందన్నారు.“ప్రధాని మోదీ ఆధ్వర్యంలో ఆయుష్మాన్ భారత్‌గా మారబోతోంది. ఆయుష్మాన్ భారత్ పథకంతో చాలామందికి ప్రయోజనం చేకూరుతుంది. అర్హులైన వారికి రూ.5లక్షల ఆరోగ్య బీమా వర్తిస్తుంది. జేపీ నడ్డా నాయకత్వంలో ఆరోగ్య రంగంలో కొత్త విప్లవాలు వచ్చాయి. ఆరోగ్య రంగంలో పెనుమార్పులకు డబుల్ ఇంజిన్ సర్కారే కారణం. 2047 నాటికి ప్రపంచంలోనే మన దేశం ప్రథమ స్థానంలో ఉండాలి” అని సీఎం అన్నారు.

రూ.64వేల కోట్లతో ఆరోగ్య వ్యవస్థ బలోపేతం: జేపీ నడ్డా

ఏపీలో రూ.1,271 కోట్లతో 24 క్రిటికల్ బ్లాకులు, 25 ఇంటిగ్రేటెడ్ ల్యాబ్‌లు, 33 ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు నిర్మించబోతున్నామని కేంద్రమంత్రి జేపీ నడ్డా తెలిపారు. క్రిటికల్ కేర్ బ్లాక్‌ను ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో కేంద్రమంత్రి మాట్లాడారు. చంద్రబాబుతో కలిసి క్రిటికల్ కేర్ బ్లాక్‌లు, ఇంటిగ్రేటెడ్ ల్యాబ్‌లు



ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. “గత దశాబ్ద కాలంగా దేశంలో ఎన్నో ఆరోగ్య విధానాలు తీసుకొచ్చాం. ఆరోగ్య వ్యవస్థలను బలోపేతం చేసే ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నందుకు గర్విస్తున్నా. ఆరోగ్య మౌలిక సదుపాయాల కల్పనలో ఇదో ముందడుగు. ఇలాంటి కార్యక్రమాల రూపకల్పనలో కీలకపాత్ర పోషించిన చంద్రబాబుకు అభినందనలు. కొవిడ్ తర్వాత ఆరోగ్య వ్యవస్థలను పటిష్టం చేయడంపై మోదీ దృష్టి సారించారు. వచ్చే ఐదేళ్లలో రూ.64వేల కోట్లతో ఆరోగ్య వ్యవస్థలను బలోపేతం చేయబోతున్నాం. వంటగదే ఫార్మసీ, ఆహారమే ఔషధమని చంద్రబాబు తరచూ చెబుతారు.. అది అక్షరాలా నిజం” అని జేపీ నడ్డా పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎంపీ కేశినేని చిన్ని, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

అంజిలి రెడ్డి వివాహ శుభవార్త

ఇడుపులపాయ, రాజధాని వాయిస్ : వైఎస్ కుటుంబంలో మరో శుభ ఘడియ ఆవిష్కృతమైంది. వైఎస్ షర్మిల కుమార్తె వైఎస్ అంజిలి రెడ్డి, సోమల రఘురామ్ రెడ్డిల వివాహం నిశ్చయమైన సందర్భంగా కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని వైఎస్ షర్మిల ప్రకటిస్తూ తమ కుటుంబానికి ఇది ఎంతో సంతోషకరమైన క్షణమని పేర్కొన్నారు. ఇరువురి కలయిక దైవ సంకల్పంగా భావిస్తున్నట్లు తెలిపారు. స్వర్గీయ వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశీస్సులతో అంజిలి రెడ్డి, రఘురామ్ రెడ్డిల నూతన జీవితం ప్రారంభం కానుందని షర్మిల పేర్కొన్నారు. ఈ నెల 24న నిశ్చితార్థ వేడుక నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అనంతరం నవంబర్ 25న వివాహం, డిసెంబర్ 5న రిసెప్షన్ కార్యక్రమం జరగనున్నట్లు తెలిపారు. ఈ శుభవార్తను కుటుంబ సభ్యులు, అభిమానులతో పంచుకోవడం ఆనందంగా ఉందన్నారు.వివాహానికి సంబంధించిన తొలి ఆహ్వాన పత్రికను ఇడుపులపాయలోని వైఎస్ ఘాట్ వద్ద ఉంచి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ షర్మిల కుటుంబ సభ్యులు, అలాగే వరుడు రఘురామ్ రెడ్డి తల్లిదండ్రులు పాల్గొన్నారు. వైఎస్ సమాధి వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి వివాహ కార్యక్రమాలు విజయవంతంగా జరగాలని ఆకాంక్షించారు. వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశీస్సులు తమ కుటుంబానికి ఎల్లప్పుడూ మార్గదర్శకంగా నిలుస్తాయని షర్మిల పేర్కొన్నారు. పిల్లల జీవితాల్లో ఆయన దీవెనలు కొండంత అండగా



ఉంటాయని తెలిపారు. ఆయన చూపిన విలువలు, సన్మార్గం కొత్త తరం కూడా అనుసరిం చాలని ఆకాంక్షించారు.అంజిలి రెడ్డి, రఘురామ్ రెడ్డిల దాంపత్య జీవితం సుఖసంతోషాలతో నిండాలని కుటుంబ సభ్యులు ఆశీర్వ దించారు. పరస్పర అవగాహన, ప్రేమాభిమానాలతో వారు నూరేళ్లు ఆనందంగా జీవించాలని కోరుకున్నారు. ఈ వివాహ వేడుక వైఎస్ కుటుంబంలో ప్రత్యేక సందర్భంగా నిలవనుందని పేర్కొన్నారు. వైఎస్ కుటుంబానికి చెందిన నాయకులు, అభిమానులు, శ్రేయోభి లాషులు కాబోయే వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

మీసం మెలేసి జూలకంటి సవాల్..!

మగాడివైతే వరికపూడిశెలపై చర్చకు సిద్ధమా పిన్నెల్లి..?
స్థానిక ఎన్నికల్లో రౌడీయిజం చూపితే తాటతీస్తాం..!
అభివృద్ధికి పెద్దపీట.. అరాచకంపై ఉక్కుపాదం..!
మీడియా సమావేశంలో ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి



పల్నాడురాజధాని వాయిస్ : మీసం మెలేసి సవాల్ చేస్తున్న మాచర్ల నియోజకవర్గంలో రెండేళ్ల కూటమి పాలనకు..ఐదేళ్లు సాగించిన వైసీపీ రాక్షస పాలనపై చర్చకు సిద్దామా అంటూ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిపై ఎమ్మెల్యే జూలకంటి సవాల్ విసిరారు. శనివారం నెహ్రూనగర్ టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లిపై కీలక వ్యాఖ్యలు చేశారు. వరికపూడిశెల ప్రాజెక్ట్ నిర్మాణ ంపై అసత్య ప్రచారాలు మానుకుని మాగాడివైతే.. నీకు దమ్ముంటే మీ హయంలో తెచ్చిన అనుమతులతో నువ్వు రా..మా ప్రభుత్వంలో మేము తీసుకొచ్చిన అనుమతులు, ఇచ్చిన నిధులతో నేను వస్తా.. రైతుల సమక్షంలో చర్చకు కూర్చుందామని తెగేసి చెప్పారు. అటవీశాఖ అనుమతులు వస్తే సరిపోవు అని పర్యావరణ, కృష్ణా రివర్ బోర్డు, పక్క రాష్ట్రాల అంగీకార పత్రాలు, కేంద్ర జలవనరుల శాఖ అనుమతులు ఇలా అనేక అనుమతులను దాటుకుని ప్రాజెక్ట్ నిర్మాణానికి అడుగులు పడుతున్నాయని చెప్పారు. ఇప్పటికే ఫారెస్ట్ క్లియరెన్స్ కు రూ. 14.05 కోట్లు, భూ సేకరణకు రూ.63.14 కోట్ల నిధులును ప్రాధమికంగా ఖర్చు చేశామన్నారు. భూటకపు భూమి పూజలతో, శంకుస్థాపనలతో రెండు దశాబ్ధాలుగా నమ్మి ఓటేసి గెలిపించిన ప్రజలను వంచించిన నీచుడెవరో అందరికీ తెలుసన్నారు. రైతుల కోసం జూలకంటి దుర్గాంబ జెర్రివాగు లిఫ్ట్ ఇరిగేషన్ తీసుకొస్తే వ్యాపార వనరుగా మల్చుకుని నీళ్ల అమ్ముకున్న ఘనుడివి నువ్వు కాదా పిన్నెల్లి అని ఆరోపించారు. అనుపు, కొప్పునూరు, ధర్మవరం , పేటసన్నెగండ్ల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులన్నీ మూలన పెట్టి, కమిషన్ల కోసం కక్కుర్తిపడింది నీవు కాదా కాదా అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తారు. రూ.850 కోట్లతో జల్ జీవన్ మిషన్, రూ. 160 కోట్లతో అమృత్ స్కీం పథకాలు ద్వారా గ్రామీణ, పట్టణ తాగునీటికి పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని, ఒక్కసారి గ్రామాల్లోకి తిరిగితే అర్థమౌతోందని పేర్కొన్నారు. మాటలతో మభ్యపెట్టడాలు, భుజాలు నిమిరి గొంతులు కొయ్యడం తనకు చేతకాదని, నవులూరి చెన్నారెడ్డిని నమిలిమింగింది ఎవరో ప్రజలందరికీ తెలుసన్నారు. కష్టపడి పని చేసిన కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలందరికీ తగిన న్యాయం చేస్తానని అది నీలాంటి నీచ రాజకీయాలు చేసే వ్యక్తులు విమర్శిస్తే తాను పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు.

స్థానిక ఎన్నికల్లో రౌడీయిజం చూపితే తాటతీస్తాం..!

రానున్న స్థానిక ఎన్నికల్లో నియోజకవర్గంలో రౌడీయి జం చేయాలని చూస్తే తాటతీస్తామని పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని, వైసీపీ నాయకులను ఉద్దేశించి ఎమ్మెల్యే జూలకంటి హెచ్చరించారు. రెచ్చిపోయి, ఎన్నికల్లో అలజడులు సృష్టిస్తే చూస్తూ ఊరుకోమని చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తేల్చి చెప్పారు. గుండాయిజానికి వచ్చినా.. రౌడీలతో వచ్చినా .. భయపడేదే లేదన్నారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న సుపరిపాలనే తమకు విజయం తెచ్చిపెడుతోందని ధీమా వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్డు, రాష్ట్ర, జాతీయ రోడ్లు , డ్రైనేజీలు, పట్టణ సివారు ప్రాంతాల్లో మౌలిక వసతులు, విద్యా, వైద్యం వంటి వాటికి గతంలో ఎన్నడూ లేని విధంగా నిధులు కేటాయిస్తూ అభివృద్ధి పధంలో ముందుకు తీసుకుపోతున్నామన్నారు.

అభివృద్ధికి పెద్దపీట.. అరాచకంపై ఉక్కుపాదం..!

మాచర్ల నియోజకవర్గంలో అభివృద్ధికి పెద్దపీట వేస్తూ.. అరాచకాలపై ఉక్కుపాదం మోపుతున్నామని ఎమ్మెల్యే జూలకంటి చెప్పారు. కూటమి పార్టీలు వారు, వైసీపీ, ఇతర వర్గాలు వారు ఎవరైనా, ఎటువంటి వ్యాపారాలు చేసుకుంటున్నా.. వారి వద్ద నుంచి సింగిల్ పైసా కూడా కమిషన్ ను ఆశించేది లేదని పేర్కొన్నారు. మీ హయంలో ఏ విధంగా దోచుకున్నారో నిరూపితమైయ్యాయని వివరించారు. తాగు,సాగు, రోడ్లు, మౌలిక వసతుల ప్రాజెక్టుల అభివృద్ధి, ఉద్యోగం, ఉపాధి, పారిశ్రామీకరణ వంటి అనేక రంగాలకు ఊతం ఇచ్చేలా కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నియోజకవర్గంలో పాలనను సాగిస్తున్నారని వెల్లడించారు. ఈ సమావేశంలో కూటమి పార్టీల నాయకులు పంగులూరి అంజయ్య, కజ్జం సైదయ్య, రాజబోయిన మధు, కళ్లం రామాంజిరెడ్డి, యెనుముల కేశవరెడ్డి, కొమెర దుర్గారావు, మాచర్ల వాసు, వజ్రం నాయక్, మంజుల వెంకటేశ్వర్లు, బత్తుల అంకమరావు, కాంతి కుమార్, లాల్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరులో ఆధునిక పాఠశాల ప్రారంభించిన మంత్రి

– ఆర్ఎస్ఆర్ హైస్కూల్‌కు నూతన రూపు – విద్యార్థులతో మంత్రి లోకేష్ ముచ్చట్లు
– మధ్యాహ్న భోజనంపై ఆరా – విద్యా సదుపాయాల పరిశీలన







నెల్లూరు, రాజధాని వాయిస్
:నెల్లూరు పట్టణంలోని స్టోన్ హౌస్ పేటలో ఆధునీకరించిన ఆర్ఎస్ఆర్ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్‌ను విద్య, సమాచార సాంకేతిక శాఖల మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలిస్తూ తరగతి గదులు, మౌలిక సదుపాయాలను సందర్శించారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. పాఠశాల ఆవరణలోని వివిధ విభాగాలను పరిశీలించిన మంత్రి విద్యార్థులతో నేరుగా మాట్లాడారు. చదువుతో పాటు పాఠశాలలో అందుతున్న సౌకర్యాలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. విద్యార్థుల అవసరాలు, సమస్యలను తెలుసుకుంటూ విద్యా ప్రమాణాల పెంపుపై దృష్టి సారించాలని అధికారులకు సూచించారు.మధ్యాహ్న భోజన పథకం అమలుపై కూడా మంత్రి ప్రత్యేకంగా ఆరా తీశారు. భోజనం నాణ్యత ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అందుతున్న ఆహారం పరిశుభ్రంగా, పోషక విలువలతో ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచనలు చేసినట్లు సమాచారం. ఆధునీకరణ పనులతో పాఠశాల రూపురేఖలు మారాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు, సాంకేతిక సదుపాయాలు, మెరుగైన తరగతి గదులు ఏర్పాటు చేయడం వల్ల విద్యా వాతావరణం మరింత మెరుగుపడిందని పేర్కొంటున్నారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ విద్యాసంస్థలకు దీటుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మంత్రి పి. నారాయణ, నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ పి. షరణి పాల్గొన్నారు. అలాగే ఎమ్మెల్యేలు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు తదితరులు హాజరయ్యారు. పాఠశాల అభివృద్ధి ద్వారా విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు అందుబాటులోకి వస్తాయని ప్రజాప్రతినిధులు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మరిన్ని పాఠశాలల్లో కూడా అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు.

నైపుణ్యాభివృద్ధితో యువతకు ఉపాధి అవకాశాలు

గుంటూరు జిల్లాలో 9,000 మంది యువతకు శిక్షణ, ఉపాధితో అనుసంధానం
శిక్షణతో పాటు కెరీర్ అభివృద్ధిపై యువతకు అవగాహన కల్పించాలి: డా. పెమ్మసాని చంద్రశేఖర్



గుంటూరు, రాజధాని వాయిస్ – జిల్లాలో నిరుద్యోగ యువత కు నైపుణ్య శిక్షణ అందించి, మెరుగైన ఉద్యోగ అవకాశాలతో అను సంధానం చేసేందుకు అధికారులు, శిక్షణ సంస్థలు సమన్వయంతో పనిచేయాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి, సమాచార సాంకేతిక శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ సూచించారు. గురువారం గుంటూరు కలెక్టరేట్‌లో శాసనసభ్యులు శ్రీమతి గల్లా మాధవి, బూర్ల రామాంజనేయులు, తెనాలి శ్రావణ్ కుమార్, జిల్లా కలెక్టర్ సాయికాంత్ వర్మతో కలిసి స్కిల్ డెవలప్‌మెంట్, ఎంప్లాయిమెంట్ జనరేషన్‌పై అధికారులు, నైపుణ్య శిక్షణ నిర్వాహకులతో కేంద్ర మంత్రి సమీక్షను గురువారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా డా. పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ: దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన (DDU-GKY) కింద గుంటూరు జిల్లాకు నిర్దేశించిన 9,000 మంది యువతను నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలతో అనుసంధానం చేసే లక్ష్యాన్ని సమర్థవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లోని అర్హత కలిగిన యువతకు ఈ కార్యక్రమం ద్వారా లభించే శిక్షణ, ఉద్యోగ అవకాశాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. శిక్షణ అనంతరం అందుబాటులో ఉండే ఉద్యోగాలు, కెరీర్ అభివృ ద్ధి అవకాశాలు, భవిష్యత్‌లో నైపుణ్యాలు, ఆదాయం పెంచుకునే మార్గాలను అభ్యర్థులకు స్పష్టంగా వివరించాలని చెప్పారు.ప్రారంభ దశలో కొంత తక్కువ వేతనం ఉన్నప్పటికీ, సంబంధిత రంగంలో అనుభవం, నైపుణ్యాన్ని పెంచుకోవడం ద్వారా భవిష్యత్‌లో మెరుగైన ఉద్యోగ అవకాశాలు, అధిక వేతనాలు పొందే అవకాశం ఉంటుందని యువతకు వివరించాలని సూచించారు.పెద్ద సంఖ్యలో యువతకు శిక్షణ అందించేందుకు గత ఐదు నెలలుగా ప్రత్యేకంగా కసరత్తు చేశామని మంత్రి తెలిపారు. శిక్షణ సంస్థలతో చర్చించి, రానున్న సుమారు ఒకటిన్నర సంవత్సరానికి నిరంతరంగా శిక్షణ బ్యాచ్‌లు నిర్వహించేలా లక్ష్యాలను కేటాయించినట్లు చెప్పారు .గుంటూరు పార్లమెంట్‌తో పాటు పల్నాడు, బాపట్ల, ప్రకాశం తదితర సమీప ప్రాంతాల నిరుద్యోగ యువత కూడా ఈ అవకాశా న్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నిర్దేశించిన 9,000 లక్ష్యాన్ని మించి యువత ముందుకు వస్తే, అవసరాన్ని బట్టి అదనపు శిక్షణ, ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.జిల్లా కలెక్టర్ సి.ఎం. సాయికాంత్ వర్మ మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్దేశించిన లక్ష్యం మేరకు అక్టోబర్ మొదటి వారంలో మొదటి విడత శిక్షణ ప్రారంభించేం దుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మండల స్థాయిలో రిజిస్ట్రేషన్ క్యాంపులు నిర్వహించి అర్హులైన నిరుద్యోగ యువతను ఎంపిక చేస్తున్నట్లు వివరించారు.ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ, ఉచిత నైపుణ్య శిక్షణతో పాటు శిక్షణ అనంతరం ఉద్యోగ అవకాశాలు కల్పించే కార్యక్రమాన్ని యువత సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. గుంటూరు పార్లమెంట్ పరిధిలో సుమారు 9,200 ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు చేపడుతున్నామని, ఇందులో ప్రత్తిపాడు నియోజకవర్గానికి సుమారు 2,500 అవకాశాలు అందనున్నాయని తెలిపారు.ఎమ్మెల్యే గల్లా మాధవి మాట్లాడుతూ, ప్రధానంగా 10వ తరగతి, ఇంటర్మీడియట్ చదివిన 15 నుంచి 35 ఏళ్ల వయస్సు గల నిరుద్యోగ యువతకు ఈ కార్యక్రమం ద్వారా ప్రయోజనం కల్పించ నున్నట్లు తెలిపారు. సుమారు 15 రంగాల్లో ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ, పరిశ్రమల్లో అందుబాటులో ఉన్న ఉద్యో గాలు, యువతలో ఉన్న నైపుణ్యాల మధ్య అంతరాన్ని తగ్గించడమే స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. అవసరమైన సాంకేతిక నైపుణ్యాలను అందించి యువతను ఉద్యోగ అవకాశాలతో అనుసంధానం చేయాలని పేర్కొన్నారుఈ సమావేశంలో డిఆర్ఓ ఖాజావలి, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి అభినవ్, జిల్లా నైపుణ్య శాఖ అధికారి సంజీవరావు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

---నరసరావుపేట ఏరియా ఆసుపత్రిలో ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబొరేటరీ ప్రారంభం

---ఉచితంగా 134 రకాల పరీక్షలు ---24 గంటల్లో ఫలితాలు --రూ.1.25 కోట్లతో పీఎం - అభీమ్ పథకం కింద ఏర్పాటు

---వైద్య రంగంలో నరసరావుపేటను మరింత బలోపేతం చేస్తున్నాం

---నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, ఎంపీ లావు, కలెక్టర్ కృతిక

నరసరావుపేట,రాజధాని వాయిస్ : పేద మధ్యతర గతి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను మరింత చేరువ చేయడమే లక్ష్యంగా నరసరావుపేట ఏరియా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబొరేటరీ (ఐపీహెచ్ఎల్)ను శనివారం ప్రారంభించారు. కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జేపీ నడ్డా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజయవాడలో నిర్వహించిన కార్యక్రమం నుంచి రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన వైద్య ప్రాజెక్టులను వర్చువల్‌గా ప్రారంభించారు. నరసరావుపేటలో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అధ్యక్షత వహించారు.పీఎం–అభిమ్ (పీఎం – అభీమ్) పథకం కింద రూ. 1.25 కోట్ల అంచనా వ్యయంతో ఈ ల్యాబొరేటరీని ఏర్పాటు చేశారు. ఇప్పటివరకు నరసరావుపేట ఏరియా ఆసుపత్రిలో 68 రకాల పరీక్షలు అందుబాటులో ఉండగా ఐపీహెచ్ ల్యాబ్ అందుబాటులోకి రావడంతో అదనంగా మరో 66 రకాల పరీక్షలు అందుబాటులోకి వచ్చాయి. దీంతో మొత్తం 134 రకాల పరీక్షలను ఉచితంగా నిర్వహించే అవకాశం ఏర్పడింది.

వైద్య పరీక్షల భారం తగ్గించడమే లక్ష్యం – ఎమ్మెల్యే అరవిందబాబు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆధునిక వైద్య, నిర్ధారణ సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా పేద ప్రజలపై వైద్య ఖర్చుల భారాన్ని తగ్గించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. నరసరావుపేట ఏరియా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఐపీహెచ్ ల్యాబ్ ద్వారా సాధారణ రక్త పరీక్షలతో పాటు థైరాయిడ్, హార్మోన్లు, విటమిన్లు, క్యాన్సర్‌కు సంబంధించిన పలు పరీక్షలు కూడా నిర్వహించే అవకాశం ఏర్పడిందన్నారు.

ప్రైవేటు ల్యాబొరేటరీల్లో వేల రూపాయలు ఖర్చయ్యే పలు పరీక్షలు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా అందుబాటులోకి రావడం పేదలకు ఎంతో ప్రయోజనకరమని తెలిపారు. ప్రజలు ఈ సదుపాయాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని ఎమ్మెల్యే కోరారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నరసరావుపేట నియోజకవర్గంలో వైద్య రంగానికి ప్రాధాన్యత ఇస్తున్నామని, ఏరియా ఆసుపత్రిని మరింత అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ఆసుపత్రి పరిసరాల్లో సుమారు రూ.35 కోట్ల వ్యయంతో క్రిటికల్ కేర్ సదుపాయాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. రక్త పరీక్షల నుంచి శస్త్రచికిత్సల వరకు పేదలకు ప్రభుత్వ పథకాల ద్వారా ఉచిత వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయనిధి ,



ఇతర ప్రభుత్వ వైద్య సహాయ పథకాల ద్వారా పేదలకు అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డాలకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.ల్యాబ్ ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేసిన వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, పారిశుధ్య, భద్రతా సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.

134 రకాల పరీక్షలు ఉచితం – ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు

నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేదలు బయట ప్రైవేటు ల్యాబొరేటరీల్లో పరీక్షలు చేయించుకోవడానికి భారీగా ఖర్చు చేయాల్సి వస్తోందని, ఆ భారాన్ని తగ్గించేందుకు ఐపీహెచ్ ల్యాబొరేటరీని అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు.క్యాన్సర్‌కు సంబంధించిన పలు పరీక్షలకు ప్రైవేటు ల్యాబ్‌లలో రూ. 10 వేల నుంచి రూ. 15 వేల వరకు ఖర్చయ్యే పరిస్థితి ఉండగా ఈ పరీక్షలను ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా అందించేందుకు అవకాశం ఏర్పడిందన్నారు.

పీఎం–అభిమ్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు రూ. 647.51 కోట్లు మంజూరు చేసిందని ఎంపీ తెలిపారు. ఈ నిధులతో రాష్ట్రంలో 24 క్రిటికల్ కేర్ బ్లాకులు, 26 ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబొరేటరీలను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. పల్నాడు జిల్లా వైద్య మౌలిక వసతులను బలోపేతం చేసే చర్యల్లో భాగంగా పిడుగురాళ్ల మెడికల్ కాలేజీకి 50 సీట్లు మంజూరయ్యాయని, త్వరలో అక్కడ మొదటి సంవత్సరం తరగతులు ప్రారంభం కానున్నాయని తెలిపారు. ప్రస్తుతం పిడుగురాళ్లలో ప్రతిరోజూ సుమారు 700 నుంచి 800 మంది రోగులు ఓపీ సేవలు పొందుతున్నారని చెప్పారు.

గుండెపోటుతోనే చీకటి గోపి మృతి

- తుళ్లూరు డిఎస్పి మురళీకృష్ణ

తాడికొండ రాజధాని వాయిస్ : తాడికొండ మండల పరిధిలోని పొన్నెకల్లు గ్రామానికి చెందిన చీకటి గోపి మృతి పై వచ్చిన ఆరోపణలకు తుళ్లూరు డిఎస్పి మురళీకృష్ణ శనివారం వివరణ ఇచ్చారు. తాడికొండ పోలీస్ స్టేషన్ లో పత్రికా సమావేశం నిర్వహించి వివరాలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాడికొండ పోలీస్ స్టేషన్ లో ఆగస్టు 25న దొంగత నం కేసు నమోదు అయింది, పొన్నెకల్లుకు చెందిన వృద్ధుడు వద్ద మంచి ముగ్గురు వ్యక్తులు బలవంతంగా బంగారం ఉంగరం లాక్కున్నారని కేసు నమోదు అయింది. ఈ కేసులో గోపికృష్ణ, శాంతి రాజు, చీకటి గోపి అనే ముగ్గురు వ్యక్తులను పోలీసులు విచారించారు. విచారణలో వారు దొంగతనం చేసినట్లు అంగీకరి ంచినట్లు పోలీసులు తెలిపారు. విచారణ అనంతరం చీకటి గోపికి జ్వరం రావడంతో అతని భార్యకు నోటీసు ఇచ్చి పంపించారు. చీకటి గోపిని మొదట పొన్నెకల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. ప్లేట్లెట్స్ తక్కువగా ఉండడం వలన అతనిని గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లాలని అక్కడి వైద్యులు సూచించారు. అయితే కుటుంబ సభ్యులు అతన్ని తెనాలి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. తెనాలి ఆస్పత్రిలో ఐదు రోజులు చికిత్స అందించారు. వైద్యుల రికార్డు ప్రకారం ప్లేట్లెట్లు సంఖ్య సుమారు 65000గా, రక్తపోటు 50 కి పడిపోయిందని తెలిపారు. పరిస్థితి విషమించడంతో తెనాలి ఆస్పత్రి నుంచి గుంటూరు జిజిహెచ్ కు రిఫర్ చేశారు. గుంటూరు జిజిహెచ్ లో చికిత్స పొందుతూ పల్స్ మరింత తగ్గిందని వైద్యులు చెప్పారు. గుండె పోటు కారణంగా చీకటి గోపి మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించారు. మృతి పై కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. దర్యాప్తు పారదర్శకంగా ఉండేందుకు వైద్యుల ప్రొఫెసర్ బృందంతో పోస్టుమార్టం నిర్వహించారు. పోస్టుమార్టం ప్రక్రియ ప్రారంభం నుంచి



ముగింపు వరకు వీడియో రికార్డ్ చేశారు. ప్రాథమిక పోస్టుమార్టం నివేదికలో అంతర్గత లేదా బాహ్యంగా ఎలాంటి గాయాలు కనిపిం చలేదని వైద్యులు తెలిపారు. సీసీటీవీ ఫుటేజ్ లో పోలీసులు చీకటి గోపీని కొట్టడం, తిట్టడం చేసినట్లు ఎలాంటి దృశ్యాలు కనిపించలేదని చెప్పారు. పొన్నెకల్లు ప్రభుత్వ ఆసుపత్రి, తెనాలి ప్రభుత్వ ఆసుపత్రి, గుంటూరు జిజిహెచ్ లలో కూడా పోలీసులు దాడి గురించి చీకటి గోపి చెప్పలేదని పోలీసులు పేర్కొన్నారు. మృతి ముందు బాధపడుతున్న విషయాన్ని పోలీసులు కుటుంబ సభ్యులకు తెలియజేయలేదు అనే ఆరోపణలు వచ్చాయని పేర్కొన్నారు. అయితే అప్పటికే చీకటి గోపి అపస్మారక స్థితిలో ఉన్నందున మాట్లాడే పరిస్థితిలో లేడని పోలీసులు వివరించారు. అపోహలకు తావు లేకుండా ప్రజలకు వాస్తవాలు వివరించాలని ప్రెస్ మీట్ నిర్వహించినట్లు తెలిపారు.

గుంటూరులో ఇవానియా లగ్జరీ యూనిసెక్స్ బ్యూటీ పార్లర్ ప్రారంభోత్సవం

గుంటూరు రాజధాని వాయిస్ గుంటూరు నగరంలోనే మొట్టమొదటిసారిగా బృందావన్ గార్డెన్స్ మెయిన్ రోడ్డులో ఇవానియా లగ్జరీ యూనిసెక్స్ బ్యూటీ పార్లర్, అకాడమీని నూతనంగా ప్రారంభించారు. ఈ నూతన ప్రారంభోత్సవానికి బ్రాండ్ అంబాసిడర్ స్వప్న వైట్ల, ముఖ్య అతిథిగా హాజరై ప్రారం భించారు. ఈ సందర్భంగా ఇవానియా ఫౌండర్ శ్రీ వాణిరెడ్డి దొడ్డామాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో తొలి బ్రాంచ్ గుంటూరు లో ప్రారంభించటం జరిగిందన్నారు. ప్రతిఒక్కరూ ఇవానియాకు విచ్చేసి తమ అందాన్ని రెట్టింపు చేసుకోవాలని తెలిపారు. అంద ంగా ఉన్న మహిళలను మరింత అందంగా తయారు చేయడమే ఇవానియా లగ్జరీ యూనిసెక్స్ బ్యూటీ పార్లర్, అకాడమీ ప్రత్యేకత అన్నారు. మహిళలకు సౌందర్యాన్ని మరింత పెంపొందించే విధంగా బ్యూటీ పార్లర్ కు సంబంధించిన అన్ని రకాల సేవలు స్కిన్, హెయిర్, మేకప్ , అడ్వాన్స్ స్కిన్ కేర్, నైల్, స్టైలిష్ హెయిర్ లతో కూడా అందుబాటులో తీసుకువస్తూ గుంటూరులో బ్రాంచ్ ప్రారంభించడం గొప్ప శుభపరిణామని ఆమె తెలిపారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో ఐదు బ్రాంచ్ లు ప్రారంభించడం జరిగింది అన్నారు. మహిళలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో



వాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఇవానియా సిబ్బంది మహిళలు బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు సువర్ణావకాశం..

చీరాలలో భారీ జాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరణ చేసిన బాపట్ల జిల్లా కలెక్టర్

బాపట్లరాజధాని వాయిస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 24వ తేదీన చీరాల పట్టణంలో భారీ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టరేట్‌లో ఇందుకు సంబంధించిన గోడపత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చీరాలలోని వై.ఏ. ఉమెన్స్ డిగ్రీ కళాశాలలో జరిగే ఈ జాబ్ మేళాకు దాదాపు 20 ప్రముఖ బహుళజాతి సంస్థలు హాజరై ఉద్యోగ నియామకాలు చేపట్టనున్నాయని పేర్కొన్నారు. 18 నుండి 30 ఏళ్ల వయస్సు ఉండి టెన్త్, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, బీటెక్, పీజీ, ఎంబీఏ పూర్తి చేసిన నిరుద్యోగ యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఎంపికైన అభ్యర్థుల విద్యార్హత, ప్రతిభ ఆధారంగా నెలకు రూ. 10,000 నుంచి రూ. 20,000 వరకు జీతం ఉంటుందని వెల్లడించారు. ఆసక్తిగల అభ్యర్థులు తమ బయోడేటా, విద్యార్హత సర్టిఫికెట్ల నకళ్లు, ఆధార్ కార్డు జిరాక్స్, పాస్‌పోర్ట్ సైజు ఫొటోలతో నేరుగా ఇంటర్వ్యూలకు హాజరు కావచ్చని సూచించారు. అభ్యర్థులు



ముందుగా పోర్టల్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని, ఇతర సందేహాల కోసం 7981443777, 8555901198, 9052202833 ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీపీవో షాలేము రాజు, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా మేనేజర్ మాధవి, కలెక్టరేట్ ఏవో మల్లికార్జునరావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

రైతాంగానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుంది

ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ

అప్పికట్ల, భర్తిపూడి, గుడిపూడి గ్రామాల్లో ఎమ్మెల్యే విస్తృత పర్యటన

అధికారులతో కలిసి పంట పొలాల పరిశీలన.. రైతులకు భరోసా

బాపట్ల రాజధాని వాయిస్ ఎల్-నినో ప్రభావంతో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా అన్నదాతలు అధైర్యపడవద్దని, ప్రభుత్వం రైతులకు అన్ని విధాలా అండగా నిలుస్తుందని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు స్పష్టం చేశారు. బాపట్ల మండలం పరిధిలోని అప్పికట్ల, భర్తిపూడి, గుడిపూడి గ్రామాలలో ఆయన బుధవారం విస్తృతంగా పర్యటించారు.జిల్లా, మండల స్థాయి వ్యవసాయ, నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి ఎమ్మెల్యే నేరుగా పంట పొలాల్లోకి దిగి క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించారు. వర్షాభావం వల్ల పంటలకు ఎదురవుతున్న సాగునీటి ఇబ్బందులు, ఇతర సమస్యలపై రైతులతో ముఖాముఖి మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అధికారులకు పలు సూచనలు చేస్తూ, క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.కష్టకాలంలో రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, సాగునీటి ఎద్దడి నివారణకు ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక



ప్రజాప్రతినిధులు, వ్యవసాయ మరియు ఇరిగేషన్ శాఖ అధికారులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోంది

మౌలిక వసతులు, సంక్షేమం, సాంకేతికతకు సమ ప్రాధాన్యత
పేదల జీవితాల్లో మార్పు, యువతకు ఉపాధి అవకాశాలే లక్ష్యం: డా. పెమ్మసాని చంద్రశేఖర్
218 కుటుంబాలకు ఇళ్ల పట్టాల పంపిణీ

గుంటూరు, రాజధాని వాయిస్ – ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశంలో మౌలిక వసతులు, సంక్షేమం, సాంకేతిక త, ఉపాధి రంగాల్లో అనేక మార్పులు చోటుచేసుకుం టున్నాయని కేంద్ర గ్రామీణాభివృద్ధి, సమాచార సాంకేతిక శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ గురువారం అన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ, గుంటూరు ప్రాంత ప్రజలు చూపిన ప్రేమాభిమానాలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా డా. పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ:ప్రపంచ వేదికపై భారతదేశ గౌరవాన్ని పెంచడంతో పాటు, పేద ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడం, ప్రజలు స్వశక్తితో తమ కాళ్లపై నిలబడేలా అవకాశాలు కల్పించడంపై ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు.దేశంలో మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా ఎయిర్‌పోర్టులు, రైల్వే స్టేషన్లు, హైవేలు పెద్ద ఎత్తున అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు. గుంటూరు, మంగళగిరి, తెనాలి ప్రాంతాల్లో రైల్వే స్టేషన్ల ఆధునీకరణ పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.సంక్షేమ కార్యక్రమాల ద్వారా పేదలు, రైతులు, మహిళలు, యువత, చిన్న వ్యాపారులు సహా వివిధ వర్గాలకు ప్రయోజనం కల్పించే కార్యక్రమాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ఆయుష్మాన్ భారత్, పీఎం-కిసాన్, పీఎం సూర్య ఘర్, జల్ జీవన్ మిషన్, ముద్రా రుణాలు, పీఎం విశ్వకర్మ, సుకన్య సమృద్ధి యోజన వంటి పథకాల ద్వారా ప్రజలకు వివిధ రకాలుగా సహాయం అందుతోందని తెలిపారు.ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా దేశవ్యాప్తంగా పేదలకు ఇళ్ల నిర్మాణానికి సహాయం అందుతోందని, ఇటీవల ఆంధ్రప్రదేశ్‌కు 3 లక్షల ఇళ్లను తీసుకురాగలిగామని చెప్పారు.సాంకేతికతను సంక్షేమ కార్యక్రమాలతో అనుసంధానం చేయడం ద్వారా డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (DBT) ద్వారా లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా నగదు జమ చేసే విధానం అమలవుతోందన్నారు.

ఆధార్, డిజిటల్ టెక్నాలజీ ద్వారా ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత సులభంగా అందించే ప్రయత్నం జరుగుతోందని తెలిపారు.దేశ అభివృద్ధికి రాజకీయ స్థిరత్వం కూడా ముఖ్యమని, దీర్ఘకాలిక విధానాలు, నిరంతర కృషి ద్వారా అభివృద్ధి లక్ష్యాలను సాధించవచ్చని మంత్రి పేర్కొన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన డా. పెమ్మసాని, కార్యక్రమానికి హాజరై ప్రేమాభిమానాలు చూపిన గుంటూరు ప్రాంత ప్రజలందరికీ మన స్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని గుంటూరులో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో స్వయం సహాయక సంఘాల (SHG) మహిళల మహిళా పారిశ్రామికవేత్తలుగా ప్రోత్సహించే కార్యక్రమ ంలో భాగంగా 20,400 మంది మహిళలకుగానూ మొత్తం రూ.320 కోట్ల రుణాల





పంపిణీకి సంబంధించిన జంబో చెక్కును కేంద్ర గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అందజేశారు.అదేవిధంగా ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద గుంటూరు జిల్లాకు మంజూ రైన 930 ఇళ్ల పట్టాల్లో భాగంగా గుంటూరు తూర్పు, పశ్చిమ అలాగే రూరల్ నియోజకవర్గాలలోని 218 కుటుంబాలకు ఇళ్ల పట్టాలను కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తన చేతుల మీదుగా పంపిణీ చేశారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళా స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు, లబ్ధిదారులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గుంటూరు కమిషనర్ మయూర్ అశోక్‌కు ఘన సత్కారం



గుంటూరు, రాజధాని వాయిస్ : గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ మయూర్ అశోక్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మున్సిపల్ ఇంజనీరింగ్ అండ్ శానిటేషన్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ ప్రతినిధులు ఘనంగా సత్కరించి అభినందించారు. యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఈదులమూడి మధుబాబు ఆధ్వర్యంలో నగర కమిటీ సభ్యులు కమిషనర్‌ను కలిసి సత్కరించారు.ఈ సందర్భంగా ఈదులమూడి మధుబాబు మాట్లాడుతూ.. గుంటూరు నగరంలో 25 వేల మంది చిన్నారులతో నిర్వహించిన 'గ్రీన్ గణేష్ గుంటూరు' కార్యక్రమానికి వరల్డ్ బుక్ రికార్డు లభించడం, అలాగే స్వచ్ఛ వాయు సర్వేక్షణలో జాతీయ స్థాయిలో గుంటూరు నగరానికి రెండో స్థానం దక్కడం అభినందనీయమన్నారు. ఈ విజయాల వెనుక కమిషనర్ మయూరి అశోక్ కృషి, అధికారుల సమన్వయం, పారిశుద్ధ్య సిబ్బంది కృషి ఎంతో ఉందని పేర్కొన్నారు.నగరాన్ని పరిశుభ్రంగా, పచ్చదనంతో, పర్యావరణ హితంగా తీర్చిదిద్దేందుకు కమిషనర్ తీసుకుంటున్న చర్యలను ఆయన ప్రశంసించారు. భవిష్యత్తులోనూ నగర అభివృద్ధికి తమ యూనియన్ తరఫున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.కమిషనర్ మయూరి అశోక్ మాట్లాడుతూ.. నగరాభివృద్ధిలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, పారిశుద్ధ్య సిబ్బంది పాత్ర ఎంతో కీలకమన్నారు. ప్రతి ఒక్కరూ మరింత అంకితభావంతో, సమష్టిగా పనిచేస్తే గుంటూరు నగరానికి మరిన్ని అవార్డులు సాధించవచ్చని తెలిపారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు సిబ్బంది మరింత కష్టపడి పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నగర కమిటీ అధ్యక్షుడు రాయపూడి కోటిబాబు, ప్రధాన కార్యదర్శి గాలి యేసుబాబు, కార్యనిర్వాహక అధ్యక్షుడు విన్నకోట కిషోర్, నాగేశ్వరరావు, బొమ్మకంటి ప్రేమలత, రమాదేవి, ఎస్తేరు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్ర ప్రైమ్ హాస్పిటల్‌లో ఘనంగా వినాయక చతుర్థి వేడుకలు



గుంటూరు,రాజధాని వాయిస్ : వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని గుంటూరు ఆంధ్ర ప్రైమ్ హాస్పిటల్‌లో సోమ వారం వినాయక చతుర్థి వేడుకలను ఘనంగా నిర్వహించారు. హాస్పిటల్ ప్రాంగణంలో ప్రత్యేకంగా గణనాథుని విగ్రహాన్ని ఏర్పాటు చేసి, వేదపండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా హాస్పిటల్ చైర్మన్ డేగల ప్రభాకర్ గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది, ఇతర ఉద్యోగులు ఈ వేడుకల్లో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ డేగల ప్రభాకర్ మాట్లాడుతూ, విఘ్నాలను తొలగించి, ప్రజలందరికీ ఆయురారో గ్యాలు, సుఖసంతోషాలు ప్రసాదించే గణనాథుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. వినాయక చవితి సందర్భంగా హాస్పిటల్‌లో గణనాథుని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ పండుగను జరుపుకో వాలని ఆయన కోరారు.ఆంధ్ర ప్రైమ్ హాస్పిటల్‌లో వైద్య సేవలతో పాటు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రాధాన్యతనిస్తూ వివిధ పండుగలను నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా గణనాథుని ఆశీస్సులతో హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది, రోగులు మరియు వారి కుటుంబ సభ్యులు సుఖసంతో షాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్ర మంలో హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది, యాజమాన్య ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన వినాయక చతుర్థి వేడుకలతో హాస్పిటల్ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది.

గణనాథుడి సన్నిధిలో మాదల చైతన్య... పలు వినాయక మండపాల్లో ప్రత్యేక పూజలు...

గుంటూరు, రాజధాని వాయిస్ : వినాయక చవితిని పురస్కరిం చుకుని తెలుగుదేశం పార్టీ నాయకులు, జనచైతన్య ప్రాపర్టీస్ అధినేత మాదల చైతన్య గుంటూరు నగరంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా మండపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి గణనాథుడి ఆశీస్సులు పొందారు.నవభారత్ నగర్, నాయుడుపేట, పొట్టి శ్రీరాములునగర్, శ్రీనగర్, అమరావతి రోడ్డు, గుజ్జనగుండ్ల, ఎస్వీఎం కాలనీ తదితర ప్రాంతాల్లో మాదల చైతన్య పర్యటించారు. ఆయా ప్రాంతాల్లోని వినాయక మండపాల నిర్వాహకులు, కమిటీ సభ్యులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. అనంతరం గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరి ంచారు.ఈ సందర్భంగా మాదల చైతన్య మాట్లాడుతూ.. వినాయక చవితి భక్తి, ఐక్యత, సోదరభావానికి ప్రతీకగా నిలిచే పవిత్రమైన పండుగ అన్నారు. గణనాథుడి కృపతో గుంటూరు నగర ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, శాంతి, ఆయురా రోగ్యా లు, ఐశ్వర్యం వెల్లివిరియా లని ఆకాంక్షించారు. ప్రజలంతా భక్తిశ్ర ద్ధలతో పండుగను జరుపు కోవడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమివ్వాలని



కోరారు.మట్టి వినాయక విగ్రహాల వినియోగాన్ని ప్రోత్సహించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని ఆయన సూచించారు. వినాయక మండపాల వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహ కులు తగిన ఏర్పాట్లు చేయాలని కోరారు.కార్యక్రమంలో ఆయా మండపాల కమిటీ నిర్వాహకులు, సభ్యులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వినాయక మండపాలను సందర్శించిన

GDCMS చైర్మన్ వడ్రాణం హరిబాబు

గుంటూరు, రాజధాని వాయిస్ :వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని గుంటూరు పరిధిలోని చల్లావారిపాలెం, నల్లపాడు, ఏటుకూరు, రాజావారితోట, విసిదల, అడపబజార్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను **GDCMS** చైర్మన్ వడ్రాణం హరిబాబు సందర్శించి మట్టి గణపతి విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులతో కలిసి స్వామివారిని దర్శించుకుని ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వడ్రాణం హరిబాబు మాట్లాడుతూ: వినాయక చవితిని భక్తిశ్రద్ధలతో, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ జరుపుకోవాలని అన్నారు. మట్టి గణపతి విగ్రహాలను ప్రతిష్టించి పూజించడం ద్వారా పర్యావరణానికి మేలు చేయడంతో పాటు మన సంప్రదాయాలను కాపాడినట్లవుతుందని తెలిపారు. వినాయకుని ఆశీస్సులతో ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, శాంతి, శ్రేయస్సు కలగాలని ఆకాంక్షించారు. యువత, ప్రజలు మట్టి గణపతులను ప్రోత్సహిస్తూ పర్యావరణహితమైన వినాయక చవితిని జరుపుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్ పోతురాజు సమత, సూరిశెట్టి హరీష్, ఉప్పు వెంకట రత్నయ్య, చలవాది రాంబాబు, సూడా పిచ్చయ్య తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



మానసిక ఆరోగ్యానికి ముప్పుగా వాయు కాలుష్యం

- సూక్ష్మ ధూళి కణాలపై హెచ్చరిక - బలవన్మరణ ఆలోచనల పెరుగుదల
- పర్యావరణ మార్పులపై శాస్త్రవేత్తల దృష్టి
- నివారణ వ్యూహాల్లో కొత్త సూచనలు

రోజురోజుకి పెరుగుతున్న వాయు కాలుష్యం మానవ ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం చూపుతోందని ఇప్పటికే అనేక అధ్యయనాలు వెల్లడించగా, తాజాగా మానసిక ఆరోగ్యంపై కూడా దీని ప్రభావం ఆందోళనకర స్థాయిలో ఉన్నట్లు కొత్త పరిశోధన తెలిపింది. గాలిలోని సూక్ష్మ ధూళి కణాలు, విష వాయువులకు అధికంగా గురికావడం వల్ల బలవన్మరణ ఆలోచనలు, మానసిక ఒత్తిడి సంబంధిత సమస్యలు పెరిగే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు హెచ్చరించారు. వాయు కాలుష్యాన్ని కేవలం శ్వాసకోశ వ్యాధుల సమస్యగా కాకుండా సమగ్ర ప్రజారోగ్య సవాలుగా చూడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. యూకేలోని క్వీన్స్ యూనివర్శిటీ బెల్ఫాస్ట్‌కు చెందిన పరిశోధనా బృందం నిర్వహించిన అధ్యయనంలో గాలిలో ఉండే సూక్ష్మ ధూళి కణాలు మరియు నైట్రోజన్ డయాక్సైడ్ వంటి కాలుష్య కారకాలు మానసిక ఆరోగ్యంపై చూపే ప్రభావాన్ని విశ్లేషించారు. ప్రపంచంలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన 29 వేర్వేరు అధ్యయనాల ఫలితాలను సమీక్షించి ఈ నిర్ధారణలకు వచ్చారు. దీర్ఘకాలంగా కాలుష్య వాతావరణంలో జీవించే ప్రజల్లో మానసిక సమస్యలు ఎక్కువగా కనిపించే అవకాశముందని పరిశోధకులు గుర్తించారు.ప్రత్యేకంగా పీఎం 2.5, పీఎం 10 వంటి సూక్ష్మ ధూళి కణాలు మానవ శరీరంలోకి ప్రవేశించి రక్తప్రసరణ వ్యవస్థతో పాటు మెదడు పనితీరుపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉందని అధ్యయనం పేర్కొంది. ఇవి శరీరంలో వాపు సంబంధిత ప్రతిచర్యలను పెంచడం ద్వారా మానసిక ఆరోగ్య సమస్యలకు దారితీసే పరిస్థితులను సృష్టించవచ్చని పరిశోధకులు అభిప్రాయపడ్డారు. కాలుష్యం అధికంగా ఉన్న ప్రాంతాల్లో ఆందోళన, నిరాశ, ఒత్తిడి వంటి సమస్యలు ఎక్కువగా



నమోదవుతున్నాయని కూడా వెల్లడించారు.ప్రపంచవ్యాప్తంగా పట్టణీకరణ, వాహనాల పెరుగుదల, పరిశ్రమల విస్తరణ కారణంగా వాయు కాలుష్యం వేగంగా పెరుగుతోంది. ముఖ్యంగా పెద్ద నగరాల్లో గాలి నాణ్యత రోజురోజుకి క్షీణిస్తుండటంతో ప్రజల ఆరోగ్యంపై దీర్ఘకాల ప్రభావాలు కనిపిస్తున్నాయి. ఇప్పటి వరకు గుండె జబ్బులు, ఊపిరితిత్తుల వ్యాధులు, క్యాన్సర్ వంటి సమస్యలతో వాయు కాలుష్యానికి సంబంధం ఉన్నట్లు తెలిసినా, మానసిక ఆరోగ్యంపై ప్రభావం కూడా తీవ్రంగా ఉండొచ్చని తాజా అధ్యయనం సూచిస్తోంది.పరిశోధన ఫలితాలు తాజాగా వైద్య రంగంలో ప్రాముఖ్యత కలిగిన 'జర్నల్ ఆఫ్ ఎపిడెమియాలజీ అండ్ కమ్యూనిటీ హెల్త్' పత్రికలో ప్రచురితమయ్యాయి. అయితే కాలుష్యం ఒక్కటే బలవన్మరణాలకు ప్రత్యక్ష కారణమని ఈ అధ్యయనం చెప్పడం లేదని పరిశోధకులు స్పష్టం చేశారు. సామాజిక, ఆర్థిక, వ్యక్తిగత పరిస్థితులతో పాటు పర్యావరణ అంశాలు కూడా మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపే కారకాలలో ఒకటిగా పరిగణించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.భవిష్యత్తులో బలవన్మరణ నివారణ చర్యలను రూపొందించే సమయంలో పర్యావరణ మార్పులను కూడా ముఖ్య అంశంగా పరిగణించాలని పరిశోధకులు సూచించారు. స్వచ్ఛమైన గాలి, పచ్చదనం పెంపు, కాలుష్య నియంత్రణ చర్యలు కేవలం శారీరక ఆరోగ్యానికే కాకుండా మానసిక ఆరోగ్య రక్షణకు కూడా తోడ్పడవచ్చని అభిప్రాయపడ్డారు. ప్రజారోగ్య విధానాల్లో వాయు కాలుష్య నియంత్రణకు మరింత ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి దోహదపడుతుందని అధ్యయనం వెల్లడించింది.

ఆధ్యాత్మికతకు ప్రపంచ స్థాయి నమూనాగా తిరుమల

భక్తుల అనుభూతిని పెంచేలా ఎక్స్‌పీరియన్స్ సెంటర్
రూ.104 కోట్లతో ఆధునీకరించిన ఎస్వీ మ్యూజియం ప్రారంభం
భక్తుల సౌకర్యార్థం 32 ఈవీ బస్సులు అందించిన రిలయన్స్, భారత్ బయోటెక్
తిరుమల వచ్చే భక్తులకు ఎల్ఐసీ ఆధ్వర్యంలో రూ.2 లక్షల బీమా
రాష్ట్రంలో 5 వేల శ్రీవారి ఆలయాల నిర్మాణం లక్ష్యం: సీఎం చంద్రబాబు

తిరుమల, రాజధాని వాయిస్ : : తిరుమలను పవిత్రమైన దివ్యక్షేత్రంగా, ఆధ్యాత్మికతకు ప్రపంచ స్థాయి నమూనాగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. తిరుమలలో భక్తులకు మెరుగైన అనుభూతిని అందించడంతో పాటు పర్యావరణ పరిరక్షణ, ఆధ్యాత్మికత, సేవాభావం, ఆధునిక సాంకేతికతను సమన్వయం చేస్తామని చెప్పారు. తిరుమల కొండల్లో 89.5 శాతం గ్రీన్ కవర్ ఉందని, దీన్ని మరింత పరిరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. బుధవారం తిరుమలలో పలు అభివృద్ధి కార్యక్రమాలను సీఎం ప్రారంభించారు. వైకుంఠం క్యూ కాంప్లెక్స్-1 వద్ద ఏర్పాటు చేసిన పిలిగ్రిమ్స్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్, ఆధునీకరించిన ఎస్వీ మ్యూజియం, రిలయన్స్ ఫౌండేషన్, భారత్ బయోటెక్ సంస్థలు అందించిన 32 ఎలక్ట్రిక్ బస్సులను సీఎం జెండా ఊపి ప్రారంభించారు. వైకుంఠం క్యూ కాంప్లెక్స్ వద్ద ఏర్పాటు చేసిన పిలిగ్రిమ్స్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌లో శ్రీవారికి నిర్వహించే నిత్య కైంకర్యాలు, పూజా కార్యక్రమాలు, తిరుమలలోని వివిధ ప్రాంతాలను త్రీడీ సాంకేతికత ద్వారా భక్తులు వీక్షించే అవకాశం కల్పించారు. 6 డీవీఆర్ వర్చువల్ రియాలిటీ ద్వారా తిరుమల దర్శన అనుభూతిని ముఖ్యమంత్రి స్వయంగా పరిశీలించారు. గతంలో ఉన్న ఎస్వీ మ్యూజియాన్ని ఆధునీకరించి పునఃప్రారంభించారు. శ్రీవారి వైభవం, తిరుమల చరిత్ర, పురాణ గాథలు, శ్రీవారి పరిణయం తదితర అంశాలను భక్తులకు సులభంగా అర్థమయ్యే రీతిలో ప్రదర్శించేలా టీటీడీ ఈ మ్యూజియాన్ని సిద్ధం చేసింది. టీసీఎస్ ట్రస్ట్



రూ.104 కోట్లతో మ్యూజియాన్ని అభివృద్ధి చేసింది. శ్రీకృష్ణదేవరాయలు సహా వివిధ రాజులు శ్రీవారికి సమర్పించిన ఆభరణాల నమూనాలు, వివిధ కాలాలకు చెందిన చారిత్రక వస్తువులు, స్వామివారికి అలంకరించే కిరీటాలు, ఆభరణాల త్రీడీ నమూనాలను మ్యూజియంలో ఏర్పాటు చేశారు. పానోరమిక్ స్క్రీన్‌పై ఏఐ వీడియో ద్వారా శ్రీవారి పరిణయ విశేషాలను ముఖ్యమంత్రి తిలకించారు. శ్రీవారి సేవకోసం, స్వామి వారిని కీర్తించేందుకు ఆనాటి సంగీత కారులు వినియోగించిన వాయిద్య పరికరాలను కూడా మ్యూజియంలో సీఎం ఆసక్తిగా పరిశీలించారు.

తిరుమలలో భక్తుల కోసం 32 ఎలక్ట్రిక్ బస్సులు

తిరుమలలో భక్తుల రాకపోకలకు వీలుగా రిలయన్స్ ఫౌండేషన్, భారత్ బయోటెక్ సంస్థలు అందించిన 32 ఎలక్ట్రిక్ బస్సులను సీఎం జెండా ఊపి ప్రారంభించారు. రిలయన్స్ ఈ-మోబిలిటీ సీఈఓ నితిన్ సేత్, భారత్ బయోటెక్ ఎండీ సుచిత్రా ఎల్లా, మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు సహా టీటీడీ సభ్యులతో కలిసి నారాయణ గిరి సర్కిల్ నుంచి ఎస్వీ మ్యూజియం వరకూ ఎలక్ట్రిక్ బస్సులో సీఎం ప్రయాణించారు. తిరుమలకు వచ్చే ప్రతి భక్తుడికీ బీమా సదుపాయం కల్పించాలని టీటీడీ నిర్ణయించిందని సీఎం తెలిపారు. ఎల్ఐసీతో కలిసి ఆధార్ ఆధారిత ఆన్‌లైన్ బీమా అమలు చేయనున్నట్లు చెప్పారు. దురదృష్టవశాత్తూ తిరుమలలో భక్తుడు మరణిస్తే రూ.2 లక్షల ఆర్థిక సాయం అందేలా ఈ బీమా వర్తిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో 5 వేల దేవాలయాలను శ్రీవాణి ట్రస్టు ద్వారా నిర్మాణం చేపడతామన్నారు. మారిషస్, న్యూజిలాండ్ వంటి దేశాల్లో కూడా శ్రీవారి ఆలయాలు నిర్మించాలని కోరుతున్నారని, దీనిపై ఆలోచన చేస్తున్నామని తెలిపారు.

శ్రీవారి సేవకులను విద్య, వైద్య రంగాల్లోనూ వినియోగించుకునేలా కార్యాచరణ చేపడుతున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. ఆరు అంశాల్లో తిరుమల తిరుపతి దేవస్థాన కార్యకలాపాలను పునర్వవస్థీకరిస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

కూటమి ప్రభుత్వంపై కుట్రలను తిప్పికొట్టాలి: నారా లోకేశ్

నెల్లూరు, రాజధాని వాయిస్ : కోవూరులో టీడీపీ కార్యకర్తలు, నేతల సమన్వయ సమావేశంలో మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి ఆయన పలు కీలక వ్యాఖ్యలు చేశారు. నెల్లూరులో తనకు పలికిన స్వాగతం ఎప్పటికీ మర్చిపోలేనని అన్నారు. ఎన్టీఆర్ పార్టీ స్థాపించిన సమయంలో తొలి కార్యకర్తగా బుచ్చిరెడ్డిపాలెంకు చెందిన బెజవాడ పాపిరెడ్డి ఉన్నారని గుర్తుచేశారు. డబ్బులు ఎంతో మంది సంపాదిస్తారని.. అయితే ప్రజలకు సేవ చేయాలనే ఆలోచన వీపీఆర్ దంపతుల్లో చూశానని లోకేశ్ అన్నారు. ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతోనే వారు రాజకీయాల్లోకి వచ్చారని పేర్కొన్నారు. జిల్లాలో ఒక నాయకుడు తమ పార్టీ గెలవకపోతే రాజకీయ సన్యాసం చేస్తానని శపథం చేశారని, ఇప్పుడు ఆయన ఏమయ్యారని ప్రశ్నించారు. టీడీపీ మహిళలను గౌరవిస్తుందని లోకేశ్ అన్నారు. వైఎస్ భారతి గురించి సోషల్ మీడియాలో పోస్టు పెట్టిన టీడీపీకి చెందిన వారిని కూడా తాను జైలుకు పంపించానని చెప్పారు. కార్యకర్తే పార్టీకి అధినేత అని పేర్కొన్నారు.రాష్ట్రంలో 45 వేల మంది కార్యకర్తలు, కోటి 60 లక్షల ఇళ్లకు 'గడప గడపకు' వెళ్లారని లోకేశ్ తెలిపారు. పార్టీ చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని కార్యకర్తలు సమర్థంగా పూర్తి చేయాలని సూచించారు. సంక్షేమం, అభివృద్ధి అనేది జోడి ఎద్దుల బండిలా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తాయని అన్నారు. రాష్ట్రం పరిశ్రమలు, పెట్టుబడులకు వేదికగా మారుతోందని పేర్కొన్నారు.ఏపీపీఎస్సీకి, డీఎస్సీకి తేడా తెలియని వారు కూడా తనను ప్రశ్నిస్తున్నారని లోకేశ్ అన్నారు. ఐదేళ్ల పాటు డీఎస్సీని పట్టించుకోని వారు ఇప్పుడు దాని గురించి మాట్లాడుతున్నారని విమర్శించారు. డీఎస్సీపై మాట్లాడే వారు తనతో చర్చకు రావాలని, తాను చర్చకు సిద్ధంగా ఉన్నానని సవాల్ చేశారు. కూటమి ప్రభుత్వంపై జరిగే ప్రతి కుట్రను కార్యకర్తలు తిప్పికొట్టాలని లోకేశ్ పిలుపునిచ్చారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు పార్టీ చేస్తున్న ప్రతి



మంచి పనిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. 2029 ఎన్నికల్లోనూ కూటమి ప్రభుత్వం కలిసి పోటీ చేస్తుందని లోకేశ్ అన్నారు. ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని, ఎన్నికల్లో గెలిస్తేనే ప్రజలకు మరింత సేవ చేయగలమని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఏ ఎన్నికలు జరిగినా ఎన్డీయే జెండా ఎగరాలని, ఎప్పుడు ఎన్నికలు వచ్చినా టీడీపీ నూటికి నూరు శాతం విజయం సాధించేలా కార్యకర్తలు పనిచేయాలని నారా లోకేశ్ పిలుపునిచ్చారు.

అమరావతి భూ సమీకరణకు సహకరించాలి

అమరావతి, రాజధాని వాయిస్ : అమరావతి రెండో విడత భూ సమీకరణ కార్యక్రమంలో భాగంగా తుళ్ళూరు మండలం హరిశ్చంద్రాపురం గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో జిల్లా కలెక్టర్ సి.యం. సాయికాంత్ వర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులతో సమావేశమై భూ సమీకరణ ప్రక్రియ, ప్రభుత్వ ప్రణాళికలు, భవిష్యత్ అభివృద్ధి కార్యక్రమాలపై వివరించారు. అమరావతి నిర్మాణంలో రైతుల భాగస్వామ్యం కీలకమని పేర్కొన్నారు. అమరావతిని ప్రపంచంలోనే ప్రతిష్టాత్మక నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తోందని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర పరిపాలనకు కేంద్ర బిందువుగా అమరావతి అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఆధునిక మౌలిక వసతులు, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన నగర నిర్మాణానికి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించినట్లు వెల్లడించారు.రెండో విడత భూ సమీకరణకు రైతులు ముందుకు వచ్చి సహకరిం చాలని కలెక్టర్ కోరారు. రైతులు భూములు అందించిన వెంటనే అభివృద్ధి పనులను వేగవంతంగా చేపట్టేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. భూ సమీకరణ ద్వారా రైతులకు కలిగే ప్రయోజనాలను వివరించి, అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. అమరావతిలో క్వాంటం వ్యాలీ వంటి అత్యాధునిక ప్రాజెక్టులు ఏర్పాటు కానున్నాయని కలెక్టర్ వెల్లడించారు. విద్య, సాంకేతికత, పరిశ్రమలు, సేవారంగాల అభివృద్ధికి అమరావతి కేంద్రంగా మారుతుందని తెలిపారు. ఈ ప్రాజెక్టుల ద్వారా ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు ప్రాంతీయ అభివృద్ధికి ఊతం లభిస్తుందని పేర్కొన్నారు.భూ సమీకరణ ప్రక్రియపై రైతులు వ్యక్తం చేసిన సందేహాలకు కలెక్టర్ సమగ్ర వివరణ ఇచ్చారు. భూముల



అప్పగింత, అభివృద్ధి ప్లాట్లు, పరిహారం, మౌలిక వసతులు వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని భరోసా ఇచ్చారు. ఈ గ్రామసభలో సీఆర్డీఏ అదనపు కమిషనర్ ఏ.భార్గవ్ తేజ, రెవెన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీనివాసరావు, తహసీల్దార్ హరిబాబు, సీఆర్డీఏ భూసమీకరణ డిప్యూటీ కలెక్టర్, ఇతర అధికారులు, రైతులు పాల్గొన్నారు. అమరావతి అభివృద్ధి లక్ష్యాల సాధనలో రైతుల సహకారం ఎంతో అవసరమని అధికారులు ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.

గుంటూరు టీడీపీ ప్రజాప్రతినిధులతో లోకేష్ ఆత్మీయ భేటీ!



గుంటూరు, రాజధాని వాయిస్ : గుంటూరు పార్లమెంట్ పరిధిలోని తెలుగుదేశం పార్టీ ప్రజాప్రతినిధులతో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ శుక్రవారం ఆత్మీయ విందు భేటీ నిర్వహించారు. గుంటూరు సాయిబాబా రోడ్డు, వినాయక నగర్‌లో ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు నివాసంలో జరిగిన ఈ సమావేశానికి గుంటూరు పార్లమెంట్ పరిధిలోని టీడీపీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నేతలు హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్రంలో తాజా రాజకీయ పరిణామాలు, గుంటూరు పార్లమెంట్ పరిధిలో పార్టీ పరిస్థితి, స్థానికంగా ప్రజల నుంచి వస్తున్న సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ-- అభివృద్ధి కార్యక్రమాల అమలు తదితర అంశాలపై నేతలు చర్చించారు. ముఖ్యంగా త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పార్టీ శ్రేణులు అనుసరించాల్సిన వ్యూహంపై సమావేశంలో ప్రధానంగా చర్చ జరిగినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి స్థాయిలో సమన్వయంతో పనిచేయాలని మంత్రి నారా లోకేష్ నేతలకు సూచించారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయం పెంచుకోవాలని దిశానిర్దేశం చేశారు. స్థానిక ఎన్నికలను పార్టీకి అత్యంత కీలకంగా తీసుకుని క్షేత్రస్థాయిలో బలమైన కార్యాచరణతో ముందుకు వెళ్లాలని సూచించినట్లు తెలుస్తోంది. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని లోకేష్ సూచించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చేపట్టిన కార్యక్రమాలు, ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల వివరాలను ప్రతి గ్రామంలో ప్రజలకు వివరించాలని నేతలకు చెప్పారు. ప్రభుత్వ కార్యక్రమాలపై ప్రజలకు స్పష్టమైన సమాచారం అందేలా స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పనిచేయాలని సూచించారు.అదే సమయంలో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో చోటుచేసుకున్న పరిణామాలు, వైసీపీ పాలనలో ప్రజలు ఎదుర్కొన్న సమస్యలను కూడా ప్రజలకు వివరించాలని లోకేష్ నేతలకు సూచించినట్లు పార్టీ వర్గాలు తెలిపా యి. ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలకు వాస్తవాలతో సమాధానం ఇవ్వాలని, వ్యక్తిగత విమర్శలకు కాకుండా ప్రజా సమస్యలు, అభివృద్ధి అంశాలపైనే ప్రధానంగా దృష్టి పెట్టాలని సూచించినట్లు సమాచారం.గుంటూరు పార్లమెంట్ పరిధిలోని నియోజకవర్గాల వారీగా పార్టీ పరిస్థితి, స్థానికంగా ఉన్న రాజకీయ సమీకరణాలు, రాబోయే ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై కూడా చర్చ జరిగినట్లు తెలుస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక, సామాజిక సమీకరణాలు, స్థానిక నాయకత్వం పాత్ర వంటి అంశాలపై కూడా నేతల మధ్య అభిప్రాయాలు పంచుకున్నట్లు సమాచారం.ఈ భేటీకి గుంటూరు ఎంపీ, కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాజ్యసభ ఎంపీ భాష్యం రామకృష్ణ, గుంటూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు పిల్లి మాణిక్యరావు, పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్, గుంటూరు ఈస్ట్ ఎమ్మెల్యే మహ్మద్ నసీర్, పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి, గుంటూరు జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు తదితరులు హాజరయ్యారు.స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులను సమాయత్తం చేయడంతో పాటు గుంటూరు పార్లమెంట్ పరిధిలో నేతల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ ఆత్మీయ భేటీ సాగినట్లు టీడీపీ వర్గాలు వెల్లడించాయి.



వినాయక మండపాలను సందర్శించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి

గుంటూరు, రాజధాని వాయిస్ :గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి శుక్రవారం నియోజకవర్గంలోని పలు వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులతో కలిసి శ్రీ వినాయక స్వామివారిని దర్శించుకుని ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు కలగాలని ప్రార్థించారు. అలాగే వివిధ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించి నిర్వాహకులను అభినందించారు.తొలుత 38వ డివిజన్ రాజేంద్రనగర్ మెయిన్ రోడ్డులో గణేష్ ఉత్సవ కమిటీ మరియు నందమూరి యువసేన ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం 43వ డివిజన్ విద్యానగర్ జీరో లైన్‌లో రావి రామచంద్రరావు మరియు విద్యానగర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక చవితి పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.అదే విధంగా 43వ డివిజన్‌లోని సాయిబాబా రోడ్ నార్నీ టవర్స్ సెంటర్ వద్ద గణపతి యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక చవితి అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదాన సేవ అందిస్తున్న యువతను అభినందించారు. అనంతరం 32వ డివిజన్ బ్రాడీపేట 6/18 ప్రాంతంలో బ్రాడీపేట ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక చవితి అన్నదాన కార్యక్రమానికి హాజరై నిర్వాహకులతో కలిసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.25వ డివిజన్ శ్రీ



లక్ష్మీనగర్ 1/6వ లైన్‌లో శ్రీ సిద్ధి వినాయక ఫ్రెండ్ సర్కిల్ మరియు అధ్యక్షులు గాలం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక చవితి అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ, వినాయక చవితి ఉత్సవాలు భక్తి, ఐకమత్యం, సామాజిక సేవకు ప్రతీకలని అన్నారు. యువత ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదానాలు, సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని కొనియాడారు.

నగర ప్రజలకు సురక్షితమైన తాగునీరు

గుంటూరు, రాజధాని వాయిస్ :: గుంటూరు నగరంలో పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా తాగునీటి సరఫరాను మరింత మెరుగుపరచడమే కాకుండా, విలీన గ్రామా లు, తాగునీటి సదుపాయం లేని ప్రాంతాల్లో నీటి ఎద్దడిని తీర్చేందుకు అమృత్ 2.0, యుఎఫ్ఐడీ పథకాల ద్వారా నీటి పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయడానికి గుంటూరు నగర పాలక సంస్థ సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేసిందని నగర కమిషనర్ కె.మ యూర్ అశోక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ, నగర పరిధిలో ప్రజలకు సురక్షితమైన తాగునీటిని అందించేందుకు సమగ్ర చర్యలు చేపడుతున్నా మన్నా రు. ప్రస్తుతం నగరంలో 150.20 మిలియన్ లీటర్లు (ఎంఎల్డీ) నీటిని ప్రతిరోజూ శుద్ధి చేసే సామర్థ్యంతో 4 ఫిల్ట్రేషన్ ప్లాంట్లు అందుబాటులో ఉన్నాయని, వాటి ద్వారా 135.50 ఎంఎల్డీ నీటిని శుద్ధి చేసి పంపిణీ చేస్తున్నామన్నారు. నగరవ్యాప్తం గా నీటి సరఫరా కోసం 96 కిలోమీటర్ల పంపింగ్ మెయిన్ లైన్ మరియు 1013 కిలోమీటర్ల విస్తీర్ణంలో డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ అందుబా టులో ఉందని, 52,058 కిలో లీటర్ల సామర్థ్యం కలిగిన 41 సర్వీస్ రిజర్వాయర్లను వినియోగిస్తున్నామని, మరో 3 ప్రాంతాల్లో నూతన రిజిర్వాయర్ల నిర్మాణం చేస్తున్నామని తెలిపారు. నగరంలోని మొత్తం 2,15,298 ఆస్తులకు గానూ, ఇప్పటివరకు 1,54,825 కుళాయి కనెక్షన్లు ఇచ్చామని పేర్కొన్నారు.ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందించేందుకు జిటి రోడ్డులోని 'ఐపిఎం ల్యాబ్', తక్కెళ్లపాడు హెడ్ వాటర్ వర్క్స్ లోని 'యూఎల్బీ ల్యాబ్' ద్వారా నిరంతరం టర్బిడిటీ, పిహెచ్, క్లోరిన్ స్థాయిలను ఎప్పటికప్పుడు తనిఖీ చేయడం జరుగు తుంది. అలాగే ఒక్కో వార్డు సచివాలయం పరిధిలో ఎమినిటి కార్యదర్శులు రోజుకు 10 శాంపిల్స్ చొప్పున రెసిడ్యూయల్ క్లోరిన్ పరీక్షలతో పాటు హెడ్ వాటర్ వర్క్స్ లో ప్రతి వారం 21 హెచ్2ఎస్ స్ట్రిప్స్ శాంపిల్ పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

వాటర్ వర్క్స్ వద్ద 2.0 పిపిఏం, నెట్‌వర్క్ చివరి పాయింట్ వరకు 0.2 పిపిఎం క్లోరినేషన్ నమోదు అయ్యేలా పర్యవేక్షిస్తున్నామని వెల్లడించారు. అంతేకాకుండా, ప్రతి నెల రిజర్వాయర్లను శుభ్రం చేసి తేదీలతో సహా బోర్డులపై ప్రదర్శిస్తూ, లీకేజీలను తక్షణమే అరికడుతున్నామన్నారు.రెడ్డిపాలెం, మదర్ థెరిస్సా నగర్, ప్రశాంతి నగర్, గోరంట్ల, మేరీప్రియ నగర్, ప్రగతి నగర్, చౌడరం, పెదపలకలూరు, అడవితక్కెళ్లపాడు, నల్లపాడు, అంకిరెడ్డిపాలెం, పొత్తూరు, ఏటుకూరు, బుడంపాడు, నగరాలు ప్రాంతాల్లోని 1.35 లక్షల జనాభాకు అదనంగా 25 ఎంఎల్డీ నీటి అవసరం ఉందని, ఈ ప్రాంతాల కోసం యూఎఫ్ఐడీ ఫేజ్ I & II పనులను పునఃప్రారంభించడంతో పాటు, అమృత్ 2.0 పథకం ద్వారా నీటి వనరుల పెంపు మరియు డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ విస్తరణ పనులను వేగవంతం చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు.

"బిఫోర్ మోదీ -- ఆఫ్టర్ మోదీగా భారతదేశ రూపురేఖలు మారాయి" -- ఎమ్మెల్యే గళ్ళా మాధవి

గుంటూరు, రాజధాని వాయిస్ మోదీ నాయకత్వంలో భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని, "బిఫోర్ మోదీ -- ఆఫ్టర్ మోదీ" అని చెప్పుకునేంతగా భారతదేశ రూపురేఖలు మారాయని ఎమ్మెల్యే గళ్ళా మాధవి అన్నారు.గురువారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ 18వ డివిజన్‌లోని భారత మాత విగ్రహం వద్ద బీజేపీ జిల్లా అధ్యక్షుడు తిరుపతి రావు ఆధ్వర్యంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ముఖ్య అతిథిగా హాజరై, భారత మాత విగ్రహానికి నివాళులర్పించి మోదీ చిత్రపటానికి పూలమాల వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీని కేవలం ఒక ప్రధానమంత్రిగా మాత్రమే కాకుండా భారతదేశానికి స్ఫూర్తినిచ్చే మహోన్నత వ్యక్తిగా గుర్తుంచుకోవాలని, అత్యంత సాధారణ కుటుంబం నుంచి దేశ అత్యున్నత పదవికి చేరుకోవడం వెనుక ఆయన కృషి, క్రమశిక్షణ, నిబద్ధత, అంకితభావం ఉన్నాయని పేర్కొన్నారు. ఎన్నో కష్టనష్టాలను అధిగమించి దేశ ప్రజల ఆశయాలను అర్థం చేసుకుంటూ ముందుకు సాగిన నాయకుడు నరేంద్ర మోదీ అని కొనియాడారు. భారతదేశ యువత ఆశయాలు, ప్రజల అవసరాలను గుర్తించి సంస్కరణల దిశగా దేశాన్ని నడిపించిన నాయకుడు మోదీయేనని పేర్కొన్నారు. సుపరిపాలనతో పాటు మహిళలకు పెద్దపీట వేస్తూ మహిళా సాధికారతకు ప్రాధాన్యతనిచ్చే నాయకుడిగా ఆయన నిలిచారని తెలిపారు. ఒక మహిళా



ప్రజాప్రతినిధిగా అలాంటి గొప్ప ప్రధానమ ంత్రి నాయకత్వంలో పనిచేయడం గర్వకారణమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి అన్నారు. ప్రపంచ పటంలో భారతదేశాన్ని మరింత ప్రతిష్టాత్మక స్థానంలో నిలిపేందుకు మోదీ నిరంతరం కృషి చేస్తున్నారని, భారత్‌ను ప్రపంచంలో అగ్రస్థానానికి తీసుకెళ్లే దిశగా ఆయన చేస్తున్న ప్రయత్నాలు ఫలించాలని ఆకాంక్షించారు..ప్రధాని నరేంద్ర మోదీ మరెన్నో పుట్టినరోజులు ఆయురారోగ్యాలతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు తిరుపతి రావుతో పాటు బీజేపీ నాయకులు, కార్యకర్తల కు ఎమ్మెల్యే ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

అమరావతికి మణిహారం ఎన్-10 నర్సరీ

తుళ్ళూరు రాజధాని వాయిస్ రాజధాని అమరావతిలో పచ్చదనాన్ని మరింతగా పెంపొందించేందుకు ఈ-3, ఎన్-10 జంక్షన్‌లో ఏర్పాటు చేసిన నర్సరీ కీలకంగా నిలవనుందని అమరావతి అభివృద్ధి సంస్థ (ఏడీసీ) చైర్‌పర్స న్, మేనేజింగ్ డైరెక్టర్ డి.లక్ష్మీపార్థసారథి తెలిపారు. గురువారం ఆమె నూత నంగా ఏర్పాటు చేసిన ఎన్-10 నర్సరీని పరిశీలించారు.సుమారు 18 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ నర్సరీలో దాదాపు 15 వేల వృక్షజాతు లను ఏడీసీ ఉద్యానవన విభాగం అధికారులు పెంచుతున్నారు. రాజధానిలో రాష్ట్ర ప్రభుత్వం నిర్మించనున్న 34 రహదారులు, ప్రభుత్వ భవన సముదా యాలు, నివాస సముదాయాలు, పార్కుల్లో పచ్చదనాన్ని పెంచేందుకు అవసర మైన మొక్కలను నర్సరీ నుంచే ఉత్పత్తి చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

రిజర్వాయర్ల చుట్టూ ప్రత్యేక ల్యాండ్‌స్కేపింగ్

శ్రీలంక జాతికి చెందిన మలయన్ ఆరెంజ్ డ్వార్ఫ్, మలయన్ ఎల్లో డ్వార్ఫ్ కొబ్బరి మొక్కలను నర్సరీలోనే స్వయంగా ఉత్పత్తి చేస్తున్నట్లు హార్టికల్చర్ జాయింట్ డైరెక్టర్ వి.ఎస్.ధర్మజ, సీఎండీకి వివరించారు. ఈ మొక్కలను

రాజధానిలో నిర్మిస్తున్న నీరుకొండ, శాఖమూరు, పెనుమాక రిజర్వాయర్ల చుట్టూ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.రిజర్వాయర్ల వద్ద కొబ్బరి మొక్కలను ఆకర్షణీయమైన ల్యాండ్‌స్కేపింగ్ డిజైన్లతో ఏర్పాటు చేయాలని లక్ష్మీపార్థసారథి సంబంధిత అధికారులను ఆదేశించారు.

వీఐపీ మార్గాల్లో అరుదైన మొక్కలు

నూతన నర్సరీలో పెంచుతున్న పారిజాత, దేవగన్నేరు, గుల్‌మొహర్ ఎల్లో, మోదుగ ఎల్లో తదితర అరుదైన మొక్కలను కూడా ఆమె పరిశీలించారు. వీటిని రాజధానిలోని వీఐపీ మార్గాల్లో ఏర్పాటు చేయాలని ఉద్యానవన అధికారులకు సూచించారు.అరుదైన మొక్కల సంరక్షణపై గార్డెనర్లకు శిక్షణ అందించేందుకు నర్సరీలో ఏర్పాటు చేసిన రిసోర్స్ సెంటర్‌ను కూడా సీఎండీ పరిశీలించారు. మొక్కల పెంపకం, సంరక్షణలో ఆధునిక పద్ధతులను విస్తృతంగా వినియోగిం చాలని అధికారులకు సూచించారు.

జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవానికి ఏర్పాట్లు పూర్తి

4.62 లక్షల మంది బాలబాలికలకు ఉచితంగా ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

మాత్రలు తీసుకోని వారికి అక్టోబర్ 5న మాప్‌అప్ రౌండ్

గుంటూరు, రాజధాని వాయిస్ జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని ఈ నెల 25వ తేదీన జిల్లావ్యాప్తంగా నిర్వహించనున్నట్లు జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ తెలిపారు. ఈ కార్యక్రమ నిర్వహణపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా సమన్వయ సమావేశం నిర్వహించారు.జిల్లాలో 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల సుమారు 4,62,714 మంది బాలబాలికలకు అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, ఇతర విద్యాసంస్థల ద్వారా ఉచితంగా ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయనున్నట్లు జేసీ తెలిపారు. విద్యాసంస్థలకు వెళ్లని పిల్లలు, కౌమార బాలబాలికలకు కూడా మాత్రలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.నిర్దేశిత వయస్సుకు అనుగుణంగా సరైన మోతాదులో మాత్రలు అందించాలని, మధ్యాహ్న భోజనం అనంతరం మాత్రలు వేసుకునేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు విద్యాశాఖ, మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య శాఖతో పాటు ఇతర శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.నులిపురుగుల నివారణ ద్వారా పిల్లల్లో రక్తహీనత వంటి సమస్యలను తగ్గించడంతో పాటు ఆరోగ్యకరమైన ఎదుగుదలకు దోహదపడుతుందని జేసీ పేర్కొన్నారు. ఈ నెల 25న



మాత్రలు తీసుకోని వారికి అక్టోబర్ 5న మాప్‌అప్ రౌండ్‌లో ఆల్బెండ జోల్ మాత్రలు పంపిణీ చేయనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె. విజయలక్ష్మి తెలిపారు.సమావేశంలో జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి బి.వి. రంగారావు, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి జె. పార్థసారథి, ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ పి.జి. ప్రసూన, ఇంటర్మీడియట్ విద్యాశాఖ ప్రాంతీయ పర్యవేక్షక అధికారి జి. సునీత, వైద్య ఆరోగ్య శాఖ డీపీఎంఓ డా. సుజాతతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అంబటి రాంబాబుకు ఈడీ నోటీసులు

గుంటూరు,రాజధాని వాయిస్ వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నోటీసులు జారీ చేసింది. తమ కార్యాలయంలో విచారణకు హాజరుకావాలంటూ ఈ నెల 11వ తేదీనే నోటీసులు పంపినట్టు ఈడీ అధికారులు ఆయనకు నేడు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. అయితే తనకు నోటీసులు అందలేదని ఈడీ అధికారులకు అంబటి తెలిపారు. దీంతో, విచారణకు తప్పనిసరిగా హాజరుకావాలంటూ ఆయనకు అధికారులు స్పష్టం చేశారు. పలు వివాదాస్పద అంశాలు, చట్టపరమైన కేసుల్లో వార్తల్లో నిలిచిన ఆయనకు, ఈడీ నేరుగా సమన్లు జారీ చేయడం ఆంధ్రప్రదేశ్ రాజకీయ వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతోంది.గతంలోనే అంబటి రాంబాబుపై పలు పోలీస్ కేసులు నమోదు కావడంతో పాటు, ఆయన సుమారు 18 రోజుల పాటు రిమాండ్‌లో కూడా ఉన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేశారనే అభియోగంపై తిరుపతి పోలీసులు ఆయనపై కేసు నమోదు చేసి విచారణకు రావాలని ఇటీవల నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే. వీటికి తోడు ఇప్పుడు ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన వ్యవహారాల్లో ఈడీ అధికారులు నోటీసులు ఇవ్వడం గమనార్హం.మరోవైపు, అంబటి రాంబాబుకు ఈడీ నోటీసులు



రావడంపై వైసీపీ నాయకులు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. కూటమి ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే పోలీసులను, కేంద్ర దర్యాప్తు సంస్థలను ఉపయోగించి తమ నేతలపై కుట్రపూరితంగా కేసులు బనాయిస్తోందని ఆరోపిస్తున్నారు.

స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలి

సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు ప్రత్యేక కార్యక్రమాలు
అక్టోబర్ 1న 'ఏక్ దిన్.. ఏక్ ఘంటా.. ఏక్ సాథ్' సామూహిక శ్రమదానం



గుంటూరు, రాజధాని వాయిస్ జిల్లాలో 'స్వచ్ఛతా హీ సేవా--2026' కార్యక్రమాన్ని సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు పెద్ద ఎత్తున నిర్వహించేందుకు చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ సి.యం. సాయికాంత్ వర్మ తెలిపారు. 'స్వచ్ఛతా మెయిన్ సహభాగ్.. స్వచ్ఛ భారత్, విక్షిత్ భారత్' నినాదంతో ప్రజలు, సంస్థలు, ప్రభుత్వ శాఖల భాగస్వామ్యంతో కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.'స్వచ్ఛతా హీ సేవా--2026'పై రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మురికి, నిర్లక్ష్యానికి గురైన ప్రాంతాలను గుర్తించి పరిశు భ్రం చేయడం, పాఠశాలలు, కళాశాలల్లో వ్యర్థాల నిర్వహణపై అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు.

సఫాయి మిత్రలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడంతో పాటు రక్షణ పరికరాలు అందించడం, సంక్షేమ పథకాలతో అనుసంధానం చేయడం, ఇంటింటా స్వచ్ఛతపై అవగాహన కల్పించడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, గృహ కంపోస్టింగ్‌ను ప్రోత్సహించడం వంటి కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు వివరించారు. ప్రజలందరూ కార్యక్రమాల్లో భాగస్వాములై స్వచ్ఛతను నిత్యజీవితంలో భాగంగా చేసుకోవాలని కోరారు.ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ మాట్లాడుతూ అక్టోబర్ 1న ఉదయం 8 గంటలకు 'ఏక్ దిన్.. ఏక్ ఘంటా.. ఏక్ సాథ్' పేరుతో సామూహిక శ్రమదానం నిర్వహి ంచనున్నట్లు తెలిపారు. అక్టోబర్ 2న 'స్వచ్ఛ భారత్ దివస్' సందర్భంగా ప్రత్యేక గ్రామసభలు, కౌన్సిల్ సమావేశాలు, మొక్కలు నాటే కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. రోజువారీ కార్యక్రమాల వివరాలను ప్రత్యేక ఐటీ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ కె. మయూర్ అశోక్‌తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

బెంగాల్ ఉప ఎన్నికల వేళ.. మమతకు షాక్



పశ్చిమ బెంగాల్‌లో ఉప ఎన్నికల వేళ మాజీ సీఎం మమతా బెనర్జీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. రెండు స్థానాల్లో ఉప ఎన్నికకు ఇంకా నెల రోజుల సమయం ఉండగా.. మమత వర్గానికి చెందిన టీఎంసీ అభ్యర్థి సంచితా ప్రధాన్ నందిగ్రామ్ ఉప ఎన్నిక బరి నుంచి తప్పుకొన్నారు. ఈ మేరకు ఆమె తన నామినేషన్‌ను ఉపసంహరించుకున్నారు. బెంగాల్ సీఎం సువేందు అధికారితో సమావేశమైన అనంతరం పోటీ నుంచి వైదొలుగుతున్నట్లు సంచిత ప్రకటించడం గమనార్హం.

నందిగ్రామ్‌లో కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు: దీదీ ప్రకటనతన వర్గానికి చెందిన టీఎంసీ అభ్యర్థి సంచితా ప్రధాన్ నందిగ్రామ్ నుంచి నామినేషన్ ఉపసం హరించుకోవడంపై మమ తా బెనర్జీ స్పందించారు. ఇది ప్రతిపక్షాలను అంతం చేయాలనే ఆలోచనతో భాజపా చేస్తున్న కుట్ర అని విమర్శించారు. భాజపా గతంలో మహారాష్ట్రలోని ఉద్ధవ్ ఠాక్రే పార్టీని చీల్చిందని, ఇప్పుడు తన పార్టీనీ లేకుండా చేయాలనే ఇలాంటి కుట్రలు పన్నుతోందని ఆరోపించారు. ప్రజాస్వామ్యానికి ఇది చీకటి రోజని, తన వర్గం నుంచి ఎవరూ పోటీ చేయకుండా భాజపా అడ్డుకుంటోందని విమర్శించారు. ఉప ఎన్నికల కోసం ఇక నందిగ్రామ్ నుంచి మరెవరినీ బరిలోకి దించబోమని.. తమ పార్టీ కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతిస్తుందని దీదీ ప్రకటించారు. భాజపాను దేశం నుంచి వెళ్లగొట్టడమే తన లక్ష్యమని.. అందుకోసం ఇండియా కూటమి తో కలిసి పని చేస్తానని స్పష్టం చేశారు. పశ్చిమ బెంగాల్‌లో నందిగ్రా మ్‌తోపాటు రెజీనగర్ అసెంబ్లీ నియోజకవర్గాలకు అక్టోబర్ 6న ఉప ఎన్నిక జరగనున్న విషయం తెలిసిందే.

దుగరాజపట్నానికి భారీ షిప్‌యార్డ్

- చంద్రబాబు సమక్షంలో కీలక ఒప్పందం - మజగాన్ డాక్ రూ.15 వేల కోట్ల పెట్టుబడి

- దామచర్ల సత్య ఆధ్వర్యంలో ప్రాజెక్టుకు ఊతం - 45 వేల మందికి ఉపాధి అవకాశాలు



అమరావతి, రాజధాని వాయిస్ : ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే ప్రముఖ నౌకా నిర్మాణ, సముద్ర పారిశ్రామిక కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా మరో కీలక ముందడుగు పడింది. దుగరాజపట్నంలో అత్యా ధునిక గ్రీన్‌ఫీల్డ్ షిప్‌యార్డ్ ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, మజగాన్ డాక్ షిప్‌బిల్డర్స్ లిమిటెడ్ మధ్య కీలక అవగాహనా ఒప్పందం కుదిరింది. రాష్ట్రంలో భారీ పారిశ్రామిక పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు ఉపాధి అవకాశాలను పెంచే లక్ష్యంతో ఈ ప్రాజెక్టు చేపట్టబడుతోంది. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఆంధ్రప్రదేశ్ సముద్రాధారిత పరిశ్రమల్లో కొత్త గుర్తింపు పొందే అవకాశాలు కనిపిస్తున్నాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో ఈ ఒప్పం దంపై సంతకాలు జరిగాయి. మజగాన్ డాక్ షిప్‌బిల్డర్స్ లిమిటెడ్, ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు--విశాఖపట్నం పోర్టు అథారిటీలు సంయుక్తంగా ఏర్పాటు చేసిన నేషనల్ షిప్‌బిల్డింగ్ అండ్ హెవీ ఇండస్ట్రీస్ పార్క్--ఏపీ సంస్థ మధ్య ఈ ఒప్పందం కుదిరింది. రాష్ట్రంలో సముద్ర వాణిజ్య, నౌకా నిర్మాణ రంగాల విస్తరణకు ఇది కీలక మైలురాయిగా భావిస్తున్నారు.ప్రాజెక్టు అమలులో భాగంగా వచ్చే ఐదేళ్లలో మజగాన్ డాక్ సంస్థ సుమారు రూ.15 వేల కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. ఈ భారీ పెట్టుబడుల ద్వారా నౌకా నిర్మాణ రంగంతో పాటు అనుబంధ పరిశ్రమలకు కూడా ఊతం లభించనుంది. దేశీయ, అంతర్జాతీయ అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఆధునిక సాంకేతికతతో ఈ షిప్‌యార్డ్‌ను అభివృద్ధి చేయనున్నారు. రాష్ట్రానికి పెద్దఎత్తున ఆదాయం, పారిశ్రామిక వృద్ధి తీసుకురావడంలో ఈ ప్రాజెక్టు కీలక పాత్ర పోషించనుంది. ప్రతిపాదిత గ్రీన్‌ఫీల్డ్ షిప్‌యార్డ్ ఏటా 12 లక్షల గ్రాస్ టన్నుల నౌకా నిర్మాణ సామర్థ్యంతో రూపుదిద్దుకోనుంది. భవిష్యత్‌లో మార్కెట్ అవసరాలు పెరిగే కొద్దీ సామర్థ్యాన్ని మరింత విస్తరించే అవకాశం కూడా కల్పించనున్నారు. ఆధునిక నౌకల నిర్మాణం, మరమ్మతులు, ప్రత్యేక సముద్ర సాంకేతిక సేవలకు ఈ కేంద్రం ప్రధాన స్థావరంగా మారే అవకాశాలు ఉన్నాయి.ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 45 వేల మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. షిప్‌బిల్డిం గ్‌తో పాటు మెరైన్ ఇంజినీరింగ్, లాజిస్టిక్స్, రవాణా, యంత్ర పరికరాల తయారీ వంటి అనేక రంగాల్లో కొత్త ఉద్యోగాలు సృష్టించబడను న్నాయి. స్థానిక యువతకు నైపుణ్యాభివృద్ధి అవకాశాలు పెరగడంతో పాటు ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థకు కూడా గణనీయమైన ఊతం లభించనుంది. కార్యక్రమ ంలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, మజగాన్ డాక్ సీఎండీ జగ్మోహన్, విశాఖపట్నం పోర్టు అథారిటీ చైర్‌పర్సన్ జస్మీత్ సింగ్ బింద్రా తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రాన్ని సముద్ర ఆధారిత పారిశ్రామిక శక్తిగా తీర్చిదిద్దే లక్ష్యానికి ఈ ప్రాజెక్టు బలమైన పునాది వేస్తుందని అధికారులు పేర్కొన్నారు. దుగరాజపట్నం భవిష్యత్‌లో దేశంలోని ప్రముఖ నౌకా నిర్మాణ కేంద్రాల్లో ఒకటిగా అవతరించే అవకాశాలు ఉన్నాయని అభిప్రాయపడుతున్నారు.

నంది నాటకోత్సవాలకు తెనాలి వేదిక

– జనవరిలో వారంపాటు నాటక ప్రదర్శనలు – కందుకూరి అవార్డుల సంఖ్య పెంపు – త్వరలో నోటిఫికేషన్ విడుదల

అమరావతి, రాజధాని వాయిస్

రాష్ట్రంలో తెలుగు నాటకరంగానికి మరింత ప్రోత్సాహం అందించే లక్ష్యంతో వచ్చే ఏడాది జనవరిలో తెనాలి వేదికగా నంది నాటకోత్సవాలను నిర్వహించనున్నట్లు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ప్రకటించారు. నంది నాటకోత్సవాలు కేవలం నాటకాల ప్రదర్శనలకే పరిమితం కాకుండా తెలుగు సంస్కృతి, సాహిత్యం, రంగస్థల కళల వైభవాన్ని ప్రతిబింబించే మహోత్సవంగా నిలవనున్నాయని తెలిపారు. అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆంధ్రప్రదేశ్ చలనచిత్ర, టీవీ, నాటకరంగ అభివృద్ధి సంస్థ ఎండీ విశ్వనాథన్‌తో కలిసి మంత్రి ఈ వివరాలను వెల్లడిం చారు. జనవరి 10న కందుకూరి అవార్డుల ప్రదానోత్సవాన్ని నిర్వహించి, అనంతరం వారం రోజుల పాటు నాటకాల ప్రదర్శనలు చేపట్టనున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రతిభావంతులైన కళాకారులు ఈ ఉత్సవాల్లో పాల్గొనే అవకాశం కల్పించనున్నట్లు పేర్కొన్నారు.నంది నాటకోత్సవాల నిర్వహణకు సంబం ధించి రెండు మూడు రోజుల్లో అధికారిక నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. నాటక బృందాలు, రచయితలు, దర్శకులు, కళాకారులు విస్తృతంగా పాల్గొనేలా పారదర్శక విధానాలను అమలు చేయనున్నట్లు తెలిపారు. రంగస్థల కళలకు పునర్వైభవం తీసుకురావడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నా రు. కందుకూరి ప్రతిష్టాత్మక పురస్కారాల సంఖ్యను ఐదుకు పెంచినట్లు మంత్రి ప్రకటించారు. ప్రతి పురస్కార గ్రహీతకు లక్ష రూపాయల నగదు బహుమతితో పాటు గౌరవ సత్కారం అందజేయనున్నట్లు తెలిపారు. సాహి త్యం, నాటకరంగం, కళా సేవలో విశేష కృషి చేసిన వ్యక్తులను గుర్తించి ఈ పురస్కారాలు ప్రదానం చేయను న్నట్లు చెప్పారు.రాష్ట్రంలోని 28 జిల్లాల ప్రాతిపదికన వందమందికి కందుకూరి విశిష్ట పురస్కారాలు అందిం చనున్నట్లు వెల్లడించారు. గ్రామీణ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు కళారంగానికి సేవలందించిన వారిని ప్రోత్సహించే దిశగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. యువ కళాకారులకు కూడా ప్రోత్సాహం లభించేలా ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.



సినిమా, టెలివిజన్ రంగాలకు సంబంధించిన సేవలను సులభతరం చేసేందుకు ఎఫ్‌డీసీ ద్వారా సింగిల్ విండో విధానాన్ని అమల్లోకి తీసుకువస్తున్నట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. అలాగే ఈ వారంలోనే సినిమా, టీవీ నంది అవార్డుల ప్రకటన కూడా వెలువడే అవకాశం ఉందన్నా రు. కళలు, సంస్కృతి, సినీ పరిశ్రమ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.

పుట్టిన బిడ్డకు బంగారు ఉంగరం.. 28న ప్రారంభం

చెన్నై: ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మరో హామీని నెరవేర్చేందుకు సీఎం విజయ్ నేతృత్వంలోని టీవీకే ప్రభుత్వం సిద్ధమైంది. ప్రభుత్వ ఆస్పత్రుల్లో జన్మించిన ప్రతి చిన్నారికీ ఒక గ్రాము బంగారు ఉంగరం ఇచ్చే పథకాన్ని ఈ నెల 28 నుంచి ప్రారంభించబోతున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. 'మేనమామ బంగారు ఉంగరం' పేరుతో ఈ పథకాన్ని సీఎం విజయ్ లాంఛనంగా ప్రారంభించనున్నారు. జూన్ 22 నుంచి పుట్టిన ప్రతి చిన్నారికీ ఈ పథకాన్ని వర్తింపజేయనున్నారు. ఇప్పటికే 1.28 లక్షల ఉంగరాలను ప్రభుత్వం సిద్ధం చేసినట్లు సమాచారం. అయితే, ఉప ఎన్నికలు జరగనున్న మదురాంతకం, ధారాపురం నియోజకవర్గాల్లో మాత్రం ఈ పథకం అమలుకు తాత్కాలిక బ్రేక్ పడనుంది. ఉచిత అల్పాహార పథకం విస్తరణకు మాత్రమే ఎన్నికల సంఘం నుంచి రాష్ట్ర ప్రభుత్వం అనుమతి పొందిందని, బంగారు ఉంగరం పథకానికి అనుమతి లేదని ఈసీ వర్గాలు తెలిపాయి. ప్రభుత్వ వర్గాల ప్రకారం తమిళనాడులో ఏటా 7.8 లక్షల జననాలు నమోదవుతాయి. వాటిలో దాదాపు 4.2 లక్షల మంది ప్రభుత్వ ఆస్పత్రుల్లో జన్మించినవారే. వారందరికీ ఈ పథకాన్ని వర్తింపజేయనున్నారు.



జగన్ వ్యాఖ్యలపై అచ్చెన్నాయుడు విమర్శలు

– ఎల్‌నినోపై ముందస్తు చర్యలు చేపట్టామని వెల్లడి
– రైతుల కోసం భారీ స్థాయిలో కార్యక్రమాల అమలు
– వైసీపీ పాలనలో వ్యవసాయానికి నష్టం జరిగిందని ఆరోపణ

అమరావతి, రాజధాని వాయిస్ ఎల్‌నినో ప్రభావంపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ చేసిన వ్యాఖ్యలను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రంగా ఖండించారు. జగన్‌కు ఎల్‌నినోపై బాధ కాదని, అది 'అబద్ధాల నినో' డ్రామా మాత్రమేనని విమర్శించారు. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాన్ని ముందుగానే గుర్తించి ప్రభుత్వం క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టిందని తెలిపారు. ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు కూటమి ప్రభుత్వం సమగ్ర కార్యాచరణ రూపొందించి ందని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు, ప్రత్యామ్నాయ సాగు విధానాల అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టామని చెప్పారు. రైతులు ఇబ్బందులు పడకుండా ముందస్తు చర్యలతో వ్యవసాయ రంగాన్ని రక్షించేం దుకు ప్రయత్నిస్తున్నామని వివరించారు.'జలధార--జలహారతి' కార్యక్రమం కింద రాష్ట్రవ్యాప్తంగా 79,826 పనులు పూర్తి చేసినట్లు మంత్రి తెలిపారు. ఈ చర్యల ఫలితంగా భూగర్భ జలాల మట్టం సగటున 0.79 మీటర్లు పెరిగిందని పేర్కొన్నారు. నీటి నిల్వలు పెంచడం ద్వారా సాగు, తాగునీటి అవసరాలకు భరోసా కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రకృతి ఆధారిత సాగు విధానాలు, నీటి పొదుపు పద్ధతుల వైపు రైతులను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో 17 లక్షల మంది రైతులు స్వచ్ఛందంగా పంటల నిర్వహణ, నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంచే పద్ధతులను అవలంబిస్తున్నారని చెప్పారు. రైతుల ఆదాయం పెరగడంతో పాటు వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనే సామర్థ్యం కూడా పెరుగుతోందని వివరించారు.వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు కల్పించేందుకు మార్కెట్ ఇంటర్వెన్షన్ కార్యక్రమా



లపై కూటమి ప్రభుత్వం రూ.800 కోట్లకు పైగా ఖర్చు చేసినట్లు అచ్చెన్నాయుడు వెల్లడించారు. రైతుల ప్రయోజనాల కోసం అవసరమైన చోట ప్రభుత్వ జోక్యాన్ని పెంచామని చెప్పారు. పంటల ధరలు పడిపోకుండా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో రైతులకు చెప్పుకోదగ్గ మేలు జరగలేదని అచ్చెన్నాయుడు ఆరోపించారు. కాగితాలపై లెక్కలు చూపిస్తూ రైతులను మోసం చేశారని విమర్శించారు. ప్రస్తుతం రైతు సంక్షేమం, నీటి సంరక్షణ, వ్యవసాయ అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం పనిచేస్తోందని, వాస్తవాలను వక్రీకరించి రాజకీయ ఆరోపణలు చేయడం సరికాదని పేర్కొన్నారు.

ఫార్ములా-ఈ కేసుపై కేటీఆర్ ఫైర్

అమరావతి, రాజధాని వాయిస్ : ఫార్ములా-ఈ వ్యవహారానికి సంబంధించిన కేసు విచారణ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాంపల్లి ఏసీబీ కోర్టుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి కూడా పాల్గొన్నారు. కోర్టు పరిసరాల్లో మీడియాతో మాట్లాడిన కేటీఆర్, తమపై నమోదైన కేసులపై స్పందిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ తీరును తీవ్రంగా విమర్శించారు. తమపై నమోదు చేసిన కేసులు రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగమని కేటీఆర్ ఆరోపించారు. పచ్చి అబద్ధాలు, తప్పుడు ప్రచారాలతో కాంగ్రెస్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన తమ ప్రభుత్వంపై అనవసర ఆరోపణలు చేసి రాజకీయ లబ్ధి పొందాలని ప్రయత్నిస్తున్నారని వ్యాఖ్యానించారు.ఫార్ములా-ఈ రేసింగ్ పోటీలను హైదరాబాద్‌కు తీసుకురావడం ద్వారా అంతర్జాతీయ స్థాయిలో నగరానికి గుర్తింపు లభించిందని కేటీఆర్ పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు ప్రపంచస్థాయి కార్యక్రమాలను వినియోగించుకుని పెట్టుబడులను ఆకర్షిస్తుంటే, తెలంగాణలో మాత్రం ఆ అవకాశాలను వదులుకున్నారని విమర్శించారు.



ఏపీఆర్ఎస్‌లను ప్రతిభా కేంద్రాలుగా తీర్చిదిద్దాలి: లోకేష్

- అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యా వ్యవస్థకు రూపకల్పన
- ఏఐ శిక్షణ, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లకు ఆమోదం
- 59వ గవర్నింగ్ బాడీ సమావేశంలో కీలక నిర్ణయాలు

అమరావతి, రాజధాని వాయిస్ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షి యల్ పాఠశాలలను ప్రతిభావంతులను తయారుచేసే అత్యుత్తమ విద్యా కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లిలోని తన నివాసంలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియ ల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ సొసైటీ 59వ గవర్నింగ్ బాడీ సమావేశంలో ఆయన పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా విద్యార్థులకు ప్రపంచ స్థాయి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో విద్యా వ్యవస్థలో సంస్కరణలు చేపట్టాలని సూచించారు. సమావేశంలో మంత్రి మాట్లా డుతూ రెసిడెన్షి యల్ పాఠశాలలు కేవలం విద్యా బోధనకే పరిమితం కాకుండా భవిష్యత్ నాయకులు, శాస్త్రవేత్తలు, పరిపాలనా అధికారులు తయారయ్యే కేంద్రాలుగా మారాలని అన్నారు. ఇప్పటివరకు ఈ విద్యాసంస్థల్లో చదివిన అనేక మంది ఐఏఎస్, ఐపీఎస్, ఐఆర్ఎస్, ఐఎఫ్ఎస్ అధికారులుగా ఎదిగిన విషయాన్ని గుర్తు చేస్తూ మరింత మంది ప్రతిభావంతులను తయారుచేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహించే చర్యలను కూడా కొనసాగించాలని సూచించారు.సాంకేతిక రంగంలో వేగంగా జరుగుతున్న మార్పులను దృష్టిలో ఉంచుకుని అన్ని రెసిడెన్షియల్ పాఠశాలల్లో కృత్రిమ మేధస్సు శిక్షణను తప్పనిసరి చేయాలని సమావేశం నిర్ణయించింది. విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉండేలా అత్యాధునిక కంప్యూటర్ ప్రయోగ శాలలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా పది రెసిడెన్షియల్ విద్యాసంస్థలను సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లుగా అభివృద్ధి చేసే ప్రతిపాదనకు గవర్నింగ్ బాడీ ఆమోదం తెలిపింది. విద్యా నాణ్యతను పెంచేందుకు ప్రత్యేక ప్రణాళికలు అమలు చేయనున్నారు. విద్యార్థులకు ఉన్నత స్థాయి పోటీ పరీక్షల శిక్షణ అందించేందుకు కృష్ణా జిల్లా నిమ్మకూరులోని ఏపీఆర్ జూనియర్ కళాశాలలో వచ్చే విద్యాసంవత్సరం నుంచి ఐఐటీ--జేఈఈ, నీట్ అకాడమీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. మరో ఆరు రెసిడెన్షియల్ పాఠశాలలను జూనియర్ కళాశాలలుగా అభివృద్ధి చేసేందుకు కూడా సమావేశం ఆమోదం తెలిపింది. దీని ద్వారా గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత విద్య అందుబాటులోకి రానుంది. సిబ్బంది సంక్షేమం విషయంలో కూడా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రెసిడెన్షియల్ విద్యాసంస్థల సిబ్బంది పదవీ విరమణ వయసును 60 నుంచి 62 సంవత్సరాలకు పెంచే ప్రతిపాదనకు ఆమోదం లభించింది. గెస్ట్ ఫ్యాకల్టీల గౌరవ వేతనాలను పెంచడంతో పాటు శారీరక విద్య ఉపాధ్యాయులను ఉన్నత హోదాలకు అప్‌గ్రేడ్



చేయాలని నిర్ణయించారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది నియామకాల కోసం కొత్త సిబ్బంది నమూనాను కూడా ఆమోదించారు. మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ అన్ని రెసిడెన్షియల్ పాఠశాలలకు శాశ్వత భవనాలు, మెరుగైన సదుపాయాలు కల్పించాలని మంత్రి ఆదేశిం చారు. ఆటోమేటెడ్ స్మార్ట్ కిచెన్‌ల ఏర్పాటు, విద్యార్థుల వైద్య అత్యవ సర అవసరాల కోసం ప్రత్యేక నిధుల వినియోగం, భూపతిపాలెం రెసిడెన్షియల్ పాఠశాలను ప్రపంచ స్థాయి క్రీడా కేంద్రంగా అభివృద్ధి చేసే అవకాశాలపై కూడా సమావేశంలో చర్చించారు. విద్యా రంగంలో నాణ్యత, సాంకేతికత, మౌలిక వసతుల సమన్వయంతో రాష్ట్రంలోని రెసిడెన్షియల్ విద్యాసంస్థలను దేశంలోనే ఆదర్శవంతమైన సంస్థలుగా తీర్చిదిద్దాలని మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు.

కత్రినా కైఫ్‌కు ట్రోలింగ్.. అండగా నిలిచిన సహ నటులు



బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కత్రినా కైఫ్ ప్రసవం తర్వాత తన శరీరాకృతిలో వచ్చిన మార్పుల కారణంగా సామాజిక మాధ్యమాల్లో ట్రోలింగ్ ఎదుర్కొంటున్నట్లు సమాచారం. ఇటీవల ఆమెకు సంబంధించిన కొన్ని ఫొటోలు వైరల్ కావడంతో కొందరు నెటిజన్లు ప్రతికూల వ్యాఖ్యలు చేశారు. అయితే కత్రినాకు పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు మద్దతుగా నిలుస్తున్నారు.నటుడు విక్కీ కౌశల్‌ను వివాహం చేసుకున్న కత్రినా.. కుమారుడు విహాన్ జన్మించిన తర్వాత బహిరంగ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. ఇటీవల అంబానీ కుటుంబం నిర్వహించిన గణేశ్ ఉత్సవాలకు హాజరైన సందర్భంగా తీసిన ఆమె ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. ఈ ఫొటోల ఆధారంగా కొందరు ఆమె రూపంపై వ్యాఖ్యలు చేయడంతో వివాదం మొదలైంది.కత్రినాతో 'మేరే బ్రదర్ కీ దుల్హన్' చిత్రంలో కలిసి నటించిన పాకిస్థానీ నటుడు అలీ జాఫర్ ఈ ట్రోలింగ్‌పై స్పందించారు. మహిళల పట్ల పురుషులు తమ దృక్పథాన్ని మార్చుకోవాలని సూచిస్తూ.. కత్రినాను ఆమె జీవితాన్ని ప్రశాంతంగా గడపనివ్వాలని ట్రోలర్లకు హితవు పలికారు. నటి శివలీక ఒబెరాయ్ కూడా కత్రినాకు మద్దతుగా స్పందిస్తూ, మాతృత్వం తర్వాత శరీరంలో మార్పులు సహజమేనని పేర్కొన్నారు. నటి అలియా భట్ సైతం కత్రినా తాజా ఫొటోలను ఇష్టపడటం ద్వారా తన మద్దతు తెలిపినట్లు తెలుస్తోంది.ఈ ఘటనతో మహిళా నటుల శరీరాకృతి, అందంపై సామాజిక మాధ్యమాల్లో ఉండే అంచనాలు, ప్రసవం తర్వాత మహిళలపై వచ్చే వ్యాఖ్యలపై మరోసారి చర్చ మొదలైంది. అయితే తనపై వస్తున్న విమర్శలపై కత్రినా కైఫ్ ఇప్పటివరకు బహిరంగంగా స్పందించలేదు. ప్రస్తుతం ఆమె కుటుంబంతో సమయం గడుపుతూ, తన వ్యక్తిగత వ్యాపార కార్యకలాపాలపై దృష్టి సారిస్తున్నట్లు సమాచారం.

సంక్రాంతికి 'కాక'.. విడుదల తేదీ ఖరారు



మెగాస్టార్ చిరంజీవి, దర్శకుడు బాబీ (కేఎస్ రవీంద్ర) కలయికలో తెరకెక్కుతున్న మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'కాక' విడుదల తేదీ ఖరారైంది. ఈ సినిమాను వచ్చే సంక్రాంతి కానుకగా 2027 జనవరి 13న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. దీంతో సినిమా విడుదలపై ఇప్పటివరకు కొనసాగుతున్న ఊహాగానాలకు తెరపడింది.'వాల్తేరు వీరయ్య' తర్వాత చిరంజీవి, బాబీ మరోసారి కలిసి పనిచేస్తుండటంతో ఈ చిత్రంపై అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. చిరంజీవి మాస్ ఇమేజ్‌కు అనుగుణంగా భారీ యాక్షన్ అంశాలతో పాటు వినోదానికి ప్రాధాన్యం ఇస్తూ దర్శకుడు బాబీ ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నట్లు సమాచారం.కేవీఎన్ ప్రొడక్షన్స్ పతాకంపై వెంకట్ నారాయణ ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఇప్పటికే చిత్రీకరణకు సంబంధించిన పలు అప్‌డేట్లు ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచుతున్నాయి. ఈ సినిమాకు సంబంధించిన తొలి పాటను త్వరలోనే విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది.సంక్రాంతి బరిలో జనవరి 13న ప్రేక్షకుల ముందుకు రానున్న 'కాక'పై మెగాస్టార్ అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. విడుదల తేదీని అధికారికంగా ప్రకటించడంతో ఇక సినిమా ప్రచార కార్యక్రమాలను వేగవంతం చేసేందుకు చిత్రబృందం సిద్ధమవుతోంది.

మాహిల్ గ్రాఫిక్స్

న్యూస్ పేపర్స్ డిజైన్ చేయబడును..





- డైలీ/వీక్లీ పత్రికలు Daily / Weekly Papers
- ఆకర్షణీయమైన లేఅవుట్స్ Attractive Layouts
- నాణ్యమైన టైపోగ్రఫీ Quality Typography
- సమయానికి డెలివరీ Timely Delivery



ప్రో// అజీస్ ఖాన్

ఫోన్: 9553123612

GMail: mahilgraphics2024@gmail.com

అమరావతి, పల్నాడు జిల్లా
AMARAVATI, PALNADU DIST


రాజధాని వాయిస్
RAJADHANI VOICE
AMARAVATHI
మరిన్ని వివరాల కోసం మా డిజిటల్ మీడియాను ఫాలో అవ్వండి..
FOR MORE DETAILS FOLLOW OUR DIGITAL MEDIA
www.rajadhanivoice.in
మ్యాప్
YouTube
rajadhanivoice
సబ్‌స్క్రైబ్ చేయండి
rajadhani voice
లైక్ చేయండి
Instagram voice
ఫాలో అవ్వండి
shareChat
మరిన్ని వివరాల కోసం ఫాలో అవ్వండి..
షేర్ చేయండి
లేటెస్ట్ వార్తలు, అడేట్స్
LATEST NEWS, UPDATES